ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 265 పేజీలు : 10+4 వెల : 6.50

అమెరికాలో పొగమంచు..
150 కార్లు ఢీకొని ఏడుగురు మృతి 5లో
పక్కదారిన రూ.18 వేల కోట్ల కేంద్ర నిధులు? 7లో

## పోల్ పోరు

## కెసిఆర్‌పై 100 మంది రైతులు బరిలోకి!

### 'మాస్టర్ ప్లాన్' రగడ

**కామారెడ్డి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, ఈ విషయాన్ని గవర్నర్ ద్వారా తమకు సమాచారం అందించాలని మాస్టర్ ప్లాన్ రద్దుపై ఉద్యమం చేస్తున్న రైతులు ప్రకటించారు. ఈ ప్లాన్‌ను రద్దు చేసిన తరువాతే ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ప్రాంతంలో ప్రచారానికి రావాలని, లేకపోతే తాము ఆ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. మాస్టర్ ప్లాన్ వల్ల కామారెడ్డి చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామాల రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని వారు చెప్పారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే కామారెడ్డి నుంచి కేసీఆర్‌పై పోటీగా సుమారు వందకు పైగా నామినేషన్లు వేయడానికి సిద్దంగా ఉన్నట్లు వారు హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోను మాస్టర్ ప్లాన్ అమలును అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం

≫2



ఢిల్లీలోని రామ్‌లీలామైదాన్‌లో మంగళవారం జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని మోడీ

## వచ్చే రామనవమి అయోధ్యలోనే..

### రామ్‌లీలా దసరా ప్రసంగంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలకు నవరాత్రి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ పండుగ అని అభివర్ణించారు. అయోధ్యలో భవ్య రామాలయాన్ని చూసే భాగ్యం మనకు కలగనుందని, వచ్చే రామనవమి అయోధ్యలోనే జరుగుతుందని అన్నారు. ఢిల్లీలోని ద్వారక సెక్షన్ 10లో రామ్‌లీలా మైదాన్‌లో మంగళవారం జరిగిన దసరా వేడుకల్లో ముఖ్య అతిథిగా మోడీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, చంద్రయాన్ మిషన్ విజయవంతమైన రెండు నెలలైన ఈ ఏడాదిలోనే విజయదశమి వేడుకలు జరుపుకొంటున్నామని, విజయదశమికి సంప్రదాయబద్ధంగా శస్త్రపూజ కడా చేస్తుంటామని చెప్పారు. మన శక్తి పూజ కేవలం మనకోసం కాదు. యావత్ ప్రపంచ సంక్షేమం కోసం అని అన్నారు. ఇవాళమనం చాలా అదృష్టవంతులమని, అయోధ్యలో భవ్య రామాలయాన్ని

≫2

## ఇక సుడిగాలి ప్రచారం



### హామీలు ప్రజల్లోకి చేరేలా సిఎం కెసిఆర్ వ్యూహం

### రేపు వనపర్తి, ఎల్లుండి మహబూబాబాద్, వర్ధన్నపేటలో ముఖ్యమంత్రి పర్యటన

### నియోజకవర్గాల పర్యటనల్లో స్వల్ప మార్పులు

### వచ్చే 9న నామినేషన్ దాఖలు చేయనున్న సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్24:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియోజకవర్గాల పర్యటనల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 26న నాగర్ కర్నూల్‌కు బదులుగా వనపర్తిలో సభ నిర్వహిస్తారు. ఈనెల 27న గతంలో ప్రకటించిన స్టేషన్‌ఘన్‌పూర్‌కు బదులుగా మహబూబాబాద్,వర్దన్నపేట ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్ పాల్గొంటారు. మిగతతావన్నీ యథాతథంగా కొనసాగుతాయి. ఈనెల 15న మేనిఫెస్టో ప్రకటించి... హుస్నాబాద్ నుంచి కెసిఆర్ ఎన్నికల ప్రచార సభలకు శ్రీకారం చుట్టారు. రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున... ఇప్పటి వరకు హుస్నాబాద్, జనగామ, భువనగిరి,సిద్ధిపేట,సిరిసిల్ల,జడ్చర్ల,మేడ్చల్‌లో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. బతుకమ్మ,దసరా పండుగలు ఉన్నందున సభలకు విరామం ఇచ్చిన కెసిఆర్... గురువారం నుంచి మళ్లీ సుడిగాలి పర్యటనలకు సిద్ధమవుతున్నారు. ఈనెల 26న అచ్చంపేట,వనపర్తి,మునుగోడులో... 27న పాలేరు, మహబూబాబాద్,వర్ధన్నపేటలో కెసిఆర్ సభలు ఉంటాయి. నవంబర్ 8 వరకు కోదాడ,తుంగతుర్తి,ఆలేరు, జుక్కల్,బాన్సువాడ, నారాయణఖేడ్, హుజూర్ నగర్, మిర్యాలగూడ, దేవరకొండ, సత్తుపల్లి, ఇల్లెందు,నిర్మల్, బాల్కొండ, ధర్మ పురి,భైంసా, ఆర్మూరు, కోరుట్ల, కొత్తగూడెం, ఖమ్మం, గద్వాల్,మక్తల్, నారాయణపేట, చెన్నూరు, మంథని, పెద్దపల్లి, సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లిలో కెసిఆర్ పర్యటించనున్నారు. నవంబర్ 9న గజ్వేల్,కామారెడ్డి నియోజకవర్గాల్లో నిర్వహించే సభల్లో కెసిఆర్ పాల్గొంటారు. అదే రోజు రెండు చోట్ల తన నామినేషన్లు దాఖలు చేస్తారు. ఎన్నికలకు మొదట్నుంచీ పక్కా ప్రణాళికలతో సిద్ధమవుతున్న బిఆర్ఎస్ పకడ్బందీ వ్యూహాలతో అడుగులు వేస్తోంది. కొన్ని నెలల ముందుగానే సభలు,సమావేశాలు,పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనాలు,కమిటీల నియామకాలతో కేడర్‌లో జోష్ పెంచుకుంటూ వచ్చిన గులాబీ పార్టీ... రెండు నెలల క్రితమే

≫2

పెండింగ్ పది సీట్లకు రెండు రోజుల్లో బి'ఫారాలు 6లో

## ఇంకా తేలని కాంగ్రెస్, కామ్రేడ్ల సీట్లు

### చెరో రెండుతో సరి!

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల పొత్తులు చివరి దశకు చేరుకున్నాయి. రెండు రోజుల్లో సీట్ల సర్ధుబాటుకు తెరపడనుంది. కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలకు చెరో రెండు సీట్లను ఇవ్వనుంది. ఇందులో భాగంగా సీపీఐకి కేటాయించిన సీట్లపై స్పష్టత వచ్చినప్పటికీ.. సీపీఎంకు కేటాయించే సీట్లపై ఇంకా స్పష్టత రాలేదు. సీపీఎంకు కేటాయించే సీట్లలో మిర్యాలగూడ సీటుపై స్పష్టత వచ్చినా మరో సీటుపై పీటముడి తేలలేదు. సీపీఎం ఖమ్మంలోనే ఒక సీటు కావాలని పట్టుబడుతోంది. ఖమ్మంలో మూడు సీట్లను సీపీఎం కాంగ్రెస్ ముందుంచింది. భద్రాచలం, పాలేరు, మధిర సీట్లను ఇవ్వాలని కోరింది. అయితే ఇప్పటికే భద్రాచలం సీట్టును సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అభ్యర్థికే కేటాయించి మొదటి లిస్టులో ఆ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 55 మందిలో ఉంది. అయితే మిగిలిన మధిర, పాలేరు. మధిర నియోజకవర్గం నుంచి సీఎల్పీ లీడర్ అయిన మల్లు భట్టివిక్రమార్క ఉన్నారు. ఖ సీటు కూడా ఇవ్వడానికి అవకాశం లేదని కాంగ్రెస్ చెబుతోంది. ఇక మిగిలింది పాలేరు నియోజకవర్గం. పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం సాగుతున్న క్రమంలో ఈ సీటును సీపీఎంకు ఇస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. అయితే సీపీఎం తాము ఖమ్మం,

≫2



## రాజగోపాల్, వివేక్ మళ్లీ వెనక్కి?



### కాంగ్రెస్ రెండో జాబితా కసరత్తులో వారి పేర్లు పరిశీలన

### కామారెడ్డిలో రేవంత్, కొడంగల్‌లో షర్మిల పోటీ?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్24:** బిజెపిలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్‌లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి తొలి జాబితాలో వారి పేర్లు లేవు కూడా. వారు కాంగ్రెస్‌లోచేరేందుకు యత్నాలు చేస్తున్నారని తెలిసిన తర్వాతనే వారి పేర్లను బిజెపి తొలి జాబితాలో చేర్చలేదని సమాచారం. రాజగోపాల్‌రెడ్డి,వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైతే వారికి టిక్కెట్లు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. తొలి విడతలో 55 మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. రెండో జాబితాలో ఎంతమంది పేర్లను ప్రకటిస్తుందో వేచి చూడాలి. నాలుగు సీట్లను వామపక్షాలకు కేటాయించి మరో 60 సీట్లలో అభ్యర్థులను కాంగ్రెసన సీఈసీ ఖరారు చేయనుందని సమాచారం. తొలి జాబితాలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు ప్రాధాన్యం లభించింది. మొత్తం 12 సీట్లు వారికి దక్కాయి. వెలమ సామాజిక వర్గానికి చెందిన మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌రావు, కూచాడి శ్రీహరిరావు, జూపల్లి కృష్ణారావులకు సీట్లు దక్కాయి. ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకొన్న వినయ్‌కుమార్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూసుకుళ్ల రాజేశ్‌రెడ్డి, సరిత,ఎ,చంద్రశేఖర్, వేముల వీరేశం, కోట నీలిమలకు కూడా అభ్యర్థిత్వం లబించింది. కాగా తొలి జాబితాలో సీటు దక్కని వారిలో సీనియర్ నేతలు మధుయాష్కీ, షబ్బీర్ అలీ,మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.బిజెపి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి తిరిగి కాంగ్రెస్‌లో చేరితే వారికి కూడా టికెట్ ఇవ్వాల్సి ఉంటుదని, వారి పేర్లను కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ పరిశీలించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఇటు బీసీలు, అటు వివిధ సామాజిక వర్గాల వారు సీట్లలో తమ వాటా తేల్చాలని ఒత్తిడి తెస్తున్నారు. ఇదిలా ఉండగా తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం కాకుండా అడ్డుకున్నారన్న ఆగ్రహంతో ఉన్న వైఎస్సార్‌టీపి అధినేత్ర షర్మిల కొడంగల్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఓడించేందుకు కంకణం కట్టుకున్నట్లు సమాచారం. కొడంగల్‌లో ఆమె పోటీ చేసేందుకు సన్నద్ధమయ్యారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నందున తాను కూడా రెండు స్థానాల్లో పోటీ చేయాలని టిపిసిసి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారని సమాచారం. ఈ మేరకు ఆయన కామారెడ్డి నుంచి పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుస్తోంది. అయితే అక్కడ నుంచి తానే పోటీ చేస్తానని మాజీ మంత్రి షబ్బీర్ అలీ చెబుతున్నారు. తప్పని పరిస్థితిలో ఎల్లారెడ్డి నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నారు.

## 28 నుంచి రాహుల్ బస్సుయాత్ర

## 31న కొల్లాపూర్‌లో ప్రియాంక సభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్24:** ఈనెల 31వ తేదీన కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి బహిరంగ సభను నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రియాంక గాంధీ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. రాహుల్‌గాంధీ రెండో విడత బస్సు యాత్రలో

≫2

## కుట్రకోణం లేదు..

### మేడిగడ్డ బ్యారేజిని పరిశీలించిన కేంద్ర బృందం

### వంతెన 20వ పిల్లర్ వద్ద 5 అడుగుల మేరకు కుంగినట్లు అనుమానం

### 3, 4 సెక్షన్ల కింద కేసు నమోదు

### అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు



మంగళవారం మేడిగడ్డ బ్యారేజిని పరిశీలిస్తున్న కేంద్ర బృందం

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ ప్రాజెక్టు ఇటీవల ప్రమాదకంరంగా మారడంతో కేంద్ర జల సంఘం సభ్యులు అనిల్ జెయిన్ బృందం మంగళవారం పరిశీలించింది. కుంగిపోయిన ఫిల్లర్‌ను వారు పరిశీలించారు. కుంగిపోయిన 20ఫిల్లర్ 5అడుగుల మేర కుంగినట్లు నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదలా ఉండగా.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కీలక ప్రకటన చేశారు. ఎలాంటి కుట్ర కోణం లేదని తేల్చిచెప్పారు. బ్యారేజీ ఫిల్లర్‌లు కుంగడం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని అన్నారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ఫిల్లర్‌లు కుంగడంతో నీటిపారుదల శాఖ అధికారి ఇచ్చిన పిటిషన్ మేరకు పోలీసులు మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో 174/2023యూ/ఎస్ ఐపీసీ427, సెక్షన్3పీడీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. 23వ తేదీన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 22న సాయంత్రం 6:30గంటల సమయంలో వంతెన వంగినట్లు అధికారులు గుర్తించారని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. విచారణలో ఫిల్లర్లలో పగుళ్లు కనిపించినట్లు గుర్తించామని చెప్పారు. అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నీటి పారుదల శాఖ ఏఈ ఫిర్యాదు ఇచ్చారన్నారు. బ్యారేజ్ వంతెన కృంగి పోయిన కారణంగా పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపివేశామని అన్నారు.

## ఇంకా పదేళ్లకైనా సిఎం అవుతా

### సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**హత్నూర, అక్టోబర్ 24 ప్రభాతవార్త:** నేను ఇంకా పదేళ్లకైనా సీఎం అవుతానని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పష్టం చేశారు. దసరా సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జగ్గారెడ్డి మాట్లాడుతూ నన్ను కౌన్సిలర్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని, నేను ఇంకా పదేళ్లకైనా సీఎం అవుతానని, ముఖ్యమంత్రి అయ్యేవరకు తనను కాపాడుకోవాలని అభ్యర్థించారు. విజయ దశమి రోజు నామ మనస్సులోని మాటను వెల్లడిస్తున్నానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నేను ఎన్నికల బరిలో ఉండకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమైతే ఎన్నికల బరిలో నాకుబదులుగా నా భార్యను ఎన్నికల్లో నిలుపుతానని అన్నారు.

## బరిలోకి టిడిపి!



### కుదిరితే జనసేనతో కలిసి పోటీ చేసే యోచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్24:** ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో జనసేన,తెలుగుదేశం కలిసి పని చేసేందుకు సన్నద్ధమైన నేపథ్యంలో తెలంగాణలో కూడా రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఎలా ఉంటుందన్న అంశంపై టిడిపి అధిష్ఠానం యోచన చేస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అయితే తెలంగాణలో ఇప్పటికే బిజెపితో పొత్తుకు సన్నద్ధమైనట్లుగా జనసేన తెలియజేసింది. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మరో సీనియర్ నేత, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ కలిసి పొత్తులపై చర్చించారు. తెలంగాణలో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు పెట్టుకోమని గతంలో వెల్లడించినా ఇప్పుడు జనసేనతో పొత్తుకు సన్నద్ధమవుతోంది. ఇదే సమయంలో ఏపీలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంటామని జనసేన పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా టిడిపి,జనసేన పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమైతే బిజెపి కూడా ముందుకు రావచ్చునని సమాచారం. తెలంగాణలో తెలుగుదేశంతో పొత్తుపై బిజెపి,జనసేన నుంచి ఇంకా క్లారిటీ రావడం లేదు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా తెలంగాణ టిడిపి నేతలకు స్పష్టత ఇవ్వడం లేదు. తెలంగాణలో టిడిపితో జనసేన పొత్తు పెట్టుకుందే బిజెపి అంగీకరిస్తుందా? లేదా? అనే అనుమానం కూడా ఉంది. ఏపీలో బిజెపితో టిడిపి,జనసేన పొత్తుపై ఇంకా క్లారిటీ లేదు. పవన్ కళ్యాణ్ మాత్రం ఈ మూడు

≫2

## పొత్తుపై ఇంకా కసరత్తు

### 20 సీట్లు కోరుతున్న జనసేన

### 10 లోపునే ఇస్తామంటున్న బిజెపి

### 27న అమిత్‌షాతో పవన్ భేటీ



**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీబిజీగా ఉన్నాయి. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్‌తో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ముందుండగా.. బీజేపీకి కూడా తామేమీ తక్కువ కాదన్నట్టు ప్రచారంలో దూసుకుపోతోంది. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జనసేనతో కలిసి పోటీ చేయాలని భావిస్తోంది. ఇందుకోసం ఇప్పటికే జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం కలిసి చర్చించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని అందుకు జనసేన సహకరించాలని బీజేపీ నేతలు పవన్‌ను కోరారు. కానీ బీజేపీ నేతలు పవన్ కళ్యాణ్‌ను కలిసిన దానికంటే ముందుగానే రాష్ట్రంలో జనసేన 32 సీట్లలో పోటీ చేయనున్నట్టు పార్టీ ప్రకటించింది. ఏ ఏ స్థానాల్లో పోటీ చేయనుందో కూడా సీట్లను ప్రకటించింది. బీజేపీ నాయకులు కలిసిన దానికంటే ఒక రోజు ముందు తెలంగాణ జనసేన నేతలు పవన్‌తో భేటీ అయ్యారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేయాలని.. ఇంతకంటే మంచి అవకాశం మళ్లీ రాదని.. ఎన్నికల్లో పోటీ చేస్తేనే పార్టీకి మనుగడ ఉండటంతో పాటు.. పార్టీబలోపేతానికి మార్గం సుగమం అవుతుందని నాయకులు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో నాయకుల ప్రతిపాదనను పరిశీలించి పోటీకి సంబంధించిన అంశంపై రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని జనసేన నాయకులకు పవన్ హామీ ఇచ్చారు. అలాగే తనను కలిసిన బీజేపీ నేతలకు కూడా బీజేపీతో జనసేన కలిసి పోటీ చేసే అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం కావాలని కోరారు. అనంతరం అంతర్గతంగా జరిగిన చర్చల నేపథ్యంలో జనసేన నాయకులు తెలంగాణలో తమకు 20 సీట్లను కేటాయించాలని కోరినట్టు తెలుస్తోంది. జనసేన కోరినట్టుగా 20 సీట్లు కాకుండా 6 నుంచి 10 సీట్లను కేటాయించడానికి బీజేపీ సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ సీట్ల సంఖ్యను ఈ నెల 27న అమిత్ షా సూర్యాపేటలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆ సందర్భంగా హైదరాబాద్‌లో అమిత్ షాతో పవన్ కళ్యాణ్ భేటీ

≫2



అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ వార్ మెమోరియల్ వద్ద మంగళవారం నిర్వహించిన దసరా ఉత్సవాల్లో ఆయుధ పూజ చేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ఇక సుడిగాలి ప్రచారం

≫ అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దించింది. మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు సుడిగాలి పర్యటనలతో దాదాపు అన్ని జిల్లాల్లో ఒక విడత ప్రచారం పూర్తి చేశారు. ఈనెల 15న బిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రచారం ప్రారంభించారు. ముందుగానే బీఫారాలు ఇచ్చేసి... అభ్యర్థులను మార్చవచ్చునన్న అయోమయానికి, ప్రచారానికి తెరదించారు. ఈనెల 15నే మేనిఫెస్టో ప్రకటించి హుస్నాబాద్ నుంచి ఎన్నికల ప్రచార సభలకు శ్రీకారం చుట్టారు. రోజుకు రెండు నియోజకవర్గాల చొప్పున... ఇప్పటి వరకు హుస్నాబాద్, జనగామ, భువనగిరి, సిద్దిపేట, సిరిసిల్ల, జడ్చర్ల, మేడ్చల్‌లో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. తమ బలాన్ని ప్రదర్శించేలా భారీగా జనసమీకరణ చేశారు. బతుకమ్మ, దసరా పండుగలు ఉన్నందున సభలకు విరామం ఇచ్చిన కెసిఆర్... గురువారం నుంచి మళ్లీ సుడిగాలి పర్యటనలకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయంపై, అభ్యర్థుల పనితీరు, ప్రచార శైలి తదితర అంశాలపై బిఆర్‌ఎస్ సర్వేలు చేయిస్తోంది. తొమ్మిదిన్నరేళ్ల పాలనలోని సంక్షేమ ఫలితాలు ప్రజల్లో ఉన్నప్పటికీ... కొత్త హామీలు ఆశించిన ముద్రవేయడం లేదని సర్వేల నివేదికలు వచ్చినట్లు తెలుస్తోంది. మేనిఫెస్టో ఆశించిన రీతిలో ప్రజల్లో వెళ్లలేదని భావిస్తున్న గులాబీ పార్టీ... పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసింది. ప్రెస్‌మీట్లు, ఫ్లెక్సీలు, కరపత్రాలు, పోస్టర్లు, సమావేశాలతో పాటు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ఎన్నికల హామీలను ఓటర్లకు చేర్చాలని దిశానిర్దేశం చేసింది. రెండు నెల ముందుగానే అభ్యర్థులను ప్రకటించినప్పటికీ... ఇప్పటి వరకు ప్రజలను ప్రభావితం చేసే స్థాయిలో ప్రచారం జరగడం లేదని నివేదికలు అందడంతో... ఇన్‌చార్జీలను, వార్‌రూమ్‌లను రంగంలోకి దించింది. ప్రణాళిక బద్ధంగా ప్రచారం సాగేలా హైదరాబాద్‌లోని సెంట్రల్ రూమ్ వార్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు తగిన వ్యూహాలు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. కెసిఆర్, కారు గుర్తు ఏదో ఒక రూపంలో ప్రజల మనసుల్లోకి వెళ్లేలా ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో పెంచాలని శ్రేణులను బిఆర్‌ఎస్ తెలిపింది. నియోజకవర్గ స్థాయిలో కొందరు నేతలు ప్రచారంలో చురుగ్గా ఉండటం లేదని... అభ్యర్థులతో సమన్వయం కుదరడం లేదని సర్వేల్లో తేలడంతో... ఆ విషయంలోనూ తగిన సూచనలు ఇస్తోంది.

## వచ్చే రామనవమి అయోధ్యలోనే..

≫ చూడబోతున్నామని మోడీ అన్నారు. వచ్చే రామనవమి అయోధ్యలో జరుగుతుందన్నారు. భవ్య రామాలయంలో రామచంద్రుని దర్శనానికి ఇక కొద్ది నెలలే మిగిలాయన్నారు. ఈ సందర్భంగా మోడీ సంప్రదాబద్ధంగా ఆయుద పూజ నిర్వహించారు. ఈ వేడుకల్లో రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమాన్ వేషధారణలో ప్రదర్శనకు సిద్ధమైన కళాకారులకు మోడీ స్వయంగా తిలకం దిద్ది, హారతి పట్టారు. రావణ్ దహన్‌లోనూ పాల్గొన్నారు.

## 100 మంది రైతులు బరిలోకి!

≫ ప్రయత్నాలు చేసినప్పుడు పెద్ద సంఖ్యలో రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు నిర్వహించారు. కామారెడ్డి నగరంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. దీనితో తాత్కాలికంగా మాస్టర్ ప్లాన్ అమలును నిలిపివేశారు. అయితే దీనిని పూర్తిగా రద్దు చేయకపోవడంతో మళ్లీ నిర్బంద ప్రయత్నాలు జరుగుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్వకుంట్ల కవిత పోటీ చేసిన సమయంలో కూడా పెద్ద ఎత్తున పసుపు రైతులు నామినేషన్లు వేసిన విషయం తెలిసిందే. అప్పుడు భారీ బ్యాలెట్ పేపర్‌ను రూపొందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఎన్నికల్లో కవిత పరాజయం పొందారు. రైతులు ఎక్కువ మంది నామినేషన్లు వేయడం వల్లనే కవిత పరాజయం పొందినట్లు పార్టీవర్గాలు ఆవేదన వ్యక్తం చేశాయి, ప్రస్తుతం మళ్లీ కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్ వల్ల నష్టపోతున్న రైతులు మూకుమ్మడి నామినేషన్లు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు.

## కాంగ్రెస్, కామ్రేడ్ల సీట్లు

≫ నల్గొండ జిల్లాల్లో బలంగా ఉన్నామని.. తమ ఉద్యమం ఉన్న జిల్లాలు కాబట్టి నల్గొండలో ఒకటి, ఖమ్మంలో ఒకటి ఇవ్వాలని పట్టుబడుతున్నారు. నల్గొండ జిల్లాలో మిర్యాలగూడపై ఎటువంటి అభ్యంతర లేకపోవడంతో సీటు ఇవ్వడానికి కాంగ్రెస్ సుముఖంగా ఉంది. ఇక ఎటొచ్చి ఖమ్మంలోనే ఏ సీటు ఇస్తారనేది తేలలేదు. అయితే ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్ నేతలు సీపీఎం జాతీయ నేతలు చర్చిలు జరిపినట్టు తెలుస్తోంది. నేడు(బుధవారం) కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం జరగనుంది. అందులో కాంగ్రెస్‌కు సంబంధించిన రెండో విడత సీట్లపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. అక్కడ నిర్ణయం అయిన తరువాత రాష్ట్ర కాంగ్రెస్ నేతలు, సీపీఎం తెలంగాణ రాష్ట్ర నేతలతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రెండు రోజుల్లో ఫైనలయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐకి ఖమ్మంలోని కొత్తగూడెం, చెన్నూరు సీట్లను కేటాయించినట్టు ప్రచారం సాగుతోంది. అయితే వాటిపై సీపీఐ రాష్ట్ర నాయకత్వం పూర్తిస్థాయిలో సంతృప్తి చెందకపోయినప్పటికీ జాతీయ నాయకత్వం నిర్ణయం మేరకు అంగీకరించినట్టు తెలుస్తోంది.

## పొత్తుపై ఇంకా కసరత్తు

≫ కానున్నట్టు తెలిసింది. ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటు అంశంపై చర్చించే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అయితే తెలంగాణలో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. జనసేన కొన్ని సీట్లు తగ్గినా ఫర్వాలేదు కానీ.. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం జనసేన పోటీ చేయాలని భావిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది.

# 28 నుంచి రాహుల్ బస్సుయాత్ర

≫ పాల్గొంటారని వివరించారు. ఈనెల 26,27 తేదీలలో ఆరు గ్యారంటీలపై మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డిచ, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇతర సీనియర్ నేతలు పర్యటిస్తారని తెలిపారు. ఈ రెండు తేదీల్లో రోజుకు రెండు నియోజకవర్గాలు చొప్పున నాలుగు నియోజకవర్గాల్లో ఇంటింటికి వెళ్లి, గ్యారంటీలను వివరిస్తారు.

త్వరలోనే పూర్తి షెడ్యూల్ వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు పవనాలు వీస్తున్నాయని, అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రెండో విడత బస్సు యాత్ర కూడా ఈనెల 28 నుంచి 30 వరకు జరిగే అవకాశం ఉందని, దీనిపై పూర్తి స్పష్టత బుధవారం, గురువారాల్లో వస్తుందని తెలిపారు. దాదాపు 7లేదా 8 పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు బిఆర్‌ఎస్ పాలన చాలు అంటూ బంగారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అంటున్నారని ఆయన తెలిపారు.

# బరిలోకి టిడిపి!

≫ పార్టీల పొత్తు కోరుకుంటున్నారు. బిజెపి అంగీకరిస్తేనే ఇది సాధ్యమవుతోందని అంటున్నారు. టిడిపి తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాత్రం ఎవరితో పొత్తు లేకుండా 119 స్థానాల్లో టిడిపి పోటీ చేయాలని కోరుకుంటున్నారు. ఈ విషయంలో పార్టీ అధినేత చంద్రబాబును కలిసి గ్రీన్ సిగ్నల్ తీసుకోవాలని భావిస్తున్నారు. గురువారంనాడు రాజమండ్రి జైలులో చంద్రబాబును కలువనున్నారు. టిడిపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోతుందని, దీనివల్ల కాంగ్రెస్‌కు నష్టమనే భావన ఉంది.

కానీ ఆ విషయంతో తమకు సంబంధం లేదని, కేడర్‌కు మనోధైర్యం కల్పించేందుకు అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, పలు చోట్ల గెలిచే పరిస్థితి లేకపోయినా కనీసం ఓటు బ్యాంకును కాపాడుకుంటామమని తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీ అధిష్ఠానానికి నచ్చ చెప్పే యత్నాలు చేయనున్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీ చేయడం లేదని కొన్ని వార్తా ఛానళ్లలో ప్రసారం అవుతున్న వార్తా కథనాలు వాస్తవం కాదని తెలంగాణ టిడిపి నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మంగళవారంనాడు టిడిపి నేతలు షేక్ ఆరీఫ్, జివిజి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, రామేశ్వరరావు, భవనం షకీలారెడ్డి, మీడియా కోఆర్డినేటర్ బియ్యని సురేష్ మీడియాతో మాట్లాడారు. 119 నియోజకవర్గాలకు సంబంధించిన అప్లికేషన్లు ఇప్పటికే తీసుకున్నామని, త్వరలోనే అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తామన్నారు.

## మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు రుణాల మాఫీ

### ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్‌బఘెల్

**రాయ్‌పూర్, అక్టోబరు 24:** ఒక హామీ బిజెపి 15 యేళ్ల పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌కు 2018 ఎన్నికల్లో పట్టంగట్టింది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ ఇప్పుడు మళ్లీ అదే పాచిక బయటకు తీసారు. ఈసారి కూడా జనం కాంగ్రెస్‌కు విజయం కట్టబెడితే రాష్ట్రంలోని రైతు రుణాలను మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. శక్తి అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో సిఎం మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే గతంలో మాదిరిగానే ఈసారి కూడా రైతు రుణాలన్నింటినీ మాఫీ చేస్తామని ఆయన ప్రకటించారు. పటిష్ట వ్యవసాయ రంగం, రైతుల అభ్యున్నతితోనే ఛత్తీస్‌గఢ్‌కు ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని సిఎం అన్నారు. ఆర్థిక మందగమనం ఇతర రాష్ట్రాల్లో చూశామని, కానీ ఛత్తీస్‌గఢ్‌లో ఈ ప్రభావం ఎంతమాత్రం లేదని అన్నారు. రైతు రుణాలను తాము మాఫీ చేయడంతో ఆ ప్రభావం రాష్ట్రంలో వాణిజ్యాభివృద్ధికి ఎంతో దోహదపడిందని చెప్పారు. 2018లో తాము వాగ్దానం చేసినట్లుగా రూ. 9,270 కోట్ల రైతుల రుణాలను మాఫీ చేశామని, ఇందువల్ల 18.82 లక్షల మంది రైతులకు మేలు చేకూరిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇంతవరకూ రాష్ట్ర ప్రజానీకానికి నాలుగు ముఖ్యమైన హామీలు ఇచ్చింది. తాము అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని, ఎకరాకు 20 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరిస్తామని, 17.5 లక్షల మందికి ఇళ్లు కల్పిస్తామని, రైతు రుణాలను మాఫీ ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 25-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
ఏకాదశి మ.12.32, శతభిష మ.1.30,
వ.రా.7.21-8.49,
దు.ఉ.11.28-12.14
శుభసమయం ఉ.6.00-6.40, చిత్త కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వారఫలం

**మేషం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృషభం :** మానసిక ప్రశాంతత పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు చేస్తారు.

**సింహం :** పనులు నిదానంగా సాగుతాయి. ఇతరుల విషయంలో జోక్యం తగదు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. స్వల్ప ధనలాభాలు పొందుతారు.

**తుల :** గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. వస్తులాభాలు.

**వృశ్చికం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ఆస్తి వివాదాలు తీరి లాభ్ధి పొందుతారు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పెట్టుబడులకు తగిన సమయం.

**మకరం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకుపరుస్తాయి. ఆర్థిక పరిస్థితి ఇబ్బంది పెడుతుంది.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు ఆశాజనకంగా వుంటాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:23/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 175839
2nd Prize Rs.7000/- 36343
3rd Prize Rs.3500/-
02001 05879 08526 25362 36856
62300 69894 80487 88003 97644
4th Prize Rs.200/-
0274 0934 1512 4513 5584 6079 7063
7480 9536 9924
5th Prize Rs.100/-
0189 2860 4284 4308 4658 5208 6089
6140 8414 9641
6th Prize Rs.50/-
0073 1307 2280 3845 6558 8552 9270
0215 1379 2526 4401 6583 8643 9349
0220 1420 2530 4563 6624 8778 9394
0299 1421 2569 4617 6801 8817 9400
0325 1427 2936 4857 6811 8841 9457
0334 1432 2951 5309 6858 8917 9505
0367 1459 3128 5456 6863 8950 9765
0440 1600 3148 5520 7335 8957 9791
0538 1694 3271 5549 7484 9071 9921
0828 1698 3277 5830 7612 9115 9953
1018 1722 3468 6110 7761 9127
1158 1740 3538 6309 8018 9139
1203 1800 3641 6396 8109 9140
1206 2174 3680 6422 8236 9211
1305 2227 3820 6533 8330 9244

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 136492
2nd Prize Rs.7000/- 00855
3rd Prize Rs.3500/-
03852 16185 28874 29488 29511
39688 54369 57241 85547 85609
4th Prize Rs.200/-
1136 1358 1532 2212 5045 6423 7178
7551 8333 9986
5th Prize Rs.100/-
0461 1055 2624 2670 3685 4405 6501
8384 8465 9264
6th Prize Rs.50/-
0023 1405 3476 5086 6524 7951 9281
0271 1908 3495 5118 6591 8127 9338
0568 1983 3614 5127 6793 8242 9380
0794 2025 3724 5149 6933 8271 9573
0853 2044 3932 5326 6987 8379 9576
1046 2098 3953 5380 7328 8387 9588
1061 2169 4132 5640 7346 8389 9704
1152 2224 4236 5909 7381 8475 9719
1165 2298 4384 5970 7451 8551 9723
1244 2649 4684 6014 7477 8670 9874
1276 2766 4790 6206 7514 8737
1349 2800 4819 6216 7547 8765
1354 2833 5053 6244 7552 8917
1383 3042 5063 6318 7715 8933
1384 3130 5064 6485 7770 9085

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:23/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 254987
2nd Prize Rs.7000/- 76618
3rd Prize Rs.3500/-
01393 06213 08497 16743 16959
25909 55179 59691 92462 93662
4th Prize Rs.200/-
0557 0834 0939 3388 5436 5506 6516
8299 8450 8862
5th Prize Rs.100/-
0598 2215 2516 5518 6021 6895 7555
7641 8146 9129
6th Prize Rs.50/-
0328 1604 2797 4281 5984 7758 9397
0348 1639 2931 4310 6197 7802 9454
0466 1866 2932 4367 6278 7939 9720
0702 1891 2935 4565 6428 8083 9728
0724 2294 3158 4870 6481 8088 9795
0948 2344 3341 4882 6482 8415 9820
0976 2383 3483 4942 6543 8545 9879
1047 2498 3501 4991 6589 8577 9882
1079 2570 3756 5133 6676 8592 9888
1164 2581 3840 5255 6763 8615 9941
1218 2587 3953 5379 6903 8846
1316 2603 4119 5387 7099 8868
1357 2672 4123 5390 7207 9153
1365 2677 4208 5408 7223 9213
1405 2744 4275 5768 7707 9307

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 857375
2nd Prize Rs.7000/- 93463
3rd Prize Rs.3500/-
01610 12306 17659 18081 42965
82974 90371 91809 93085 95255
4th Prize Rs.200/-
0159 0929 1021 3242 4196 5027 5588
6432 6651 8652
5th Prize Rs.100/-
3012 3528 3724 4162 6586 6677 6907
7366 9047 9535
6th Prize Rs.50/-
0135 1317 2563 3836 5439 7147 8240
0149 1449 2638 3891 5480 7265 8337
0292 1466 2782 4094 5526 7363 8495
0330 1537 2828 4108 5659 7638 8889
0373 1622 2871 4175 5665 7647 8960
0470 1785 2933 4357 5675 7667 9065
0484 1870 3025 4421 6098 7701 9091
0552 1880 3061 4536 6222 7709 9404
0836 1971 3283 4670 6300 7981 9451
0917 2026 3342 4782 6321 8032 9702
1008 2081 3465 5187 6445 8065
1037 2374 3471 5214 6512 8077
1091 2396 3526 5273 6625 8078
1100 2407 3608 5330 6926 8095
1119 2510 3739 5413 7142 8104

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:24/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 943382
2nd Prize Rs.7000/- 35268
3rd Prize Rs.3500/-
05853 20617 22144 27557 33551
37616 44306 44505 73662 91644
4th Prize Rs.200/-
0006 1470 3168 4556 6030 7188 7603
9267 9345 9609
5th Prize Rs.100/-
0160 1200 1210 4839 5206 5399 7051
8094 8935 9094
6th Prize Rs.50/-
0069 2207 3810 5092 6514 8136 9620
0363 2307 4163 5099 6538 8518 9635
0434 2378 4171 5165 6642 8578 9688
0751 2689 4178 5253 6659 8580 9772
0919 3213 4201 5478 6852 8665 9850
1309 3396 4212 5516 7016 8803 9855
1421 3427 4266 5559 7032 9009 9858
1598 3441 4347 5592 7176 9027 9894
1903 3452 4597 5634 7230 9088 9916
1904 3461 4601 5636 7324 9180 9985
1971 3543 4610 5641 7347 9265
2106 3550 4657 5758 7486 9350
2133 3561 4767 5913 7865 9380
2161 3644 4914 6118 7883 9405
2180 3651 4945 6324 7915 9579

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134795
2nd Prize Rs.7000/- 14944
3rd Prize Rs.3500/-
04573 14190 39818 43225 45071
58761 60021 70081 89877 95343
4th Prize Rs.200/-
0043 0049 1470 1971 2876 2970 3104
4542 4856 5216
5th Prize Rs.100/-
0319 0487 2904 3386 3396 6249 7609
7629 7840 8041
6th Prize Rs.50/-
0004 1758 3141 5272 6821 8037 8878
0111 1809 3279 5460 6828 8043 9101
0170 2169 3317 5503 6854 8070 9209
0535 2192 3539 5549 6963 8107 9317
0599 2228 3569 5769 7126 8109 9454
0610 2300 3680 5859 7166 8195 9484
0969 2359 3815 6088 7384 8272 9517
1076 2499 3913 6422 7403 8280 9777
1149 2643 4438 6580 7407 8343 9995
1172 2646 4658 6607 7557 8399 9999
1277 2795 4754 6626 7560 8470
1437 2906 4831 6695 7635 8497
1462 2910 4988 6714 7711 8592
1535 2997 4997 6786 7765 8656
1755 3080 5006 6789 7983 8834

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:24/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 845870
2nd Prize Rs.7000/- 78197
3rd Prize Rs.3500/-
00782 18774 22003 24576 27993
32613 51130 51979 69893 76324
4th Prize Rs.200/-
1314 1465 1769 1941 3688 7516 7714
7871 7937 9649
5th Prize Rs.100/-
0698 3142 4246 4269 5124 5590 5853
8748 8765 9337
6th Prize Rs.50/-
0077 1433 3704 4657 5898 7328 8870
0224 1458 3814 4680 6158 7483 8883
0234 1571 3836 4774 6206 7535 8963
0268 1851 3920 4846 6239 7692 9436
0320 2436 4062 5196 6376 7954 9442
0321 2692 4142 5213 6438 7976 9485
0389 2747 4186 5294 6655 8029 9571
0438 3014 4219 5312 6673 8038 9717
0613 3049 4270 5350 6790 8129 9808
0774 3134 4392 5364 6916 8161 9833
0862 3220 4526 5492 6919 8328
0921 3473 4548 5621 6973 8365
0932 3503 4581 5629 7079 8522
0950 3574 4588 5662 7221 8635
0997 3700 4644 5797 7307 8659

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 681654
2nd Prize Rs.7000/- 62316
3rd Prize Rs.3500/-
04700 10335 11221 12140 17876
40806 48583 57842 61974 83627
4th Prize Rs.200/-
1010 2629 4363 5661 6311 6939 7231
8261 8325 9196
5th Prize Rs.100/-
0932 1678 3896 4295 7354 8254 8676
8948 9529 9585
6th Prize Rs.50/-
0112 1782 3216 4851 6710 7755 8845
0367 1902 3342 4912 6796 7789 9109
0370 1913 3347 4916 6855 8108 9190
0397 2002 3616 5009 6885 8127 9210
0462 2126 3804 5052 6965 8178 9455
0567 2150 3844 5545 6976 8223 9581
0626 2161 4097 5697 7008 8241 9771
0739 2268 4169 5804 7236 8305 9794
1099 2280 4367 5849 7288 8346 9817
1189 2432 4608 5901 7488 8414 9853
1287 2554 4613 5902 7558 8449
1351 2682 4771 6014 7665 8508
1355 2860 4775 6431 7686 8742
1550 3100 4801 6532 7691 8803
1608 3182 4839 6601 7703 8838

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:23/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 323658
2nd Prize Rs.7000/- 89345
3rd Prize Rs.3500/-
00331 06502 07661 28672 34531
44178 68711 72714 91086 95648
4th Prize Rs.200/-
0478 0486 0663 1700 1773 1900 2090
4882 8974 9828
5th Prize Rs.100/-
0844 2569 4059 5027 5056 5537 8796
8855 9317 9466
6th Prize Rs.50/-
0007 1187 3338 5116 6131 7679 9179
0257 1193 3416 5154 6245 7830 9253
0410 1591 3534 5156 6450 7831 9315
0492 1729 3581 5443 6549 7865 9340
0541 2101 3600 5495 6838 8081 9599
0631 2198 3802 5510 6931 8161 9739
0644 2227 3831 5610 7009 8206 9754
0708 2471 3917 5634 7043 8396 9763
0744 2737 3971 5670 7119 8533 9816
0842 2740 4132 5691 7252 8775 9962
0897 2794 4396 5703 7274 8968
0918 2882 4420 5720 7457 9044
1095 2893 4521 5807 7458 9053
1100 2976 4970 5856 7565 9101
1181 3078 4998 5875 7575 9170

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 952260
2nd Prize Rs.7000/- 92928
3rd Prize Rs.3500/-
22617 26227 42671 68171 73808
79964 83050 95038 98778 99112
4th Prize Rs.200/-
0419 1283 1748 3656 3742 5390 6015
6471 7839 9318
5th Prize Rs.100/-
1965 2347 3007 3433 3677 4062 6030
7245 8114 9848
6th Prize Rs.50/-
0041 1612 3356 4154 5713 7386 8857
0153 1678 3387 4178 6158 7486 8939
0356 1784 3457 4416 6209 7543 8961
0399 1848 3480 4465 6322 7680 9022
0636 1862 3579 4645 6374 7781 9110
0867 1894 3586 4666 6453 8096 9116
0918 1895 3599 5005 6573 8252 9175
1055 1967 3691 5086 6833 8363 9459
1106 2131 3830 5269 6981 8392 9575
1116 2374 3900 5326 7009 8407 9935
1161 2511 3926 5339 7059 8413
1197 2525 3978 5397 7097 8421
1254 2938 4038 5541 7173 8461
1557 3089 4121 5651 7239 8583
1589 3271 4125 5700 7375 8800

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:23/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 454108
2nd Prize Rs.7000/- 38159
3rd Prize Rs.3500/-
06816 07852 09363 30101 30596
45399 54306 56064 72471 89007
4th Prize Rs.200/-
0830 1827 3753 3790 4491 4839 6430
7359 7984 8956
5th Prize Rs.100/-
0560 0586 2214 2864 3568 4056 4685
6638 6880 7166
6th Prize Rs.50/-
0113 2217 3683 5160 6741 7623 9233
0158 2283 3931 5164 6772 8013 9402
0251 2514 3989 5282 6815 8049 9422
0477 2563 4051 5359 6824 8083 9529
0520 2640 4232 5454 6982 8185 9671
0616 2763 4384 5516 6994 8186 9680
0774 2906 4553 5750 7088 8196 9696
0904 2935 4590 5816 7105 8292 9785
0952 2949 4601 6045 7189 8320 9921
1141 2986 4758 6079 7330 8520 9947
1396 3301 4775 6136 7350 8577
1575 3407 4838 6148 7450 8758
1774 3542 4905 6244 7486 8880
1948 3565 4908 6518 7584 9132
2194 3671 4956 6724 7596 9191

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 139776
2nd Prize Rs.7000/- 24573
3rd Prize Rs.3500/-
20431 23384 31797 41759 53540
65692 73310 81382 99126 99229
4th Prize Rs.200/-
0069 1279 2629 2695 3465 3964 4587
5454 6369 7168
5th Prize Rs.100/-
1006 2248 2375 3187 3515 5920 6567
6884 6906 8377
6th Prize Rs.50/-
0038 1773 3733 4890 6893 8141 8979
0138 1779 3807 4974 7066 8181 9063
0296 1984 3816 5077 7095 8201 9110
0300 1997 3928 5317 7326 8228 9257
0449 2440 3955 5510 7410 8305 9332
0511 2521 4006 5524 7576 8437 9457
0545 2546 4115 5891 7691 8536 9599
0585 2787 4176 6074 7698 8541 9728
0664 2987 4192 6170 7710 8607 9777
0737 3018 4283 6225 7747 8609 9792
0884 3211 4327 6522 7758 8616
1009 3217 4400 6593 7826 8683
1196 3239 4439 6669 7883 8690
1515 3458 4491 6816 7888 8784
1731 3528 4745 6851 8016 8914

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:24/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 449211
2nd Prize Rs.7000/- 72028
3rd Prize Rs.3500/-
06848 09129 24146 43829 44938
49756 77987 84159 88049 94544
4th Prize Rs.200/-
0811 1978 2660 3611 4676 6371 7038
8398 9743 9929
5th Prize Rs.100/-
2838 4158 4682 5830 6231 8007 8912
9178 9705 9711
6th Prize Rs.50/-
0026 1314 3260 4964 6347 8043 9308
0066 1574 3383 5027 6355 8066 9402
0162 1643 3400 5108 6399 8405 9509
0235 1719 3672 5113 6598 8468 9623
0376 1798 3720 5379 6814 8474 9670
0410 1937 3911 5650 7057 8609 9682
0499 1991 4297 5763 7114 8718 9764
0963 2063 4332 5788 7124 8789 9786
1000 2114 4347 5835 7559 8863 9813
1006 2180 4467 5848 7629 8885 9965
1009 2253 4512 5885 7639 8926
1018 2873 4533 6054 7739 8970
1051 2901 4657 6085 7844 9035
1065 2955 4670 6145 7898 9160
1201 3180 4952 6289 7968 9180

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 71247
3rd Prize Rs.3500/-
03556 09882 16025 37912 49333
52398 77743 87238 87877 91042
4th Prize Rs.200/-
1964 2770 4697 4798 5251 5300 5480
7162 7249 8964
5th Prize Rs.100/-
0187 1134 1262 2185 2383 2552 3378
4722 7754 9942
6th Prize Rs.50/-
0049 1100 2207 3643 5604 7148 8601
0067 1115 2212 4103 5671 7290 8763
0163 1172 2274 4108 5673 7366 8787
0259 1249 2331 4281 6125 7400 8983
0265 1333 2339 4630 6332 7450 9186
0348 1358 2368 4643 6345 7626 9585
0380 1617 2411 4781 6387 7814 9704
0444 1629 2678 4813 6668 7916 9829
0486 1748 2751 4920 6743 8055 9898
0597 1810 2935 4934 6783 8194 9964
0672 1815 3227 5048 6940 8241
0738 1904 3235 5247 6967 8316
0763 1967 3385 5299 7037 8363
0873 2010 3500 5469 7109 8368
1003 2022 3576 5575 7111 8581

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:24/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 153190
2nd Prize Rs.7000/- 85890
3rd Prize Rs.3500/-
03580 21115 22782 35810 42803
46625 49846 80329 90918 96649
4th Prize Rs.200/-
1236 1985 2778 3365 3815 6626 7891
7990 8076 9119
5th Prize Rs.100/-
0116 1094 2538 2664 5179 5197 5849
6207 6743 8068
6th Prize Rs.50/-
0267 1561 3056 3706 5156 6817 8764
0327 1775 3074 3804 5230 6889 9038
0364 1805 3116 3831 5233 7158 9081
0418 1894 3157 3839 5339 7170 9088
0467 1909 3159 3979 5496 7186 9135
0508 1970 3162 4028 5972 7271 9199
0568 2483 3184 4120 6256 7555 9307
0679 2525 3188 4130 6299 7956 9329
0812 2555 3194 4156 6392 8169 9522
0995 2718 3219 4177 6395 8239 9560
1012 2889 3250 4254 6592 8360
1049 2897 3281 4296 6668 8539
1127 2939 3394 4380 6737 8593
1387 2973 3398 4723 6746 8628
1392 3000 3607 4816 6780 8704

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 153481
2nd Prize Rs.7000/- 54313
3rd Prize Rs.3500/-
01956 18387 24781 28145 43086
54205 56961 62568 72080 84034
4th Prize Rs.200/-
0998 1383 1861 2359 5833 6066 8092
8226 8338 8687
5th Prize Rs.100/-
0218 0817 0991 3687 4604 5489 6317
6713 7780 9646
6th Prize Rs.50/-
0020 1919 3006 4282 5841 6946 8379
0206 1951 3097 4397 5846 7030 8564
0485 2026 3154 4578 5886 7237 8575
0528 2418 3205 4802 5929 7413 8709
0764 2442 3226 5071 5983 7651 9070
0820 2608 3377 5079 6239 7746 9169
0866 2652 3400 5186 6287 7963 9249
1109 2667 3662 5288 6379 8086 9604
1286 2724 3670 5433 6425 8154 9855
1323 2800 3784 5524 6432 8160 9965
1390 2812 3807 5534 6556 8236
1427 2928 3860 5607 6638 8251
1544 2945 4035 5618 6803 8274
1802 2947 4231 5718 6853 8326
1865 2990 4279 5727 6934 8350

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:23/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 625810
2nd Prize Rs.7000/- 23783
3rd Prize Rs.3500/-
04927 05765 25133 25228 37432
40461 48525 61995 74837 80807
4th Prize Rs.200/-
2383 3796 3806 4619 5506 6189 6523
6530 9292 9993
5th Prize Rs.100/-
1063 2655 2726 2861 3812 4271 5462
6174 6940 7564
6th Prize Rs.50/-
0090 1474 3414 4516 5994 7472 9178
0175 1550 3528 4533 6011 7540 9188
0189 1607 3642 4555 6020 7747 9384
0217 1636 3747 4566 6127 7755 9401
0367 1767 3865 4579 6170 7852 9449
0413 1944 3869 4822 6435 7929 9579
0639 1997 3938 4937 6610 7996 9693
0898 2057 3951 4944 6862 8212 9724
0956 2314 4090 5202 6936 8382 9823
1102 2336 4134 5355 6956 8549 9896
1358 2407 4226 5412 7046 8877
1383 3143 4309 5473 7050 8922
1405 3166 4326 5650 7273 8963
1417 3284 4355 5733 7274 9029
1455 3365 4492 5907 7332 9174

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 942712
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
04807 16566 18460 67550 68225
74968 80253 89556 96259 96458
4th Prize Rs.200/-
0932 2561 2626 3046 3568 5050 6830
7713 8357 8483
5th Prize Rs.100/-
0595 1105 1990 2267 2604 4271 4757
5565 9218 9412
6th Prize Rs.50/-
0196 1973 2720 4489 5533 6767 8936
0361 2016 2765 4550 5540 6895 9155
0416 2188 2961 4654 5590 7307 9204
0420 2241 3010 4659 5594 7489 9288
0474 2362 3099 4786 5611 7495 9318
0544 2374 3173 4799 5707 7698 9357
0878 2399 3224 4800 5814 7843 9402
0915 2415 3442 4852 6044 8024 9472
0972 2463 3503 4948 6108 8233 9548
1133 2507 3534 5131 6169 8234 9995
1188 2531 3817 5167 6218 8412
1578 2606 4053 5243 6304 8500
1684 2665 4145 5388 6427 8556
1704 2667 4310 5419 6479 8631
1902 2713 4488 5526 6707 8896

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:23/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 929744
2nd Prize Rs.7000/- 75947
3rd Prize Rs.3500/-
18555 31316 42516 42844 42972
64552 64961 75205 86893 97933
4th Prize Rs.200/-
2526 3181 6271 6586 7017 7477 7638
8651 8912 9544
5th Prize Rs.100/-
1598 1726 2407 3763 3844 4793 7288
8259 8478 9537
6th Prize Rs.50/-
0092 2132 3216 4997 6068 7139 9043
0172 2333 3345 5300 6079 7286 9144
0223 2339 3375 5311 6091 7463 9187
0333 2368 3544 5426 6122 7492 9285
0495 2548 3614 5460 6210 7576 9358
0554 2550 3673 5462 6427 7679 9507
0564 2704 4016 5486 6560 7894 9629
0622 2769 4235 5493 6661 7918 9739
0660 2951 4473 5593 6752 8115 9755
0692 2981 4664 5625 6815 8275 9925
1046 3030 4844 5640 6900 8372
1095 3093 4854 5798 6915 8688
1229 3113 4920 5833 7063 8757
1745 3132 4954 5931 7070 8777
1902 3189 4971 6038 7085 8792

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 574461
2nd Prize Rs.7000/- 96635
3rd Prize Rs.3500/-
17506 28397 28525 39526 41160
41985 52733 63450 74254 85207
4th Prize Rs.200/-
1464 1775 1816 1828 4620 5048 5413
6729 9029 9547
5th Prize Rs.100/-
0182 0373 0828 1778 1999 4276 4615
6793 6833 6942
6th Prize Rs.50/-
0164 1546 2688 3744 5382 7094 8189
0244 1577 2815 3814 5575 7134 8457
0450 1606 2894 4016 5624 7192 8929
0494 1657 2940 4175 5658 7291 8984
0510 1725 3190 4190 5845 7361 9125
0592 1806 3193 4204 5885 7437 9132
0808 1901 3214 4208 5892 7470 9150
0876 1966 3277 4341 5946 7547 9339
0964 2082 3285 4366 5955 7578 9350
1046 2084 3322 4468 6114 7781 9553
1326 2101 3397 4651 6304 7809
1399 2240 3483 4867 6770 7818
1412 2518 3556 4903 6837 7926
1518 2560 3577 4904 6843 7949
1526 2645 3601 5049 6988 8113

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:24/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 623190
2nd Prize Rs.7000/- 32217
3rd Prize Rs.3500/-
03101 28983 48643 56612 58509
62624 64564 85141 87981 97299
4th Prize Rs.200/-
0764 2137 2364 2559 2729 5130 5741
6572 6668 7561
5th Prize Rs.100/-
1692 5259 5634 5978 6324 7294 8068
8193 8694 9158
6th Prize Rs.50/-
0043 1587 3260 4182 5738 7339 8962
0332 1670 3264 4185 5928 7513 9070
0364 1688 3283 4276 6224 7557 9333
0437 1706 3302 4281 6262 7740 9594
0506 1763 3327 4649 6328 7777 9604
0507 2101 3414 4654 6495 7817 9733
0553 2150 3472 4749 6808 8136 9748
0858 2297 3489 4870 6812 8168 9815
0873 2347 3639 4963 6952 8210 9818
0969 2382 3830 5135 7004 8256 9899
0978 2488 3926 5155 7082 8307
1325 2598 4052 5318 7104 8333
1393 2893 4078 5339 7182 8595
1500 2954 4083 5501 7228 8641
1585 3054 4129 5598 7240 8929

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 776842
2nd Prize Rs.7000/- 62740
3rd Prize Rs.3500/-
19152 21576 22867 32827 36206
38749 58469 63758 72718 82989
4th Prize Rs.200/-
0107 1426 2061 3317 4834 5672 7755
7779 8829 9037
5th Prize Rs.100/-
0813 5433 5741 5833 6285 6694 7043
8868 9407 9651
6th Prize Rs.50/-
0150 1179 2828 4224 6462 8068 9146
0199 1280 2881 4229 6479 8166 9155
0276 1681 2925 4329 6576 8251 9486
0409 1777 3065 4427 6720 8282 9529
0433 1811 3182 4442 7035 8344 9697
0517 1961 3221 4472 7101 8461 9702
0557 2253 3284 4572 7112 8657 9752
0565 2289 3367 4708 7130 8702 9772
0600 2426 3453 5069 7406 8762 9783
0683 2527 3493 5105 7424 8860 9898
0687 2531 3565 5400 7426 8919
0689 2593 3581 5429 7456 8942
0936 2598 3662 5700 7465 8984
0988 2599 3972 5777 7553 9025
1129 2688 3986 6448 7890 9087

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:24/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 532547
2nd Prize Rs.7000/- 98815
3rd Prize Rs.3500/-
19352 21989 32979 43493 54471
54898 65740 76324 87316 87886
4th Prize Rs.200/-
0053 1235 1852 1960 3838 4684 6411
6794 7298 7627
5th Prize Rs.100/-
0644 1203 2502 2984 3909 4968 6835
6961 8098 9938
6th Prize Rs.50/-
0225 1360 2981 4872 5865 7887 9013
0255 1512 3145 4874 5968 8138 9075
0262 1614 3296 4891 6026 8182 9162
0275 1696 3343 4897 6540 8213 9199
0356 1861 3351 4930 6712 8235 9343
0382 1983 3745 4935 7074 8275 9378
0422 2212 3884 5255 7076 8292 9446
0500 2269 3954 5285 7167 8323 9792
0609 2380 3984 5347 7201 8427 9837
0750 2400 4063 5386 7238 8528 9861
1007 2649 4489 5531 7248 8559
1008 2729 4504 5586 7318 8583
1090 2759 4541 5606 7351 8631
1317 2893 4620 5670 7391 8738
1338 2914 4708 5671 7624 8824

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 929219
2nd Prize Rs.7000/- 86975
3rd Prize Rs.3500/-
18847 29917 31790 42255 53148
64511 64805 75891 86326 97615
4th Prize Rs.200/-
0214 0596 3342 4903 5261 5498 5579
6121 8897 9339
5th Prize Rs.100/-
0389 1470 3632 4482 4819 6383 7137
8887 9478 9973
6th Prize Rs.50/-
0022 1394 3516 5226 6662 8551 9322
0146 1549 3696 5376 6685 8597 9340
0193 1761 3929 5472 6735 8652 9506
0292 1769 3951 5481 6748 8745 9535
0303 2111 4025 5525 6805 8798 9551
0368 2226 4050 5557 6825 8827 9556
0532 2237 4164 5628 7045 8831 9594
0601 2480 4169 5807 7054 8843 9643
0879 2530 4214 5907 7077 9095 9906
0986 2694 4370 6263 7443 9156 9923
1001 3017 4374 6415 7529 9188
1014 3044 4632 6426 7701 9192
1136 3177 4704 6432 7781 9245
1291 3471 5095 6474 7947 9288
1353 3505 5181 6552 8345 9303



# వంతెన రూపంలో దూసుకొచ్చిన మృత్యువు

## పరుగెత్తినా దక్కని ప్రాణం!

**గాంధీనగర్, అక్టోబరు 24:** నిర్మాణంలో ఉన్న వంతెన కూలడంతో ఘోర ప్రమాదం జరిగింది. వంతెన కూలడాన్ని గమనించి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆ కాంక్రీట్ స్లాబుల కింద అతడు నలిగిపోయిన సిసిటివి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. గుజరాత్‌లోని పాలన్‌పుర్‌లో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పాలన్‌పుర్‌లో నిర్మాణంలో ఉన్న వంతెనకు ఇటీవలే ఆరు కాంక్రీట్ స్లాబులు అమర్చారు. అయితే సోమవారం అవి కూలిపోయాయని అధికారులు తెలిపారు. ఆ ఘటనలో ఓ వ్యక్తి మరణించిన తీరు కలచి వేస్తోంది. వంతెన కూలిపోతున్న విషయాన్ని గమనించిన అతడు తన ఆటోను వదిలి, ప్రాణాలు కాపాడుకునేందుకు పరిగెత్తాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. అతడు ఎంత వేగంగా పరిగెత్తినా, వంతెన స్లాబులు కూలిపోవడంతో వాటి కింద అతడు నలిగిపోయి, ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు వ్యక్తులు కూడా వాటికింద చిక్కుకుపోయినట్లు ఘటనా స్థలంలోని వ్యక్తులు చెప్పారు. ఆటోతో పాటు ట్రాక్టర్ కూడా వాటికింద నుజ్జునుజ్జు కావడంతో వారు కూడా చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. ఇది పాలన్‌పుర్-అంబాజీని అనుసంధానించే రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ అని, శిథిలాల కింద ఎంతమంది ఉన్నారనేది అప్పుడు చెప్పలేమని అధికారులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో అరాచక పాలన

## 40 యేళ్ల జీవితంలో ప్రతీకార రాజకీయం ఏనాడూ చూడలేదు: మాజీమంత్రి తుమ్మల

**ఖమ్మం, ప్రభాతవార్త:** ప్రస్తుతం అటు ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇటు తెలంగాణ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అరాచక పాలన సాగుతోందని, ఇటువంటి ప్రతీకార రాజకీయాన్ని తన 40 ఏళ్ల జీవితంలో ఏనాడూ చూడలేదని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మంలోని 14వ డివిజన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎక్కడైనా ప్రజలు కోరుకునే పాలన ఇవ్వాలి.. కానీ బెదిరించి అదిరించి పాలన చేయకూడదన్నారు. ఇది ఎల్లకాలం సాగదని తెలిపారు. అలాగే ఖమ్మంలో అధికార పార్టీ అరాచక పాలనపై ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు ఉందన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి అధికార బీఆర్ఎస్ పాలన సాగిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సుస్థిర పాలన కోసం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లండన్‌లోని ప్రతిష్ఠాత్మక అక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఆహ్వానం అందింది. ఈనెల 30న యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో 'డెవలప్‌మెంట్ ఎకనామిక్స్' అనే అంశంపై ప్రసంగించనున్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. ఇటీవల బ్రిడ్జ్ ఇండియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు కవిత లండన్‌లో పర్యటించారు. ఈ సమయంలో యూనివర్సిటీ విద్యార్థులు ఆమెతో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణ అభివృద్ధి మోడల్‌పై ప్రసంగించాల్సిందిగా కోరుతూ యూనివర్సిటీ కవితకు ఆహ్వానం పలికింది. వ్యవసాయ రంగంలో తెలంగాణ పురోగమించిన తీరు, రైతులకు రైతుబంధు పేరిట సిఎం కెసిఆర్ అందిస్తున్న పెట్టుబడి సాయం, 24 గంటల ఉచిత విద్యుత్ అంశాలపై కవిత ప్రసంగించనున్నారు. కుల వృత్తులను ప్రోత్సహించడమే కాకుండా అనేక రూపాల్లో గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పరిపుష్టికి కెసిఆర్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించనున్నారు. వైద్య, విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిపైనా యూనివర్సిటీలో కవిత ప్రసంగించనున్నారు. కెసిఆర్ దూరదృష్టి, బహుళార్థ ప్రయోజనాల పథకాల రూపకల్పనపై అంతర్జాతీయ వేదికపై ఆమె వివరించనున్నారు.

# ప్రపంచం ఇప్పుడు భారత్ వైపు చూస్తోంది

## మణిపూర్ హింసలో విదేశీశక్తుల ప్రమేయం ఉందేమో ?

## నాగ్‌పూర్ విజయదశమి వేడుకల్లో ఆర్ఎస్సెస్ చీఫ్ మోహన్‌భగవత్

## ముఖ్యఅతిథిగా హాజరైన శంకర్‌మహాదేవన్

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** సమస్యల నుంచి బయటపడేందుకుగాను ప్రపంచ దేశాలన్నీ ఇప్పుడు భారత్ వైపు చూస్తున్నాయని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. మణిపూర్‌లో చెలరేగుతున్న హింస వెనక విదేశీ శక్తుల ప్రమేయం ఉందేమో అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. దసరా పర్వదినం సందర్భంగా నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవంలో మోహన్ భాగవత్ ప్రసంగించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు భావోద్వేగాలను రెచ్చగొట్టి ఓట్లను రాబట్టుకునే ప్రయత్నాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, గుర్తింపు, అభివృద్ధిని దృష్టిలో ఉంచు కుని ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన జీ20 సదస్సులో పాల్గొన్న ప్రపంచ దేశాలకు చెందిన ప్రతినిధులు భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రత్యక్షంగా చూసినట్లు చెప్పారు. మణిపూర్‌లో అనేక దశాబ్దాలుగా మొయితీలు, కుకీలు కలిసిమెలిసి జీవిస్తున్నారనీ, ఒక్కసారిగా హింస ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఇందులో విదేశీ శక్తుల పాత్ర ఉందా ? ఎందుకంటే ఇటువంటి పరిస్థితులు విదేశీ శక్తులకే మేలు చేస్తాయనే సందేహాన్ని వ్యక్తం చేశారు.



కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు తమను తాము సాంస్కృతిక మార్క్సిస్టులుగా చెప్పుకుం టున్నారు, అయితే, వారు మార్క్స్‌ను మరచిపోయారని పరోక్షంగా కమ్యూనిస్టులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మనం వలసవాదం నుంచి విముక్తి పొం దాలనీ, కాలానికి తగినట్లు దేశ ఉత్పత్తులు రూపొందిం చుకోవాలని సూచిం చారు. సమాజ ఐక్యత మంత్రంతో అభివృద్ధికి సమాధానం దొరకాలనీ, ఐక్యత సాధించ డంలో రాజ్యాంగంలో మార్గదర్శక సూత్రం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రముఖ గాయకుడు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ అఖండ్ భారత్ సిద్ధాంతాన్ని, మన సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో ఆరెస్సెస్ జరుపుతున్న కృషి అన్నింటికంటే గొప్పదని పేర్కొన్నారు. ప్రజలు తమతమ రంగాలలో కృషి చేయడం ద్వారా దేశ నిర్మాణానికి సహకరించాలని సూచించారు. అంతకు ముందు ఆరెస్సెస్ సభ్యులు నాగ్‌పూర్ నగరం లో పథ సంచాలన్ నిర్వహించగా, పెద్ద ఎత్తు న బీజేపీ కార్యకర్తలు, సంఘ్ నేతలు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు హెగ్డేవార్‌కు మోహన్‌భగవత్ నివాళులు అర్పించారు.

# బంగాళాతంలో తుపానుగా మారిన అల్పపీడనం

## 'హామూన్' తుపానుగా నామకరణం

## భారత్‌పై ప్రభావం ఉండకపోవచ్చు: ఐఎండి

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారింది. బుధవారం బంగ్లాదేశ్‌లోని హెపుపరా, చిట్టగాంగ్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఈ తుపానుకు హామూన్‌గా నామకరణం చేశారు. ఇరాన్ ఈ పేరు సూచించింది. తుపాను ప్రభావంతో ఒడిషా, పశ్చిమబెంగాల్‌లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గాలులు కూడా వీస్తాయని, హామూన్ తుపాను ప్రభావం భారత తీరప్రాంతంపై అంతగా ప్రభావం చూపకపోవచ్చని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అధికారుల అంచనా. వాయవ్య బంగాళా ఖాతం లో ఏర్పడిన అల్పపీడనం గంటకు 21 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని మరికొద్ది గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. సోమవారం సాయంత్రం 5.30 గంటలకు ఒడిషాలోని పారాదీప్‌కు 230 కిలోమీటర్ల దూరంలో, బెంగాల్‌కు 360 కిలోమీటర్ల దూరంలో, బంగ్లాదేశ్‌కు 510 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది. రాబోయే రెండురోజులు ఓ మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను ప్రభావం నేపథ్యంలో ఒడిషా ప్రభుత్వం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేసింది. జాలర్లు ఎవరు కూడా సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమబెంగాల్‌లో మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది. బుధవారం బంగ్లాదేశ్‌లోని హెపుపరా, చిట్టగాంగ్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో ఆలస్యంగా మొదలైన చలికాలం

## నిన్నటి వరకు వర్షాలు లేక వేడితోపాటు ఉక్కపోత

## నైరుతి రుతుపవనాలు వెళ్లిపోవడంతో ఒక్కసారిగా తగ్గిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది చలికాలం ఆలస్యంగా మొదలయ్యింది. 2022తో పోలిస్తే ఈ ఏడాది నెల రోజులు ఆలస్యంగా చలికాలం మొదలయ్యిందని వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతీ రుతుపవనాలు కనుమరుగవడంతో ఆదివారం నుంచి తెలంగాణతో పాటు ఏపిలో చలిగాలుల ప్రభావం తో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా రెండు నుంచి మూడు డిగ్రీల వరకు తగ్గాయి. రాబోయే వారం పది రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గే వీలుందని వాతావరణ శాఖ అధికా రులు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు తగ్గడం, చలికాలం మొదలవడంతో నిన్నటి వరకు వర్షాభావం కారణంగా ఎండ వేడిమి, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు కొం త మేర ఉపశమనం లభించిందని చెప్పాలి. తెలుగు రాష్ట్రాల్లో చలికాలం మొదలవడంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా తగ్గడం మొదలయ్యింది.

తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది వర్షాకాలంలో సరైన వర్షాలు కురవక పోవడం తెలిసిందే. కొన్నిసార్లు కొన్నిచోట్ల కుండపోత వానలు పడి ఆయా ప్రాంతాలను ముంచెత్త డం విదితమే. దీని కారణంగా అనేకచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో జంట నగరాలు, శివార్లలో ఈ ఏడాది తలసరి వర్షాపాతం ఇదివరకటితో పోలిస్తే తక్కువగానే వుండడం గమనార్హం. మరోవైపు వర్షాకాలం ముగింపు దశలో కూడా ఎండలు మండిపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో వేడి వాతావరణంతో ప్రజలు అల్లాడిపో యారు. సాధారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు తరువాత అంటే ఉత్తరాయణ పుణ్యకాలం మొదలయ్యాక చలికాలం మొదలవుతుంది. అప్పటికే పడిన వర్షాల కారణంగా ఎండవేడి తగ్గి ఉష్ణోగ్రతలు తగ్గడం జరుగుతుంది. అయితే ఈ ఏడాది ఇలా జరగలేదు. ఆగస్టు కాదుకదా సెప్టెంబర్ దాటి అక్టోబర్ మూడవ వారం వరకు ఎండలు దంచికొట్టడంతో ప్రజలు ఎండవేడితో అల్లాడిపోయారు. ఈ కారణంగా అక్టోబర్ నెలలో కూడా విద్యుత్ వినియోగం ఎండకాలం తరహాలో అత్యధికంగా కొనసాగింది. అ యితే అక్టోబర్ మాసంలో వర్షాలు కురుస్తాయని వాతావరణంలో మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పినా అలా జరగలేదు. దీ ంతో తెలుగు రాష్ట్రాలో అక్టోబర్ నెల మూడవ వారం దాటే వరకు కూడా ఎసిలు, కూలర్ల వినియోగం పెరిగింది. అయితే మూడు రోజుల క్రితం నైరుతీ రుతుపవనాలు తరలివెళ్లడం, ఇదే సమయంలో ఈశాన్యం నుంచి చలి గాలుల ప్రభావం పెరగడంతో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గడం మొదలయ్యాయి. మూడు రో జుల క్రితం వరకు తెలుగు రాష్ట్రాల్లో అనేకచోట్ల పగటిపూట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల నుంచి 33 డిగ్రీల వరకు వుండగా సోమవారం నుంచి ఇవి 30 డిగ్రీలకు పడి పో యాయి. మంగళవారం నాడు 29 డిగ్రీలకు తగ్గింది. ఇదే సమయంలో ఏజెన్సీ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఇది 28 డిగ్రీల వరకు తగ్గింది. రాబోయే వారం రోజుల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు 26 డిగ్రీల వరకు తగ్గే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈశాన్యం నుంచి చలిగాలుల ప్రభా వంతో పగటిపూట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా తగ్గడంతో నిన్నటి వరకు ఎండవేడి, ఉక్కపోతతో ఇక్కట్లు పట్ట ప్రజలకు కొంతమేర ఉపశమనం లభించింది. పగటిపూట ఉష్ణోగ్రతలు తగ్గడంతో పాటు రాత్రి వేళ ఉష్ణోగ్రతలు కూడా తగ్గడం వల్ల చలితీవ్రత కొంతమేర పెరిగిందని చెప్పాలి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే పచ్చదనం కొంత ఎక్కువగా వున్న జంట నగరాలు, శివార్లలో రాత్రి వేళ చలి ప్రభావం ఎక్కువగానే వుందని చెప్పాలి. జంట నగరాలలో మంగళవారం నాడు పగటిపూట ఉష్ణోగ్రత 29 డిగ్రీలుగా నమోదయ్యింది. మూడు రోజుల క్రితం ఇది 32 డిగ్రీలుగా వుండడం విశేషం. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో చలికాలం మొదలవడంతో విద్యుత్ వినియోగం కూడా భారీగా తగ్గిందని అధికారులు చెబుతున్నారు. నాలుగు రోజుల క్రితం వరకు ఎసిలు, కూలర్ల వాడం భారీగా వుండగా సోమవారం నుంచి వీటి వాడకం 80 శా తం వరకు తగ్గాయని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. చలికాలం మొదలైన కారణంగా ఆయా ప్రాంతాలలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో విద్యుత్ వినియోగం 10 ను ంచి 20 శాతం వరకు తగ్గినట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది చలికాలం కొంత ఆలస్యంగా మొదలయ్యింది.

# కేంద్ర బలగాలతో కొత్వాల్ భేటీ

## హైదరాబాద్‌లో మొదలైన ఎన్నికల బందోబస్తు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వచ్చే నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బందోబస్తుకు వచ్చిన కేంద్ర బలగాలతో సిటీ కొత్వాల్ సందీప్ శా ండిల్యా భేటీ అయ్యారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ భేటీలో సిఆర్‌పిఎఫ్, సిఐఎస్‌ఎఫ్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. నగరంలో కేంద్ర బలగాలను సమస్యాత్మకంగా వుండే కీలక ప్రాంతాలలో వినియోగించనున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. దక్షిణ మండ లంతోపాటు కొత్తగా ఏర్పడిన దక్షిణ.. తూర్పు, దక్షిణ...పశ్చిమ మండలాలలో కేంద్ర బలగాలను రంగంలో దించేందుకు నిర్ణయించారు. గతంలో మండలాల పరిధుల్లో ఎన్నికల సందర్భంగా గొడవలు జరిగిన ఉదంతాలు వుండడంతో కేంద్ర బలగాలను ఎక్కువగా ఈ ప్రాంతాలలోనే వినియోగించేందుకు ఉన్నతాధికారులు మొగ్గుచూపారు. కాగా మొదటి దఫాగా వచ్చిన 11 కంపెనీల కేంద్ర బలగాలను ఈ మూడు మండలాలతోపాటు మరికొన్నిచోట్ల కేటాయించారు. కేంద్ర బలగాలను ప్రస్తుతం ఆయా ప్రాం తాల్లో గల చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించేందుకు వీలుగా కేటాయిం చారు. కేంద్ర బలగాలకు బస ఏర్పాటు కోసం ఆయా ప్రాంతాల ఎసిపిలు వెం టనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ సందీప్ శాండిల్యా ఆదేశించారు. ఈ భేటీలో అదనపు పోలీసు కమిషనర్ (శాంతిభద్రతలు) విక్రంసింగ్‌మాన్, సిఐఎస్‌ఎఫ్ డిప్యూటీ కమాండంట్ సంతానకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన కేంద్ర బలగాలతో భేటీ అయిన కొత్వాల్ సందీప్ శాండిల్యా

# ఎన్నికలకు ముందే యాసంగి రైతుబంధు

## ఇసి అనుమతికై తెలంగాణ సర్కార్ లేఖ!

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వచ్చే యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు ఆర్థిక సాయాన్ని ఈ సారి ఎన్నికల ముందే ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ప్రతీ సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున రైతు బంధు సాయాన్ని అందిస్తోంది. ఇందుకుగాను వానాకాలం సీజనుకు జూన్ నెలలోనూ, యాసంగి సీజన్‌కు డిసెంబరు నెలలో నిధులు విడుదల చేస్తోంది. అయితే ఈసారి నవంబరు 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో డిసెంబరు వరకూ కాకుండా నవంబరు నెలలోనే రైతు బంధు సొమ్ములన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకు గాను దాదాపు 7,500 కోట్ల రూపాయల మేర సర్దుబాటు చేసేందుకు ఆర్థిక శాఖ నిధులను సమీకరించే దిశగా చర్యలు చేపట్టింది. మరోపక్క రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉన్నందున రైతు బంధు అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ నుండి అనుమతి పొందడం తప్పనిసరి. ఇందు కోసం తెలంగాణ సర్కార్ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయాలని నిర్ణయించింది. అయితే ఇదుకు ఎన్నికల కమిషన్ నుండి అనుమతి వస్తుందా లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది.



# దుర్గాపూజ మండపం వద్ద తొక్కిసలాట: ముగ్గురి మృతి

**పాట్నా, అక్టోబరు 24:** బీహార్‌లో విషాదం నెలకొంది. దసరా ఉత్సవాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. దుర్గా పూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాట ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నారు. మరో 10 మందికిపైగా గాయపడ్డారు. గోపాల్‌గంజ్ జిల్లాలో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే, దేవి నవరాత్రుల సందర్భంగా రాజా దళ్ ప్రాంతంలో దుర్గా పూజ వేడుకలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఒకేసారి ఎక్కువ మంది గుమిగూడడంతో మండపం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో అయిదేళ్ల బాలుడు, ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై గోపాల్ గంజ్ ఎస్పీ స్వర్ణ ప్రభాత్ మాట్లాడుతూ, సోమవారం రానరతి 8.30 గంటలకు రాజాదలళ్ పూజా పండల్ గేటు దగ్గర తొక్కిసలాట జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఓ బాలుడు కిందపడిపోవడంతో అతడిని కాపాడేందుకు ప్రయత్నించిన ఇద్దరు మహిళలు కూడా కిందపడిపోయారన్నారు. అదే సమయంలో భక్తులు ప్రసాదం కోసం బారులు తీరడంతో తొక్కిసలాట జరిగిందని చెప్పారు. దీంతో ముగ్గురికి ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లారని ఆసుపత్రికి తరలించేలోపు ముగ్గురు మరణించారని పేర్కొన్నారు. వెంటనే పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించినట్లు చెప్పారు. మరో 10 మందికిపైగా గాయపడగా, వారిని సదర్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే భక్తుల రద్దీని నియంత్రించేందుకు మండపం వద్ద ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడమే తొక్కిసలాటకు దారితీసిందని పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలో సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసుల దృష్టి

## ఉద్రిక్త ప్రాంతాల్లో ముందుగానే కేంద్ర బలగాల మోహరింపు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ముందుగానే దృష్టి సా రించారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి జరిగే ఎన్నికలు చాలాచోట్ల హింసాత్మకంగా మారే వీలుందని నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో పోలీసు శాఖ దానికి తగినట్లుగానే ఏర్పాట్లు చేయసాగింది. ఈసారి జరిగే శాసనసభ ఎన్నికలకు 200 కంపెనీల కేంద్ర బలగాలను పంపనున్నట్లు కేంద్రం వెల్లడించగా ఈ సంఖ్య ఎన్నికల నాటికి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలలో ముందుగానే కేంద్ర బలగాలను మోహరించాలని పోలీసు శాఖ నిర్ణయించింది.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేడి ఊపందుకోవడంతో పోలీసు శాఖ ముందస్తు బందోబస్తు చేబట్టసాగింది. ఇందులో భాగంగా ముందుగా సున్నిత, అతిసున్నిత ప్రాంతాల చిట్టాను రూపొందించసాగింది. గత ఎన్నికల్లో వున్న సమస్యాత్మక ప్రాంతాలపై మొదట దృష్టి సారించిన పోలీసులు, ఇదే సమయంలో కొత్తగా ఏమైనా సున్నిత ప్రాంతాలు ఏర్పడ్డాయా...? అనే వివరాలను సేకరించసాగారు. ఈసారి జరిగే ఎన్నికలు హోరాహోరీగా వుండే వీలుందని నిపుణులు ముందుగానే చెప్పడం, అందుకు త గినట్లుగానే ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తుండడంతో ఎక్కడా ఎలాంటి గొడవలు తలెత్తకుండా పోలీసు ఉన్నతాధికా రులు నిర్ణయించారు. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులను స్థానిక పోలీసులతో కలిసి ముందుగానే ఒక అంచనాకు వచ్చేందుకు కేంద్ర బలగాలను కీలక ప్రాంతాలలో మోహరించాలని పోలీసు ఉన్నతాధికారులు ముందస్తు కట్టడికి చ ర్యలు చేబట్టసాగారు. సమస్యాత్మక ప్రాంతాల విషయానికి వస్తే జంట నగరాలలో పాతబస్తీలో కొన్ని వుండగా శివార్లలో మరికొన్ని వున్నాయి. ఇదే విధంగా రాష్ట్రంలో ని ఉమ్మడి పది జిల్లాలలో పెద్ద సంఖ్యలో సమస్యాత్మక ప్రాంతాలు వున్నాయని ఎన్నికల సంఘం గుర్తించగా వీటిని నిఘా వర్గాల అధికారులు సైతం అంగీకరించారు. సమస్యాత్మక ప్రాంతాలలో కచ్చితంగా ఘర్షణలు జరిగే వీలుందని పోలీసులు ఇప్పటికే అంచనాకు వచ్చారు. పాతబస్తీ వరకే వస్తే ఇక్కడ ఆధిపత్యం సాగిస్తున్న ఓ రాజ కీయ పార్టీ ఎన్నికల ప్రచారం సమయంలో ఓటింగ్ నాడు ఇతర పార్టీల నాయకులపై గతంలో అనేకసార్లు భౌతికదాడులకు పాల్పడ్డ ఉదంతాలు వున్నాయి. ఇదే సమ యంలో సదరు పార్టీ నాయకులు అధికారులపైనా దాడులకు దిగిన ఘటనలు వున్నాయి. 12 ఏళ్ల క్రితం ఒకసారి ఈ పార్టీకి చెందిన అగ్రనేత సంగారెడ్డి వద్ద ఏకంగా కలెక్టర్ స్థాయి అధికారిపై దాడికి పాల్పడడం అప్పట్లో సంచలనం రేపింది. పాతబస్తీ విషయం అలావుంచితే శివార్లలోనూ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. జంట నగరాలు, శివార్లలో మొత్తం 29 స్థానాలు వుండడంతో ఇక్కడ ఆధిపత్యం కోసం మూడు పా ర్టీలతో పాటు పాతబస్తీలో చక్రం తిప్పే ఇంకో పార్టీ కూడా ప్రత్యర్థి పార్టీల నాయకులపై దాడులకు దిగే వీలుందని పోలీసులకు సమాచారం అందింది. ఇలాంటి పరిస్థి తులే రాష్ట్రంలో అనేకచోట్ల వుందని నిఘా వర్గాలు అంచనా వేయసాగాయి. ఈ నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించడంతో పాటు ఈ ప్రాం తాలపై దృష్టిసారించి ఇక్కడ ఘర్షణ వాతావరణం నివారించేందుకు పోలీసు శాఖ చర్యలు తీసుకోసాగింది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల కోసం 200 కంపెనీల కేంద్ర బ లగాలను పంపాలని కేంద్రం నిర్ణయించడం తెలిసిందే. ఇందులో చాలావరకు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నాయి. అయితే ఈ బలగాలు సరిపోవని పోలీసు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో కేంద్రానికి ఒక లేఖ రాయాలని పోలీసు శాఖ యోచిస్తున్నట్లు సమాచారం. ఎన్నికల సంఘం కూడా ఈ విషయంలో సానుకూలంగా వుందని తెలిసింది. దీంతో ఎన్నికల నాటికి మరికొన్ని కంపెనీల కేంద్ర బలగాలు వచ్చే అవకాశాలున్నాయి. మరోవైపు ఇప్పటికే వచ్చిన కేంద్ర బలగాలను రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాలకు తరలించారు. ఈ బలగాలను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద స్థానిక పోలీసులకు సహకరించేందుకు రంగంలో దించారు. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులను కేంద్ర బలగాలకు స్థానిక పోలీసులు వివరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కేంద్ర బల గాలు డిసెంబర్ మొదటి వారం వరకు రాష్ట్రంలో వుండే అవకాశాలుండడంతో వారికి బస ఏర్పాట్లు ముందుగానే చేయసాగారు. పోలీసు స్టేషన్లతో పాటు సమీపంలోని ఫంక్షన్ హాళ్లు, గెస్ట్ హౌస్‌లలో కేంద్ర బలగాలకు బస ఏర్పాటు చేయనున్నారు. ఇక కేంద్ర బలగాల మోహరింపుపై హైదరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యా తో పాటు ఇతర కమిషనర్లు, ఎస్పిలు ఇప్పటికే సమావేశాలు నిర్వహించి అంతా సవ్యంగా వుండేలా చూడసాగారు.



వార్త


మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా, మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.

-రోష్ షోకాల్డ్

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చొద్దు!

పేదరికం, వ్యాధులు, ధనం, వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే కాలం, యవ్వనం, పరువు పోతేరావు. ఇక పాపం, పున్నెం నీడలా వెంటవస్తాయని' పెద్దలంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతి, నియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహార శైలిని ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే జంకుభయం వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునే వారుప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామసర్పంచులుగా, రాజకీయ ప్రవేశం చేసినవారు ఇలా ప్రజాభిమానం పొందుతూ అంచలంచెలుగా సమితి అధ్యక్షులుగా, శాసన సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, రాష్ట్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్రమంత్రులుగా ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైపోయింది. నేరస్తులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశించే పరిస్థితులు ఏర్పడ్డాయి. రానురాను నేర రాజకీయాలు పెరిగిపోవడం ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నది. యేడాది యేడాదికి ఈ నేరారోపణలు ఎదుర్కొనేవారి సంఖ్య రాజకీయాల్లో పెరిగిపోతున్నది. ఎన్నికల కమిషన్ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఒకపక్క న్యాయస్థానాలు హెచ్చరికలు చేస్తున్నా పరిస్థితుల్లో మార్పురావడం లేదు. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటువేసిన ప్రజాప్రతినిధుల్లో 43శాతం పైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొన్నవారున్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) , నేషనల్ ఎలక్షన్ వాచ్ (ఎన్ఈడబ్ల్యు) ముందే వెల్లడించాయి. అందులో 28శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 4వేల809 మంది ఎంపిలు, ఎమ్మెల్యేల్లో 4వేల759 అఫిడవిట్లు పరిశీలించి ఈ వివరాలు రాష్ట్రపతి ఎన్నికల ముందే వెల్లడించింది. 2004 నుంచి పరిశీలించినా యేడాది యేడాదికి నేర చరితుల సంఖ్య రాజకీయాల్లో పెరిగిపోతున్నది. రాజకీయాలు ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినతర్వాత ఈ పరిస్థితి అదుపు తప్పుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర లాంటివి పక్కనపెట్టి ఎంత ఖర్చు పెట్టుకుంటారు? పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసిఅయినా గెలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో చేయకూడని, చేయరాని పనులు కూడా చేస్తున్నారు. అనేక మంది నేరస్తులు బరిలోకి దిగుతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా పోలింగ్‌లో కొన్ని ప్రాంతాల్లో రిగ్గింగ్, దౌర్జన్యాన్ని నిలువరించలేకపోతున్నారు. రాజకీయ అవినీతి నిర్మూలించకుండా దేశంలో అవినీతి పారద్రోలడం సాధ్యంకాదనే విషయం అందరికి తెలిసింది. రాజకీయపార్టీలు విరాళాల పేరుతో నల్లధనస్వాముల నుంచి నిధులు పోగు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నారు. చట్టం లో ఉన్న లొసుగులను అడ్డంపెట్టుకొని కొన్ని పార్టీలు ధనసేకరణకు పాల్పడుతున్నాయి. తెలంగాణలో జరగబోతున్న శాసన సభ ఎన్నికలకు ఇప్పటివరకు మూడువందల కోట్లకుదాటి పోయిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. గత ఎన్నికల్లో పట్టుబడింది మాత్రం 130 కోట్లు. కానీ ఈసారి ఇప్పటికే రెండు రెట్లు దాటిపోయింది. ఎన్ని కలు పూర్తయ్యేనాటికి ఇది ఏడెనిమిది వందల కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. కానీ ఒక్కవిషయం పట్టుబడుతున్నది, పంపిణీ అవుతున్నదాంట్లో పది శాతం కూడా ఉండకపోవచ్చు. ఈ దురదృష్టపు పరిస్థితుల్లో ఎంతోప్రజాసేవ చేసినా మరెంత ఆదర్శనీయంగా, అనుకరణీయంగా నడవడిక ఉన్నాడబ్బు లేకపోతే ఎన్నికలవైపు కన్నెత్తి చూసే పరిస్థితిలేదు. ఇది క్రమేపీ ప్రజాస్వామ్య ఉనికినే ప్రశ్నించేస్థాయికిఎగబాకింది. కొన్ని రాజకీయ పార్టీలు విరాళాల రూపేణా నల్లధనాన్ని మార్చుకునేందుకు ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలను తోసిపుచ్చలేం. ఈ ఎన్నికలేకాదు. గ్రామస్థాయి నుండి సాధారణ శాసనసభ, లోక్‌సభ ఒకటేమిటి ఏ ఎన్నికలు అయినా కోట్లాది ధనం నీరులా ప్రవహింప చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే వీటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలుచేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారుల్లో చిత్తశుద్ధి లేదేమోననిపిస్తున్నది. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు కొన్నిప్రాంతాల్లో డబ్బు, చీరలు, ముక్కుపుడకలు, కమ్మలు, ఒకటేమిటి ఏమి ఇస్తేవారు తమకు ఓటు వేస్తారనే తర్జనభర్జన చేసి ముందుగానే నిల్వ చేసుకుంటున్నారు. ఇలాంటివి కూడా పోలీసులకు పట్టుబడిన వాటిల్లో ఉంటున్నాయి. మొత్తం ఎన్నికల ప్రక్రియే ఒక ప్రహసనంగా మారుతున్నది. ప్రజాస్వామ్య మనుగడ కు ఎన్నికలు ఒక ప్రాణంవంటివి. కానీ ఎన్ని చట్టాలు చేసినా, మరెన్ని సవరణలు చేసినా అమలులోనే అసలు విషయం ఉంది. ఏదిఏమైనా రాజకీయాలు సంపన్నుల గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. నిజాయితీపరులు, సామాన్య కార్యకర్తలు ఎన్నికలకు దూరమైపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం ఉనికే ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.



చార్లెస్ బక్స్‌టన్

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణ మహర్షి

## ప్రజావాక్కు



### శబ్ద సౌందర్యమే నిశబ్ద మరణమైతే!

**మనిషి** జీవనవిధానానికి ఆటంకం ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్నవాటిలో శబ్దకాలుష్యం చాలాతీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతో పాటుఅనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, వాహనాల సైలెన్సర్ల రోద, స్పోర్ట్స్ బైకులపైన తమ ప్రాణాలను, ఎదుటి వాళ్ల ప్రాణాలను సైతం లెక్కచేయక సైలెన్సర్లు విప్పిమరీ రోడ్డుమీద విన్యాసాలతో వింతరోద సృష్టించుకుంటూ వెళ్తున్నారు. పార్టీలపాదయాత్రలు, మీటింగుల్లోను, పండుగల పందిళ్ల, ఊరేగింపులలోను, ప్రార్థనా సమావేశాల్లోనూ ఇలా వివిధ సందర్భాల్లో డి.జెస్పీకర్లుపెట్టి మరీ విపరీతమైన హోరుశబ్దాన్ని సృష్టిస్తున్నారు. 2022లో దక్షిణాసియాలో 13అత్యంత శబ్ద కాలుష్య నగరాలలో మనదేశంలోనే ఐదు ఉన్నాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### దృఢ విశ్వాసం

**జీవితం** అన్నాక ఎత్తుపల్లాలు సహజం. కాబట్టి మనకు ఏదైనా కలిసి వచ్చినప్పుడు పొంగిపోకూడదు. మనం ఏదైనా కోల్పోయినప్పుడుకృంగిపోకూడదు. ఎందుకంటే జీవితంఅనేది మనం చెప్పినట్లుఆడే బొమ్మకాదు. మనవిలువైన జీవితంలో ఒక్కొక్క సారికాలం కలిసి వస్తే బండ్లు ఓడలు అవుతాయి. కాలం కలిసి రాకపోతే ఓడలు సైతం బండ్లు అవుతాయి. అంతా విధి ఆడే వింత నాటకం. ఇందులో మనం పావులు మాత్రమే. అయితే ఏది జరిగినా మన మంచికే అనే వేదాంత ధోరణితో మనం ముందుకువెళ్లడం అలవాటు చేసుకుంటే మనం ఎలాంటి ప్రతికూల పరిస్థితులు, అనూహ్య ఓటములు ఎదురైనా నిబ్బరంగా ఉండగలుగుతాం. ఆ విధంగా మన ప్రయత్నం లేనిదే ఏ కార్యం ఫలప్రదం కావడం అసాధ్యం.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### నిధులు కేటాయించాలి

**ఉద్యోగ,** ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలలతరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందకఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రకృతి వ్యవసాయానికి జై కొడదాం!

**ఆహార** వ్యవసాయసంస్థ అందించిన పక్కాసమాచారం ప్రకారం ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉన్న పోషకాలలో మూడింట ఒక వంతు కన్నా తక్కువ పోషకాలు మాత్రమే రసాయన వ్యవసాయంలో పండించిన ఆహారంలో ఉంటాయని పలు పరిశోధనల్లో తేలడం అనేది ఎంతైనా మనమంతా ఆలోచించాల్సిన విషయం. ఎందుకంటే రసాయన వ్యవసాయం చేసేభూముల్లో మట్టి గట్టిపడిపోతుండడం, భూమి బండబారిపోతుండడంతో పంట మొక్కల వేర్లు కేవలం 10-20 సెంటీమీటర్లవరకే చొచ్చుకు వెళ్లగలుగుతుండడంతో పోషకాల విలువ, లభ్యత, కూడా ఆమేరకు తగ్గిపోతున్నది. అదేప్రకృతి వ్యవసాయ భూముల్లో పంటల వేర్లు రెండు మీటర్ల వరకు చొచ్చుకు వెళ్లడం వలన ఆ మేరకు పోషకాల సాంద్రతతోపాటు ఉత్పాదకత కూడా పెరుగుతుండడం అనేది ఎంతైనా ఆరోగ్యకరమైన, ఆహ్వానించదగ్గ పరిణామం.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

### ఉపాధి కల్పించాలి

**రాష్ట్రంలోని** కేజి టు పిజి విద్యాసంస్థలలో విద్యాబోధన చేయడానిగాను అంధులైన నిరుద్యోగ పట్టభద్రులను, సబ్జెక్టులపై పట్టు కలిగిన వారిని, వివిధ రకాల బోధన శిక్షణ, బిఈడి పొందిన వారిని ఉన్నతవిద్య అభ్యసించిన వారిని, అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేషన్ పరిశోధక విద్య, పిహెచ్‌డి పట్టభద్రులకు నిరుద్యోగ నిర్మూలన కోసం ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి విద్యాసంస్థలలో ప్రతి వంద నియామకాలలో వికలాంగులైన అంధబోధకులకు అవకాశాలుకల్పించాలి. వైకల్యం శరీరాలకి కానీ నైపుణ్యానికి కాదు అని ప్రభుత్వం గుర్తించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఇంధన పొదుపు అవసరం

**సహజ** వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న వేళ దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాన మూలమైన ఇంధనాన్ని ఆదా చేయాలి. ఇంధనాలు అమూల్యమైనవి. ఆ వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. వృథా చేసినందువల్ల అటు డబ్బు దండగ. ఇటు ఇంధనానికి కొరత వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండింటిని మించిన మరో జటిల సమస్య పొంచి ఉంది. అదే వాతావరణ కాలుష్యం. ఇంధనాలను అతిగా ఖర్చుపెట్టడం వల్ల మొక్కలు, జంతువులు, ఇతర సహజ వనరులన్నీ దెబ్బతింటాయి. చెట్లు, జంతువులే లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. కనుక ఇంధనాన్ని పొదుపు చేయడం మన కనీస కర్తవ్యం.

-పి. బాలాజీరావు, హనుమకొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉపాధి ఊసేలేని ఎన్నికల హామీలు!

**ఆకలితో ఉన్నప్రజలకు ఉచితంగా ఓ పూట తిండిపెట్టడం మాత్రమేకాదు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితి రాకుండా చేయాలి. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూతనివ్వాలి. హ్యూమన్ రిసోర్సెస్‌ని డెవలప్‌చేయాలి. పెద్దగా చదువులేని వాళ్లకు మార్కెట్ అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్పించి వాళ్లకాళ్ల మీదవాళ్లు నిలబడేలాచేయాలి. అందుకోసం సంక్షేమపథకాలు తీసుకొచ్చివాటిని అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంమీదేఉంది. ప్రజలు సంపాదించుకున్న డబ్బుతో వాళ్లఅవసరాలు పూర్తిగా తీర్చుకోగలిగే శక్తి వచ్చినప్పుడే వాళ్లసమస్యకు పరిష్కారం దొరికినట్టు. కానీ అప్పులు తీసు కొచ్చి మరితాత్కాలిక ప్రజల అవసరాలు తీరిస్తే, ఆర్థికవ్యవస్థపై భారం పెరుగుతూ, పేదరికం శాశ్వత మైపోతుంది. ఆ భారమే పేద ప్రజలకు పెద్ద శాపంగా మారి, జీవన ప్రమాణాలు తగ్గే ప్రమాదం ఉంది.**

చిట్టెడి కృష్ణారెడ్డి

ఉపశమనాలతో ఊరిస్తూ ప్రజల్ని ప్రసన్నం చేసుకోవడానికి రకరకాల పథకాలతో పటిష్టమైన ప్రయోగాలు నేడు ఎలక్షన్‌లో కనిపిస్తున్నాయి. ప్రకటించిన అన్ని పథకాలు దరిదాపుగా అన్ని రాజకీయ పార్టీలు ఉపశమనాన్నికే పెద్దపీట వేస్తూ, ఉపాధి ఊసే లేకుండా రాష్ట్ర యువతరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇండిపెండెన్స్ ఇండియాలో 75 ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి. పాలనా విధానాల్లో అనేక మార్పులు వస్తున్నాయి. పేదల జీవితాల్లో మాత్రం పెద్దగా మార్పురాలేదు. కారణం కొంత మంది రాజకీయనాయకుల ఆలోచనాల విధానం. ఎప్పుడూ పేదల ఆకలి తీర్చాలనే ఆలోచిస్తున్నారు తప్ప వాళ్ల ఆకలిని వాళ్లే తీర్చుకోగలిగే పరిస్థితులను కల్పించడంలో ఫెయిల్ అవుతున్నారు. వాళ్లకు ఉపాధి చూపించడం మానేసి, కావాల్సినవి ఫ్రీగా ఇచ్చే స్కీంలు తీసుకొస్తున్నారు. అర్హులతోపాటు అనర్హులు కూడా ఈ స్కీంల వల్ల లాభపడుతున్నారు. అందుకే వీటివల్ల పేదలకు కలిగే లాభం కన్నా భవిష్యత్తులో జరిగే నష్టమే ఎక్కువ. ఎన్నికల సంఘం ఎన్నికల హామీలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద మేనిఫెస్టో మార్గదర్శకాల్లో మార్పులు చేయాలని, హామీల అమలుకు రాజకీయ పార్టీలు వనరులను ఎలా కనుగొంటాయో, ఆర్థిక సుస్థిరతపై అంచనా వేసిన ప్రభావం, వాగ్దానం చేసి పథకాల ద్వారా లబ్ధిదారుల సంఖ్యను నిర్దేశించాలని ప్రతిపాదించినప్పటికీ, పథకాలకు అవసరమయ్యే, ఆర్థిక వనరులు ఎక్కడి నుంచి తీసుకొస్తారనే విషయాలను రాజకీయ పార్టీలు ఎక్కడ ప్రస్తావించలేదు. గుడ్డిఎద్దు వెళ్లి చేన్లో పడ్డట్టు, పథకాల మీద పథకాలు ప్రకటిస్తున్నారే కానీ పైసలు ఎక్కడి నుంచి వస్తాయో చెప్పకపోవడం చాలా శోచనీయం. గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2,90,396 కోట్లు. రాష్ట్ర అప్పులు 2014-15లో 15.7 శాతం నుంచి 28.2 శాతానికి పెరగడం గమనార్హం. బిఆర్ఎస్, కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి మనకు ఐదులక్షల కోట్లకుపైగా అవసరం కావచ్చు. ఉదాహరణకు రైతుబంధు పథకం కింద 71లక్షల మంది రైతులకు ఎకరాకు 16వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడానికి దాదాపు 25వేల కోట్లు అవసరం. అదనంగా రైతుబీమా పథకానికి దాదాపు 18వేల కోట్లు అవసరం. కాగా ఆశ్రా పెన్షన్‌కు దాదాపు 30వేల కోట్లు అవసరం. బిసిబంధు, దళితబంధు, గిరిజన బంధు, ఇతర కార్యక్రమాల మొత్తం ఖర్చు 2.5 లక్షల కోట్లకు చేరుతుంది. ఈ కట్టుబాట్లతోపాటు అనేక ఇతర ఆర్థిక బాధ్యతల నేపథ్యంలో రాష్ట్రానికి ఐదు లక్షల కోట్లకంటే ఎక్కువ బడ్జెట్ అవసరం కావచ్చు. అయితే అటువంటి బడ్జెట్‌కు కట్టుబడి ఉండటం అసాధ్యం. ఇది ఈ కార్యక్రమాలలో ఎక్కువ భాగం అమలు చేయబడకపోవడానికి లేదా లాటరీ ఆధారిత ఎంపిక ప్రక్రియపై ఆధారపడటానికి దారితీయవచ్చు. ఇది పేదరికాన్ని తగినంతగా ఎదుర్కోలేకపోవచ్చు. దీంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి గురవుతుంది. రాష్ట్ర ఆదాయం మరుసటి సంవత్సరం నాటికి మూడు రెట్లు పెరిగినప్పటికీ పేర్కొన్న అన్ని ప్రాజెక్టులను అమలు చేయడం ఒక ముఖ్యమైన సమస్య. ఒక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యం నిస్సందేహంగా అత్యంత ప్రతిష్టాత్మకమైనది, చేరుకోలేనిది. గత ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకి పూర్తిస్థాయిలో నిధులు లేక అవి అమలుకు నోచుకోలేదు. ఉదాహారణకు రైతుల రుణమాఫీ విడుదల భారీగా చేసినప్పటికీ కూడా పదవీకాలం పూర్తయినా రుణాల మాఫీ పూర్తిస్థాయిలో జరగకపోవడం, ఉన్న గుప్పెడు మందిప్రభుత్వఉద్యోగులకు సరైన సమయాల్లో జీతాలు ఇవ్వలేకపోవం, దళితుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం తీసుకువచ్చిన దళిత బంధును అర్హులైన దళితులందరికీ నగదు



పంపిణీ చేయలేకపోవడానికి కారణం డబ్బులు లేకపోవడమే. అంతే కాదు బిసి బంధు, గిరిజన బంధు, గృహలక్ష్మి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకి ఆదాయ వనరులు లేకపోయినా ఆచరణ సాధ్యం కాని పథకాలుతెచ్చి ప్రజల్లో పంచాయతీ పెట్టారు. ఆదాయం లేనిచోట లక్షల కోట్ల రూపాయల విలువైన పథకాలు ప్రకటించి అది మభ్యపెట్టడమే అవుతుంది. ఆచరణలో సాధ్యంకాని పని అని కూడా ఈ పాలనా కాలంలోనే రుజువైంది. గతంలో ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాల అన్నింటికీ అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అప్పులు గరిష్టంగా చేయడంతో, మళ్లీ కొత్త అప్పులు చేయడానికి అవకాశం లేకపోవడం కూడా గమనించదగిన విషయం. అదనంగా పెరుగుతున్న గ్యాస్ ఖర్చులు, అధిక పన్నుల (విద్యుత్, మద్యం, భూమి, స్టాంపుల రిజిస్ట్రేషన్‌తోసహా) ఫలితంగా తెలంగాణ ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరవచ్చు. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత సవాలుగా మార్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మరింత సమగ్రమైన, వాస్తవిక ఆర్థిక ప్రణాళికను ఏర్పాటుచేయాలి. ఇందులో ఆదాయాన్ని పెంచడం, ఖర్చులను తగ్గించడం బయటి ఆర్థికవనరుల కోసం వెతకడం వంటి చర్యలు ఉండాలి. ఈ సంవత్సరం ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన ఓటర్ల జాబితాలో3.17కోట్లమంది ఓటర్లు ఉంటే అందులో 18నుంచి 39 సంవత్సరాల్లోపు ఉన్నవారు 1.60కోట్ల మంది ఉన్నారు. ఈ జనాభాలో 30 నుంచి 39ఏళ్ల వయసున్నవారు 90 లక్షలపైనే ఉన్నారు. ఇంత మంది యువ ఓటర్లకు ఉపశమనాన్నిచ్చే, ఆకర్షించే నగదు బదలీపథకాలే కానీ ఉపాధిని కల్పించి స్వయం శక్తితో నిలబడగలిగే కార్యక్రమాలు ఏవీ లేకపోవడం శోచనీయం. ఉచితంగా నగదును పంపిణీ చేసి, ఓట్లను ఆకర్షించి పేద ప్రజలని దశాబ్దాలకు, దశాబ్దాలు పేదరికంలోనే ఉండేటట్లు చేయడంలో విజయవంతం అవుతున్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు, నిరసనలు, కన్నీటి వ్యథలు, పోరాటాలు సంవత్సరాలుగా జరుగుతున్న ఎన్నికల సమయంలోనైనా భరోసా దొరుకుతుందేమో అనుకున్న నిరుద్యోగులకు మళ్లీ నిరాశే అని భావించవచ్చు. ప్రభుత్వం ఉపాధి కల్పిస్తాం, ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటనల మీద ప్రకటనలు మాత్రమే ఇచ్చివాటిని భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులలో ఆందోళనలు తీవ్రంగా కనబడుతున్నాయి. ప్రభుత్వాలు ప్రభుత్వ ఉపాధితోపాటు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాల పైన కూడా అవగాహన కల్పించడంకోసం తమవంతు కృషి చేయాల్సిన బాధ్యత కూడా ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యం వారి భవిష్యత్తుకు భరోసా కలిగించే బాధ్యత కూడా ప్రభుత్వాలపైన అత్యధికంగా ఉంటుంది. యువతకు ఉపాధి కల్పించడంకోసం గ్రామస్థాయిలో వ్యవసాయ ఆధారిత చిన్న కుటీర పరిశ్రమలకు అవసరమైన శిక్షణ, ఆర్థిక సహకారాన్ని అందించేలాంటి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో పంట పెరిగిన, రైతుకు వచ్చే పైకం పెరగలేదు. పెట్టుబడి పెరగడం, కనీస మద్దతు ధర ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతు నేటికీ ఆగం అవుతూనే ఉన్నాడు. కాబట్టి రైతు పంటలకి కనీస ధరను పెంచుతామని మేనిఫెస్టోలో చేర్చాలి. పండిన పంటలను నిల్వ చేసుకోవడానికి అవసరమైన కోల్డ్ స్టోరేజ్‌లను, గిడ్డంగులను పల్లె పల్లెకు విస్తరించాలి. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని యంత్రాల ఉపయోగాన్ని పెంచడం కోసం వ్యవసాయపరికరాల పైన సబ్సిడీలను భారీగా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు తీసుకొచ్చే ఎలాంటి సంక్షేమ పథకాలైనా ప్రజలకు అప్పుడున్న బాధల్ని మాత్రమే తీర్చేవిధంగా ఉండకూడదు. అలా చేస్తే నీరసంగా ఉన్న రోగికి ఓఆర్ఎస్ ఇచ్చినట్లు అవుతుంది. అంతేకానీ, బలమైన ఆహారం, మందులు ఇచ్చి రోగం నయం చేసినట్టు కాదు. అంటే ఆకలితో ఉన్న ప్రజలకు ఉచితంగా ఓ పూట తిండి పెట్టడం మాత్రమే కాదు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితి రాకుండా చేయాలి. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూత నివ్వాలి. హ్యూమన్ రిసోర్సెస్‌ని డెవలప్ చేయాలి. పెద్దగా చదువులేని వాళ్లకు మార్కెట్ అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్పించి వాళ్లకాళ్ల మీద వాళ్లు నిలబడేలా చేయాలి. అందుకోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంమీదేఉంది. ప్రజలు సంపాదించుకున్న డబ్బుతో వాళ్ల అవసరాలు పూర్తిగా తీర్చుకోగలిగే శక్తి వచ్చినప్పుడే వాళ్ల సమస్యకు పరిష్కారం దొరికినట్టు. కానీ అప్పులు తీసుకొచ్చి మరీ తాత్కాలిక ప్రజల అవసరాలు తీరిస్తే, ఆర్థిక వ్యవస్థపై భారం పెరుగుతూ, పేదరికం శాశ్వతమైపోతుంది. ఆ భారమే పేద ప్రజలకు పెద్ద శాపంగా మారి, జీవన ప్రమాణాలు తగ్గే ప్రమాదమూ ఉంది. ●

# సమసమాజ నిర్మాణం కోసం సమగ్ర జనగణన అవసరం!

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెబ్భైఐదు వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో ఏ కులం వారు ఏ మేరకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందారు, అసలు అభివృద్ధిలో పాలు పంచుకున్నారా లేదా అని తెలుసుకోవడం తక్షణ అవసరం. ఇంకా కొన్ని కులాలే సమాజాన్ని శాసిస్తున్నాయి అనేది వాస్తవం. దేశ ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలంటే ఎస్సీ, ఎస్టీ జనగణ మాదిరిగానే మిగతా కులాల జనాభా లెక్కల సేకరణ కూడా జరగవలసి ఉంది. ప్రభుత్వాల దగ్గర వెనుకబడిన కులాల గణాంక వివరాలు లేవు. అలాగే దేశ జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న వృత్తికులాల జనాభా ఎంతో వారి స్థితిగతులు ఏమిటో జనాభాలో అత్యధికంగా ఉన్నఅధికారంలో మాత్రం అత్యల్పం వాటా దక్కడంలోని అంతరం ఏమిటో ఈ దోపిడీకి అంతం తేల్చాలంటే కులాల వారీగా సమగ్ర జనగణ సేకరణ అత్యంత అవశ్యం అని గుర్తించాలి. లేకపోతే అగ్రవర్ణాల ప్రభుత్వాలుగా మిగిలిపోతాయి. ఏ కులం వారు తాము అభివృద్ధి చెందలేదని వాపోతున్నారో తెలుసుకుని చేయూతనివ్వాలి. అంతేగాని కులాల మధ్య చిచ్చుపెట్టే రిజర్వేషన్ల రాజకీయాలతో రాజకీయ పదవులకు పాలకులు ఆశపడితే సమాజం సంఘర్షణకులోనై శాంతి భద్రతలు లోపించి అభివృద్ధి కుంటుపడుతుంది. మానవ వనరుల అభివృద్ధి అంటే అన్నికులాల అభివృద్ధి ముఖ్యమే కదా. చదువుకునే స్థితి లేక విద్య ఉపాధి సౌకర్యాలు లేక వారిపిల్లలు ఉపాధి పొందలేక సంఘటిత రంగంలో అభివృద్ధి చెందలేకపోయారు. 1990లో అప్పటి ప్రధాని వీపి సింగ్ మండల్ కమిషన్ సిఫార్సుప్రకారం 27శాతం ఉద్యోగాలు ఇతర వెనుకబడిన కులాల వారికి కల్పించారు. తరువాత విద్యాసంస్థల్లో కూడా వీరికి రిజర్వేషన్ కల్పించడం జరిగింది. దీంతో మొత్తం రిజర్వేషన్లు 49.5 శాతం పెరిగాయి. అంతవరకున్న 22.5 శాతం షెడ్యూల్ కులాలు తెగలవారికి సుప్రీంకోర్టు ఈ నేపథ్యంలో జోక్యం చేసుకుని రిజర్వేషన్లు 50శాతం మించరాదని క్రిమిలేయర్ పాటించాలని సూచించింది. కులం అనేది సామాజిక వర్గం వెనుకబడినది అయితే ఆర్టికల్ 16(4) ప్రకారం వెనుకబడిన కులంగా ప్రభుత్వం గుర్తించాలి. ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వారికి షెడ్యూల్ కులాలు తెగల కన్నావేరేగా గుర్తించి వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించే అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడంలో లెక్కించడం రాజ్యాంగ పరిధిలోనిదే. అవి వెనుకబడి ఉంటే అభివృద్ధి పదంలోనడిపించాలి. అందుకే కులాల సెంచెస్ లేదా జనాభా లెక్కలవారి విద్యాఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలను పరిశీలన ఎప్పటికప్పుడు చేయాలి. 50 శాతం రిజర్వేషన్లకు పరిమితం కావాలా ఎక్కువ శాతం జనాభా పేదరికంలో ఉంటే 50శాతంరిజర్వేషన్లుపెంచాలి కదా? కొత్త జనాభా లెక్కలు ప్రభుత్వాలు ఎప్పుడు బయటపెడతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు. 2016 గ్రామీణాభివృద్ధిపార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ జనాభా లెక్కలు ఎటువంటి తప్పులు లేవని తేల్చింది. 2011లో సామాజిక ఆర్థికకులాల లెక్కలలో 46 లక్షల కులాల పేర్లున్నాయి. ఒక్కొకులానికి ఎన్ని ఉపకులాలు ఉన్నా ఇన్ని కులాలు ఎలా ఏర్పడ్డాయి. ఈ కులాల గణన వారి ఆర్థిక స్థితిగతులు లెక్కించకపోతే మన పాలకులు ప్రజలకు ఎలా అభివృద్ధిలో మమేకం చేయగలరు? అసలు సమస్యఒక్కో కులంఅనేక ఉపకులాలుగా ఉండడం. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేం. కులాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, ఉపాధి అవకాశాలు ఎలాపేదలకు చేరుతాయి? ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుగా పేదలెవరో ఏయేకులాలవారు విద్య, ఉపాధి అవకాశాలలో వెనుకబడి ఉన్నారో తెలుసుకునేందుకు కులగణన చేపట్టి తద్వారా సమసమాజాన్ని నిర్మించుకోవాలి. ●

# గాజా ఆక్రమణ ఆగేనా! ముప్పు తప్పేనా?

వి.వి రమణ

బాంబుల తూటాల వర్షం మొదలవడంతో ఇజ్రాయెల్ ప్రజలు ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే చాలా మంది చనిపోయారు. సుమారు 200 మంది హమాస్‌కు బందీలుగా మారారు. ఎంతో కట్టుదిట్టంతో తయారైన సెక్యూరిటీ వాల్‌ను సైతం హమాస్ మిలిటెంట్లు అవలీలగా దాటుకొని ఇజ్రాయెల్లో ప్రవేశించగలిగారంటే ఈసారి ఎన్నోరకాల శిక్షణతో, మరెన్నో ప్రణాళికలతో వాళ్ల దూకుడు ప్రదర్శించారని అర్థమవుతుంది. హమాస్ మిలిటెంట్లకు ఇజ్రాయెల్ ప్రజలకు ఇవి గతంలో సర్వసాధారణమైనప్పటికీ ఈసారి మాత్రం హమాస్ మిలిటెంట్లు కొత్త ఎత్తుగడలతోనే వచ్చారనే విషయం చూసేవారికి పరిశీలనతో అర్థమవుతుంది. ప్రపంచ దేశాలలో ఇజ్రాయెల్‌కు ఉన్న ఇంటిలిజెన్స్ వ్యవస్థలైన పించత్, మసాద్‌ల గురించి ఎప్పటికప్పుడు ఆదేశం చాలా గొప్పగా చెప్పుకుంటుంది. అంతేకాకుండా ఆర్ట్ థర్మల్ ఇమేజింగ్, మోషన్ సెన్సార్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌లను దాటుకొని హమాస్ మిలిటెంట్లు దాడులకు దిగారంటే ఇజ్రాయెల్‌కు ఉన్న గొప్పవ్యవస్థలపై అంచనాలకు హమాస్ మిలిటెంట్లు పటాపంచలు చేశారని భావించాలా! లేదా మిలిటెంట్లు నిజంగానే చాలా ఫ్రీ ప్లాన్డ్‌గానే ప్రవేశించారని అనుకోవాలా! అర్థంకాక ఆ సమయంలో ప్రపంచ ప్రజానీకం నివ్వెరబోయింది. ఇజ్రాయెల్‌పై దాడి చేయాలనే ఉద్దేశంతో హమాస్ ఎన్నో సంవత్సరాలుగా మోటార్ ప్యారా గ్లైడర్ల శిక్షణ తీసుకుంటున్నప్పటికీ హమాస్ కదలికలను గుర్తించలేకపోయింది ఇజ్రాయెల్ నిఘా సంస్థ. ఒకరకంగా చెప్పాలంటే వీరిది నెగ్లిజెన్సీ అని భావించాలి. పారా గ్లైడర్‌లా సహాయంతో ఇజ్రాయెల్ పౌరులను హమాస్ ఎత్తుకెళ్లి వారిని అడ్డుపెట్టుకొని ఇజ్రాయెల్ నుండి వారికి తోచినట్లుగా లాభపడాలని భావించారని 20134లోనే ఇజ్రాయెల్ సైనిక వెబ్‌సైట్‌లో కథనం ప్రచురితమైంది. ఈ మిలిటెంట్లను గతంలో విదేశాలలో శిక్షణ ఇప్పించి తదనంతరం గాజాలోనే శిక్షణ ఇప్పించినట్లు ఎన్నో కథనాలు నేడు చూస్తున్నాం. గతంలో చిన్న, చిన్న దాడులు జరుగుతున్నప్పటికీ వాటికి అతీతంగా నేడు పెద్దస్థాయిలోనే దాడి చర్యలకు పాల్పడి ఎంతో ప్రాణనష్టానికి బాధ్యతగా నిలుస్తున్నారు ఈ హమాస్ మిలిటెంట్లు. ఇప్పుడు దానికి ప్రతిఫలంగా ఇజ్రాయిల్ చేసే ప్రతి దాడికి గాజా గజగజ వణకవలసిన పరిస్థితి నెలకొన్నది. ఈదాడి ప్రతిదాడులకు యు.యన్.ఓతోపాటు ప్రపంచ దేశాలు తమదైన శైలిలో తగు సూచనలతో, తగు హెచ్చరికలతో స్పందిస్తున్నాయి. అనూహ్యరీతిలో హమాస్ దాడులకు దిగిన ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ పాలక పార్టీ, ప్రతిపక్ష పార్టీ ఏకతాటిపైకి వచ్చిఅత్యవసర ఐక్యత సర్కారుగా ఏర్పడి తమ బలాన్ని తెలియచేస్తున్నాయి. ఇంకా గాజాను పరిశీలించినట్లయితే ఇది కేవలం అతిచిన్న ప్రాంతం మాత్రమే. దీని విస్తీర్ణాన్ని భారత్‌లోని మణిపూర్‌తో పోల్చుకోవచ్చును. ఇజ్రాయిల్, ఈజిప్టు, మధ్య



ధరా సముద్రం మధ్యన ఉండే కేవలం 41 కిలోమీటర్ల పొడవు 10 కిలోమీటర్ల వెడల్పు భూభాగం ఇది. జనాభా 23 లక్షలు, జనసాంద్రత చాలా ఎక్కువ. అంతర్జాతీయ స్పందన ఒప్పందాన్ని అనుసరించి ఇజ్రాయిల్ గాజాలో ఆహార పదార్థాలను, నిత్యవసర సరుకులను సరఫరాకు అనుమతిస్తుంది. ఇప్పుడు దాడి, ప్రతిదాడుల వలన గాజాకు కరెంటు, వాటర్ నిత్యవసరాలు లాంటి వాటిని బంద్ చేయడం మూలంగా గాజా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. 2007లో గాజాను హస్తగతం చేసుకున్న హమాస్ అప్పటి నుండి ఎన్నోసార్లు ఇజ్రాయిల్‌పై దాడిచేసింది. ఇది మొదటగా రాజకీయ పార్టీగా ఏర్పడి, తదనంతరం సాయుధ సంస్థగా మారింది. దీని దుశ్చర్యను పరిగణనలోకి తీసుకొని ఇజ్రాయిల్, అమెరికా, యూరోపియన్ యూనియన్ లాంటి దేశాలు హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి. ఉగ్రవాద సంస్థ అయిన ఈ హమాస్‌కు చెందిన యాహ్యాసిన్‌వార్‌లను కీలక వ్యక్తిగా ఇజ్రాయిల్ భావిస్తుంది. ఇతను ఇతని అనుచరులు అత్యంత క్రూరులుగా ప్రస్తుత ఈ దుశ్చర్యకు వీరే బాధ్యులుగా ఐ.డి.ఎఫ్ ఆరోపిస్తుంది. గాజాపై ఇజ్రాయెల్ దాడికొనసాగుతున్న ఈ తరుణంలో లెబనాన్, సిరియాల నుండి హెజ్బుల్లా మిలిటెంట్లు హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయిల్‌పై దాడిచేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రతిసారి మాదిరిగా కాకుండా ఈసారి ఇజ్రాయిల్ పూర్తిస్థాయిలో గాజాను హస్తగతం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ఉన్నది. ఈ తరుణంలో గాజాపై భూతల దాడులు చేసి హమాస్‌ను పూర్తిస్తాయిలో ఏరిపారేయాలనే ఉద్దేశంలో ఉత్తర గాజాలోఉన్న ప్రజలు ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలనే హెచ్చరికలను ఇజ్రాయిల్ చేయడం జరిగింది. 11 లక్షల జనాభా ఉన్న ఉత్తర గాజా ప్రజలు ఆ ప్రాంతం వీడి దక్షిణ గాజా ప్రాంతంవైపు తమ ప్రయాణం సాగిస్తున్నారు. ఉత్తరగాజా ప్రజలు ఆ ప్రాంతంవదిలి వెళ్లకుండా హమాస్ చేస్తున్న ప్రయత్నాలను పరిశీలిస్తే ఇజ్రాయిల్ దాడులనుండి తమని తాము రక్షించుకోవడానికి గాజా ప్రజలను కవచాలుగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశం ఉన్నట్లుగా హమాస్ కనబడుతుంది. ఇజ్రాయిల్ ప్రతి దాడిలో విలవిల్లాడుతున్న గాజాలోని పాలస్తీనా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందికర విషయాలను దృష్టిలో ఉంచుకొని ఐరాస ప్రతిస్పందించడంతోపాటుగా, పశ్చిమ ఆసియా ప్రాంతంలోని అరబ్ కంట్రీస్ అన్ని ఏకమయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్‌కు సైతం మద్దతునిచ్చే దేశాలసంఖ్య పెరుగుతూనే ఉంది. అమెరికా, ఇంగ్లాండ్, యూరోపియన్ కంట్రీస్, భారత్‌లు ఉగ్రవాద చర్యలను ఖండిస్తూనే ఉన్నాయి. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇజ్రాయిల్ పర్యటన చేసి ఆ దేశానికి మద్దతు ఇస్తూనే గాజా ఆక్రమణ అంత మంచిదికాదనే హితవును బెంజమిన్ నేతనాహ్యుకు చెప్పినట్లు తెలుస్తుంది. బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ సైతం ఇజ్రాయిల్ పర్యటన చేసి ఆ దేశానికి సంఘీభావం తెలియచేశారు. హమాస్‌పై దాడిచేస్తున్న ఇజ్రాయెల్‌కు చాలా దేశాలు మద్దతు ప్రకటించినప్పటికీ గాజాను ఆక్రమించేందుకు భూతల దాడులకు సిద్ధపడుతున్నందున తర్వాత జరిగే పరిణామాలు మన చేతిలో ఉండకపోవచ్చు అని ఇజ్రాయెల్‌కు మంచి సూచనలను పలు దేశాలు చేస్తున్నట్లు ప్రస్తుతం పరిశీలనలో భాగంగా కనబడుతుంది. ఇజ్రాయిల్‌కు దాని వ్యతిరేక దేశాలను ఎదురించే శక్తి ఉన్నప్పటికీ తన దేశం ఆశయం కోసం ప్రపంచ దేశాల ప్రజల ముప్పుకు కారణం కాబోదనే జరుగుతున్న పరిణామాలను పరిశీలన ద్వారా గమనించి విశ్వసించవచ్చు. ●

## చైనా సరిహద్దుల్లోని తవాంగ్‌లో పర్యటించిన రాజ్‌నాథ్

### బిఎస్ఎఫ్ జవాన్ల మధ్య దసరా వేడుకలు



**తవాంగ్, అక్టోబర్ 24:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌అరుణాచల్‌ప్రదేశ్ పర్యటనలో భాగంగా మంగళవారం భారత్, చైనా సరిహద్దుల్లోని తవాంగ్ జిల్లా బుమ్ లా పాస్ ప్రాంతాన్ని సందర్శించారు. బుమ్ లా పాస్ అతిదీవ్రైన ఉన్న చైనా పిఎల్ఏ పోస్టులను పరిశీలించారు. సరిహద్దు భద్రతా జవాన్లను కలుసుకుని వారితో దసరా వేడుకల్లో పాలుపంచుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా అసోం, అరుణాచల్‌లో రాజ్‌నాథ్ తన పర్యటను ప్రారంభించారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే ఆయన వెంట ఉన్నారు. బుమ్‌లా పాస్‌ను భారత్, చైనాసరిహద్దు విషయంలో అత్యంత సున్నితమైన వ్యూహాత్మకప్రాంతంగా భావిస్తుంటారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లాను, చైనాలోని సోనా కంట్రీని అనుసంధానించే మార్గం ఇది. ఎల్ఏసీకి అత్యంత సమీపాన ఉన్న ఈ ప్రాంతం ఉండని, చైనా,భారత్ మధ్య కొన్ని ఫ్రిక్షన్ పాయింట్ల విషయంలో ఉద్రిక్తతలు ఉన్న నేపథ్యంలో రాజ్‌నాథ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. బుమ్‌లా పాస్‌లో నిరంతర పహరాఉన్న భద్రతా జవాన్లను రాజ్‌నాథ్‌కలుసుకుని వారిని ఉత్సాహ పరిచారు. వారి ధైర్యసాహసాలను ప్రశంసించారు. తవాంగ్ వార్ మెమోరియల్‌ను సందర్శించిన 1962లో చైనా యుద్ధంలో అమరుడైన సుబేదార్‌జోగిందర్‌సింగ్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఆయుధ పూజలో పాల్గొన్నారు. జవాన్లను ఉద్దేశించి మాట్లాడుతూ, మరోసారి జవాన్లతో కలిసి పండుగ వేడుకలోను పాల్గొనడం సంతోషంగా ఉందని, దేశాన్ని కాపాడే బాధ్యతను తమ భుజస్కంధాలపై వేసుకున్న జవాన్లే నిజమైన హీరోలని ప్రశంసించారు. నాలుగేళ్ల క్రితం కూడా ఇక్కడకు వచ్చిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. వీరజవాన్లను చూసి దేశం గర్విస్తోందన్నారు. దేశ సరిహద్దులు జవాన్ల సురక్షితంగా ఉండడం వల్ల భారతదేశ ప్రతిష్ఠ శీఘ్రగతిన పెరుగుతోందని, అభివృద్ధి చెందిన దేశాలన్నీ గత 8,9 యేళ్లుగా ఈ వాస్తవాన్ని అంగీకరిస్తున్నాయనిచెప్పారు.

## అమెరికాలో దట్టంగా పొగమంచు 150 కార్లు ఢీకొని ఏడుగురు మృతి



**లూసియానా,అక్టోబరు 24 :** అమెరికాలోని లూసియానోలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు150కి పైగా వాహనాలు ఢీకొనడంతో ఏడుగురు చనిపోయారు. ఆమెరికాలోని లూసియానా రాష్ట్రంలో సోమవారం పొగమంచు కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈఘటనలో ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం ఇంటర్‌స్టేట్-55 రహదారిపై జరిగింది. దాదాపు 158పైగా వాహనాలు పరస్పరం వేగంగా ఢీకొన్నాయి. అనంతరం మంటలు చేల రేగాయి. న్యూ ఓర్లానో సమీపంలోని పాంట్ చార్ట్రెయిన్ సమీపంలో ఘటనా స్థలంలో కార్లు, భారీ వాహనాలు కుప్పలు తెప్పలుగా పడిఉన్నాయి. దాదాపు30 నిమిషాల పాటు వామనాలు ఢీకొనడం కొనసాగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఒక కారు ఏకంగా వంతెనపై నుంచి నీటిలో పడినట్లు చెబుతున్నారు. కాకపోతే డ్రైవర్ సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది.

## బంగ్లాదేశ్‌లో రెండు రైళ్లు ఢీ.. 20 మంది మృతి

**ఢాకా, అక్టోబరు 24:** బంగ్లాదేశ్‌లో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు రైళ్ల ఢీకొన్న ఘటనలో 20 మంది మృతి చెందారు. 100 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు 80 కిలోమీటర్ల దూరంలోని భైరబ్ అనే ప్రాంతంలో చోటు చేసుకుంది. కిషోర్ గంజ్ రైల్వేస్టేషన్ దగ్గర గూడ్స్ రైలును ఎక్స్‌ప్రెస్ రైలు వేగంగా ఢీకొనడంతో నాలుగు బోగీలు పట్టాలు తప్పాయి. ఢాకా వెళుతున్న గోధూళి ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును బలంగా ఢీకొన్నట్లు స్థానిక రైల్వే అధికారులు తెలిపారు. అయితే ఇంతకీ ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదని అధికారులు చెబుతున్నారు. కాగా ప్రమాద తీవ్రత అధికంగా ఉందని, మృతుల సంఖ్య మరింతగా పెరగ వచ్చని అధికారులు అంటున్నారు. ప్రమాదంలో కొన్ని బోగీలు నుజ్జునుజ్జు అయ్యాయని, వాటిలో ప్రయాణికులు చిక్కుకుపోయారని, ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు అధికారులు. ఈ ఘటన నేపథ్యంలో బంగ్లాదేశ్ వ్యాప్తంగా పలు రైలు సర్వీ సులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

గాయపడిన 100 మందిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలి పారు. ప్రమాద స్థలానికి అత్యవసర సర్వీసులు తరలివచ్చాయని, స్థానికుల సహకారంతో సహాయ చర్యలు కొన సాగు తున్నట్లు బంగ్లాదేశ్ రైల్వే అధికారులు తెలిపారు. కాగా విచారణ అనంతరం ప్రమాదానికి దారి తీసిన కారణాలను వెల్లడించగలమన్నారు.

## రష్యాకు ఒక చట్టం, ఇజ్రాయెల్‌కు ఇంకో చట్టమా? కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్, అక్టోబర్ 24: ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం భీకరరూపం దాల్చడంపై జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా స్పందించారు. రష్యాకు ఒక చట్టం, ఇజ్రాయెల్‌కు ఒక చట్టమా అని ప్రశ్నించారు. గాజాపై బాంబుల వర్షం కురిపిస్తుండటం వల్ల వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం మొదలైన మొదటరోజు నుంచి గాజాలో జరుగుతున్న దాన్ని వ్యతిరేకిస్తున్నాం. గాజాపై బాంబుల వర్షం కురి పిస్తుండటం వల్ల అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రష్యా, ఇజ్రాయెల్ విషయంలో భిన్నమైన చట్టాలున్నాయని ప్రపంచం చాటుకుంటోందన్నారు.

# ఆత్మరక్షణ హక్కు ఇజ్రాయెల్‌కూ ఉంది

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై మారిన చైనా స్వరం!

**బీజింగ్, అక్టోబరు 24:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించడానికి ఇప్పటి వరకు సంశయిస్తూ వచ్చిన చైనా తాజాగా స్వరం మార్చింది. చైనా విదేశాంగ మంత్రి అమెరికా పర్యటనకు ముందు ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం విషయంలో చైనా అనుసరిస్తున్న వైఖరిపై సర్వత్రా తీవ్ర విమర్శలు వస్తున్న వేళ డ్రాగన్ దేశం పైవిధంగా స్వరం మార్చింది. ఆ మేరకే బీజింగ్ నుంచి కీలక వ్యాఖ్యలుర వెలువడ్డాయి. ప్రతి దేశానికి ఆత్మరక్షణ హక్కు ఉంటుందని చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ వ్యాఖ్యానించారు. అయితే, అంతర్జాతీయ మానవతా చట్టాలకు అనుగుణంగా, సామాన్య పౌరులకు రక్షణ కల్పించే విధంగా చర్యలు ఉండాలని సూచించారు. యుద్ధనం ప్రారంభమైన తర్వాత తొలిసారి ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రితో ఫోన్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. త్వరలో వాంగ్ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు రావడం గమనార్హం. హమాస్‌పై చర్యలు తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందంటూ చైనా పరోక్షంగానైనా అంగీకరించడం ఇదే తొలిసారి. గత వారం అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణకు పిలుపున్చిన విషయం విదితమే. అదే సమయంలో ఈజిప్ట్ సహా ఇతర అరబ్ దేశాలతో కలిసి పాలస్తీనా సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారం కోసం సమన్వయం చేస్తామని వ్యాఖ్యానించారు. కానీ, ఈ సమయంలో ఎక్కడా హమాస్ దాడిపై ఖండన, ఇజ్రాయెల్‌క మద్దతును ప్రస్తావించలేదు. ఈ విషయంలో ఇప్పటివరకు అస్పష్ట వైఖరిని అనుసరించిన డ్రాగన్ తాజాగా స్వరం మార్చడం గమనార్హం. ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు రోజురోజుకీ మరింత తీవ్రమవుతుండటంపై వాంగ్ యీ తాజాగా విచారం వ్యక్తం చేశారు. పెద్దఎత్తున సామాన్య ప్రజల మరణాలకు దారితీస్తుండడం తమకు ఆందోళన కలిగిస్తోందన్నారు. సామాన్యులకు హాని కలిగించే అన్ని చర్యలను తక్షణమే ఆపేయాలని కోరారు. ఈ విషయంలో చైనాకు ఎలాంటి స్వార్థ ఆలోచనలు లేవని వివరణ ఇచ్చారు. ఇరుపక్షాల మధ్య ఘర్షణలు వీలైనంత త్వరగా సమసిపోవాలని ఆయన ఆకాక్షించారు. తద్వారా అన్ని దేశాల ఆందోళనలకు ఓ మార్గం లభిస్తుందని తెలిపారు. వాంగ్ యీ ఈ నెల 26 నుంచి 28 మధ్య అమెరికాలో పర్యటించనున్నారు. అగ్రరాజ్య విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్‌తోన సమావేశం కానున్నారు. ఈ తరుణంలో చైనా నుంచి ఇలాంటి సానుకూల వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకున్నది.



### యుద్ధానికి విరామం ఇస్తే హమాస్‌కే ప్రయోజనం: అమెరికా హెచ్చరిక

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి విరామం ఇవ్వాలని యురోపియన్ యూనియన్ ఇచ్చిన పిలుపును అమెరికా వ్యతిరేకించింది. దీని వల్ల హమాస్‌కే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కొనసాగుతోన్న భీకర యుద్ధంలో గాజా రక్తసిక్తమవుతోంది. ఇరుపక్షాల దాడుల్లో అమాయక ప్రజలు బలి అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే గాజాలో దాడులు ఆపేయాలని, యుద్ధానికి విరామం ఇవ్వాలని యురోపియన్ యూని యన్ (ఇయు) పిలుపు నిచ్చింది. అయితే.. ఇజ్రాయెల్‌కు అండగా ఉన్న అమెరికా మాత్రం ఇయు పిలుపును వ్యతిరేకించింది. యుద్ధానికి విరామం ఇవ్వడం వల్ల హమాస్‌కే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై అమెరికా ప్రభుత్వ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మీడియాలోతో మాట్లాడారు.' యుద్ధాన్ని ఆపడం వల్ల హమాస్‌కి విరామం లభిస్తుంది. బలం పుంజుకుని తిరిగి ఇజ్రాయెల్‌పై దాడి చేసేందుకు అవకాశం లభిస్తుంది. దారుణమైన ఉగ్రదాడుల్ని ఎదుర్కొంటోన్న ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపలేని పరిస్థితిలో ఉంది. దీన్ని అందరూ అర్థం చేసుకోవాలి' అని అన్నారు. గాజాలో అమెరికా మానవతా సాయం కొనసాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఇయు ఫారెన్ పాలసీ చీఫ్ జోసెప్ బొరెల్ ఇజ్రాయెల్-హమాస్‌లు యుద్ధానికి విరామం పలకాలని సూచించారు. దీనివల్ల గాజా ప్రజలకు మానవతా సాయం అందుతుందని, శరణార్థులకు ఆశ్రయం కల్పించే అవకాశం ఉంటుందని చెప్పారు.



### బందీలను వదిలేస్తే ఆలోచిస్తాం : జో బైడెన్

ఇజ్రాయెల్ దాడుల్ని ఆపేస్తే.. బందీలుగా ఉన్న ఇజ్రాయెలీలను హమాస్ సంస్థ విడిచిపెట్టే ఒప్పందం గురించి సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఒప్పందానికి మద్దతిస్తారు? అన్న మీడియా ప్రశ్నకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సమాధానమిచ్చారు. బందీలైన ఇజ్రాయెల్ ప్రజల్ని హమాస్ విడిచిపెట్టిన తర్వాతే ఈ ఒప్పందంపై ఆలోచిస్తామని స్పష్టం చేశారు.

### గాజాపై ఇజ్రాయెల్ చర్యలు ఆ దేశానికే బెడిసి కొట్టొచ్చు

హమాస్ యుద్ధంపై ఇజ్రాయెల్ తీసుకుంటున్న కొన్ని చర్యలు. ఆదేశానికే ఎదురు తగిలే అవకాశం ఉందని బరాక్ ఒబామా హెచ్చరించారు.హమాస్ ఉగ్ర నెట్‌వర్క్ లక్ష్యంగా గాజాలో సాగిస్తోన్న పోరులో భాగంగా ఇజ్రాయెల్ తీసుకుంటున్న కొన్ని చర్యలు.. చివరకు ఆ దేశానికే బెడసి కొట్టే అవకాశం ఉందని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హెచ్చరించారు. గాజాను దిగ్భంధించి ఆహారం నీటి సరఫరా నిలిపివేత వంటి ఆంక్షలు.. ఇజ్రాయెల్ విషయంలో పాలస్తీనీయుల ఆగ్రహాన్ని మరింత పెంచవచ్చున్నారు. పైగా ఇజ్రాయెల్‌కు అంతర్జాతీయ మద్దతునూ బ చెప్పారు. ఒకవైపు హమాస్ దాడులను ఖండిస్తూనే .. మరోవైపు యుద్ధంలో ప్రాణ నష్టాన్ని పట్టించుకోని ఇజ్రాయెల్ సైనిక వ్యూహాలు చివరికి వారికే ఎదురుతగిలే ప్రమాదం ఉందని ఒబామా హెచ్చరించారు. గాజాకు ఆహారం, నీరు విద్యుత్‌ను నిలిపేయాలని ఇజ్రాయెల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం .. మానవతా సంక్షోభాన్ని దిగజార్చడమే కాకుండా, పాలస్తీయుల ఆగ్రహాన్ని మరింత ఎగదొస్తుంది.


## శ్రీలంకకు ఇక వీసా అక్కర్లేదు, భారత టూరిస్టులకు ఫ్రీ ఎంట్రీ



**కొలంబో, అక్టోబరు 24:** పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీలంక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా ఏడు దేశాల టురిస్టులకు వీసా లేకుండానే పర్యాటక ప్రదేశాల సందర్శనకు అనుమతివ్వాలని నిర్ణయించింది. చైనా, రష్యా, మలేషియా, జపాన్, ఇండోనేషియా, థాయ్‌లాండ్ దేశాలూ ఇందులో ఉన్నాయి. పైలట్ ప్రాజెక్టుగా దీన్ని చేపట్టనుంది. ఈ మేరకు శ్రీలంక కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి అలీ సబ్రీ వెల్లడించారు. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ వచ్చే యేడాది మార్చి 31 వరకు అమల్లో ఉంటుందన్నారు. ద్వీపదేశమైన శ్రీలంకకు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. విదేశీ మారకం దీని ద్వారానే సమకూరు తోంది. కొవిడ్- 19కు తోడు ఆ దేశంలో నెలకొన్ని రాజకీయ, ఆర్థిక సంక్షోభం మూలంగా పర్యాటకుల రాక తగ్గింది. ఈ నేపథ్యంలో పర్యాటక రంగానికి ఊపిరి పోయాలని ఆ దేశం నిర్ణయించింది. 2023 సంవత్సరానికి గాను 20 లక్షల మందిని ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా వీసా ఫ్రీ నిర్ణయం తీసుకుంది. గత కేబినెట్‌లోనే ఈ అంశం చర్చకు వచ్చింది.తొలుత 5 దేశాలకు వీసా ఫ్రీ ట్రావెల్‌కు అనుమతివ్వాలని భావించారు. తాజాగా 7కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

## డెల్టాకార్ప్ టాక్స్ నోటీసులపై హైకోర్టు ఉపశమనం

**ముంబై, అక్టోబరు 24:** గేమింగ్, క్యాసినో వంటి వ్యాపారాలపై ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఈ క్రమం లో జీఎస్‌టి పన్ను రేట్లను కూడా భారీగా పెంచింది. ప్రస్తుతం ఈ రంగంలోని చాలా కంపెనీలు భారీ పన్ను నోటీసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. క్యాసినో వ్యాపారంలో ఉన్న డెల్టాకార్ప్ సంస్థకు జారీచేసిన రూ.16,195 కోట్ల జీఎస్‌టి నోటీసుపై ఎలాంటి తుది ఉత్తర్వులు జారీ చేయకుండా పన్ను అధికారులను ముంబై హైకోర్టు గోవా బెంచ్, హైదరాబాద్‌లోని జీఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ జనరల్ ను ఆదేశించి ది. కోర్టు ఇచ్చి న మధ్యంతర ఉపశమనంతో డెల్టా కార్ప్ లిమిటెడ్ షేర్ హోల్డర్లు పెదనద ఊరటను అందుకున్నారు. గత నెలలో డెల్టాకార్ప్‌తో పాటు అనుబంధ సంస్థలకు దాదాపు రూ.23వేల కోట్ల మేర పన్ను చెల్లింపుకు సంబంధించిన నోటీసులు అందాయి. ఇది కంపెనీ స్టాక్ హోల్డర్లలో పెద్ద సునామీని సృష్టించింది. ముందుస్తు అనుమతి లేకుండా రూ.16,195 కోట్ల పన్ను నోటీసుపై తుది ఉత్తర్వులు జారీచేయరాదని ముంబై హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీనికి ముందు సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేర్ ధర రూ.130 వద్ద ముగిసింది. అక్టోబరు 23, 2023 కంపెనీ, దాని అనుబంధ సంస్థలు దాఖ లు చేసిన రిట్ పిటిషన్లను గోవాలోని గౌరవనీయమైన బాంబే హైకోర్టు పరిగణించింద ని కంపెనీ తన స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. షోకాజ్ నోటీసుపై డిసెంబర్ 15, 2023లోగా సమాధానం ఇవ్వాలని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదించారు. ఈక్రమం లో కోర్టు కేసును ఫిబ్రవరి 5, 2024న విచారించనుంది. ఇటీవల సిక్కిం హైకోర్టు డెల్టా కార్ప్‌కు రూ.628 కోట్ల జీఎస్‌టి షోకాజ్ నోటీసు విషయంలో తదుపరి చర్యలు తీసుకోవ ద్దని డిజిజిఐని ఆదేశించిన విషయం విదితమే.



## వేదాంతకు తిరిగొచ్చిన అజయ్ గోయల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** ప్రముఖ ఆర్థిక నిపుణులు అజయ్ మైనింగ్ దిగ్గజం వేదాంత లో తిరిగి చేర నున్నారు. చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించ నున్నారు. కంపెనీ పునర్ వ్యవస్థీకరణ ప్రణాళిక కీలక దశలో ఉన్న తరుణంలో ఆయన పునరాగమనం చేయడం విశేషం. అక్టోబరు 30 నుంచి ఆయన విధుల్లో చేరనున్నట్లు కంపెనీ ప్రకటించింది. గోయల్ ఈ యేడాది ఏప్రిల్‌లోనే కంపెనీని వీడి ఎడ్యుటెక్ కంపెనీ బైజూస్‌లో చేరారు. దేశంలోనే ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, కంపెనీ సెక్రటరీగా పేరుగాంచిన అజయ్ గోయల్ అంతర్జాతీయ స్థాయి కంపెనీల్లో పనిచేశారు. జనరల్ ఎలక్ట్రిక్, నెస్లే, కోకా కోలా సహా మరికొన్ని కంపెనీల్లో కీలక హోదాల్లో విధులు నిర్వర్తించారు. 2021 అక్టోబరు 23 నుంచి 2023 ఏప్రిల్ 9 వరకు వేదాంత సిఎఫ్ఒగా పనిచేశారు. తాజాగా మళ్లీ అదే హోదాలో చేరనున్నారు. వేదాంతను ఆరు నవెవాదిత కంపెనీలుగా విభజించనున్నట్లు గత నెలలో ప్రకటించిన విషయం విదితమే. కంపెనీ పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీయడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. లోహా, విద్యుత్తు, అల్యూమినియం,ఆయిల్ అండ్ గ్యాస్ వ్యాపారాలను విభజించి ప్రత్యేక నమోదిత సంస్థలుగా లిస్ట్ చేయనున్నారు. వేదాంతను వీడిబైజూస్‌లో సిఎఫ్ఒగా చేరిన గోయల్ కేవలం ఆరు నెలలు మాత్రమే అక్కడ పనిచేశారు. బైజూస్ ఇంకా సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించాల్సి ఉంది. మరోవైపు రుణాల చెల్లింపులో కంపెనీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటోంది.



## మరింత అప్పుల్లో ఫ్లిప్‌కార్ట్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇటీవల తన 10వ ఎడిషన్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌ను విజయవంతంగా నిర్వహించి, పెద్దఎత్తున వ్యాపారం జరిపిందిప పండుగ సీజన్‌కావడంతో మిలియన్ల కొద్దీ ఉత్పత్తులను విక్రయించి భారీగా సొమ్ము చేసుకుంది. అయితే ఇదంతా కేవలం నాణానికి ఒకవైపు మాత్రం కావడం విశేషం. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ రిలీజ్ చేసిన ఫైనాన్షియల్ డేటా ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏకీకృత నష్టం 4,890 కోట్లకు విస్తరించింది. 2022లో వాల్‌మార్ట్ గ్రూపుకు చెందిన ఈ ఇ-కామర్స్ సంస్థ 3,371 కోట్ల ఏకీకృత నష్టాన్ని నమోదు చేసింది. స్వతంత్ర ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ నికర నష్టం 4,839.3 కోట్లకు విస్తరించినట్లు నివేదిక పేర్కొంది. మార్చి 31, 2023నాటికి నికర నష్టం 48,393 మిలియన్లు. అంతకుముందు యేడాది మార్చి 31, 2022 నాటికి ఇది 33,624 మిలియన్లుగా ఉంది.ప్రస్తుతం నికరనష్టంలో 44శాతం పెరుగుదల కనిపించింది' అని ఫ్లిప్‌కార్ట్ ఆర్థిక నివేదిక తెలిపింది. నివేదిత ఆర్థిక సంవత్సరంలో ఇతర వనరుల ద్వారా వచ్చే ఆదాయంతో సహా కంపెనీ ఏకీకృత నికర ఆదాయం 9.4శాతం పెరిగింది. అంటే 2022 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 51,176 కోట్ల నుంచి 2023 నాటికి 56,012.78 కోట్లకు చేరుకుంది.



## భారత్ ఎసిల విద్యుత్ వినియోగం ఆఫ్రికా కంటే ఎక్కువే: ఐఇఎ

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** భారత్‌లో ఇళ్లలో ఉపయోగిస్తున్న ఎయిర్ కండిషన్ల (ఎసి)కు అవసరమయ్యే విద్యుత్ వినియోగం 2050 నాటికి తిమ్మిదింతలు పెరుగుతుందని 'ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఇఎ)' అంచనా వేసింది. ప్రస్తుతం ఆఫ్రికా ఖండం మొత్తంలో ఉపయోగిస్తున్న విద్యుత్ వినియోగానికి ఇది సమానమని పేర్కొంది. వచ్చే మూడు దశాబ్దాల్లో భారత్‌లో ఏ దేశంలో లేనంత స్థాయిలో విద్యుత్‌కు గిరాకీ పెరగనుందని తెలిపింది. 2022లో 42 ఎక్సాజౌల్స్‌గా ఉన్న విద్యుత్ వినియోగం 2023 నాటికి 53.7 ఎక్సాజౌల్స్‌కు చేరుతుందని ఐఇఎ అంచనా వేసింది. 2050 నాటికి 73 ఈజేలకు పెరుగుతుందని తెలిపింది. చమురు గిరాకీ కూడా అదే స్థాయిలో పుంజుకుంటుందని చెప్పింది. 2022లో రోజుకు 5.2 మిలియన్ బ్యారెళ్ల చమురు అవసరం కాగా, 2023 నాటికి అది 6.8 మిలియన్ బ్యారెళ్లు, 20256 నాటికి 7.8 మిలియన్ బ్యారెళ్లకు చేరుతుందని పేర్కొంది. గత ఐదు దశాబ్దాల్లో భారత్‌లో 700 సార్లు వడగాలులు వచ్చినట్లు తెలిపింది. ఫలితంగా 17వేల మంది మరణించినట్లు అంచనా వేసింది. భౌగోళిక, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో క్రమంగా ఏసీల వినియోగం భారత్‌లో పెరుగుతోందని పేర్కొంది. ఆదాయాలు పెరగడం కూడా అందుకు ఒక కారణమని తెలిపింది. ప్రతి 100 ఇళ్లల్లో 24 యూనిట్ల ఏసీలు ఉన్నట్లు వెల్లడించింది. 2010 నుంచి ఈ సంఖ్య మూడురెట్లు పెరిగినట్లు పేర్కొంది. భారత్‌లో ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల సాధారణ స్థాయికి దాటుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని పేర్కొంది. 2022తో పోలిస్తే 2023 నాటికి గరిష్ట విద్యుత్ వినియోగం 60శాతం పెరుగుతుందని ఐఇఎ తెలిపింది. దీంట్లో సగానికి పైగా పెరుగుదల ఏసీలు సహా ఇతర కూలింగ్ పరికరాల వల్లేనని పేర్కొంది. పగటి వేళల్లో కూలింగ్ అవసరాలకు సౌరశక్తిని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, రాత్రి వేళల్లో కూడా భారీ ఎత్తున విద్యుత్ అవసరమవుతుందని పేర్కొంది. విద్యుత్ వినియోగాన్ని సమర్థంగా తగ్గించే విధానాలను అవలంబించాల్సి ఉందని సూచించింది. తద్వారా అధిక విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీలపై చేసే ఖర్చును పునరుత్పాదక ఇంధన వనరుల్లోకి మళ్లించేందుకు అవకాశం ఉంటుందని హితవు పలికింది.



తటస్థ కర్బన ఉద్గారాల లక్ష్యం, స్వచ్ఛ వనరులపై దృష్టి వంటి వాటితో భారత్ కొత్త ఇంధన శకంలోకి అడుగు పెట్టబోతోందని ఐఇఎ పేర్కొంది. 2070 నాటికి భారత్ సున్నా కర్బన ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్దేశించుకున్న విషయం విదితమే. స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, సరఫరాను పెంచడం కోసం విధానాలను రూపొందించింది. 2022లో స్వచ్ఛ ఇంధనంలో భారత్ 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొంది. 2030 నాటికి అది రెండింతలు అవుతుందని అంచనా వేసింది.

# వాణిజ్యం

## క్షీణించిన చమురు ధరలు

**ముంబై, అక్టోబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని నియంత్రించేందుకు మిడిల్ ఈస్ట్ దేశాలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో చమురు ధరలు 2శాతానికిపైగా పడిపోయాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.33 అమెరికన్ డాలర్లు లేదా 2.5శాతం తగ్గి బ్యారెల్ ధర 89.83 యుఎస్ డాలర్ల వద్ద నిలిచింది. యుఎస్‌వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ ఫ్యూచర్స్ 2.59 డాలర్లు లేదా 2.9శాతం తగ్గి బ్యారెల్ 85.49 యుఎస్ డాలర్లకు చేరింది. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వల్ల చమురు సరఫరాపై తక్షణమే ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రాంతీయంగా తరచూ అనేక అనిశ్చితులు ఎదుర్కొనే ఇజ్రాయెల్, రోజుకి మూడు లక్షల బ్యారెల్ సామర్థ్యం ఉన్న రెండు చమురు శుద్ధి కేంద్రా లను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యం లో చమురు ఉత్పత్తి, శుద్ధి, సరఫరాపై తక్షణం ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చునని అంచనా. అయితే ఉద్రిక్తతలు మరింత ముదిరి, సంక్షోభం సుదీర్ఘంగా కొనసాగితే మాత్రం ముప్పు తప్పదని నిపుణులు అంటున్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని నియం త్రించేందుకు మిడిల్‌ఈస్ట్ దేశా లు చేస్తున్న ప్రయత్నం ఫలిస్తే మాత్రం క్రూడాయిల్ ధర మరింత తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఫ్రాన్స్ నెదర్లాండ్స్ ప్రతి నిధులు ఈ వారం ఇజ్రాయెల్‌ను సందర్శించను న్నారు. ఇదిలా ఉండగా, పరిస్థితులను బట్టి చమురు ఉత్పత్తిని సర్దుబాటు చేస్తామని ప్రధాన చమురు




ఉత్పత్తి దేశాలైన బహ్రైన్, ఇరాన్, ఒమన్, యుఎఇ, సౌదీ అరేబియా హామీ ఇచ్చా యి. దాని వల్ల ప్రపంచ ఆయిల్ మార్కెట్‌లో చమురుధరలు స్థిరంగా ఉండవచ్చనే వానదలు ఉన్నాయి.

## 35వేల డాలర్ల మార్క్‌కు బిట్‌కాయిన్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 24:** బిట్‌కాయిన్ సహా ఇతర క్రిప్టోకరెన్సీల్లో భారీ ర్యాలీ కనిపించింది. బిట్‌కాయిన్ ఓ దశలో 35వేల డాలర్ల మార్క్‌ను దాటింది. 2022 మే తర్వాత ఈ స్థాయిని అందుకోవడం ఇదే తొలిసారి. ఆదివారం నుంచి క్రమంగా పుంజుకుంటూ వచ్చిన బిట్‌కాయిన్ ఇప్పటి వరకు దాదాపు 12శాతం పెరిగింది. 34 వేల డాలర్ల కీలక మైలురాయిని అందుకున్న రెండు గంటల్లోనే 35వేల మార్క్‌నూ దాటేయడం విశేషం. బిట్ కాయిన్ ఎక్చేంజ్ ట్రేడెడ్ ఫండ్‌కు అమెరికా నియంత్రణా సంస్థలు ఆమోదం తెలిపే అవకాశం ఉందనే అంచనాలే తాజా క్రిప్టో ర్యాలీకి కారణం. యుఎస్‌కు చెందిన బ్లాక్‌రాక్ అనే సంస్థ బిట్‌కాయిన్ ఇటిఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంది. దీనికి అనుమతి లభించడం ఖాయమని ప్రముఖ విశ్లేషకుడు స్కాట్ జాన్సన్ ఎక్స్ వేదికగా సంకేతాలిచ్చారు. అందుకు కావాల్సిన లైసెన్స్ లభించనట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. త్వరలోనే బిట్‌కాయిన్ ఆధారిత ఇటిఎఫ్‌ను ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. దీంతో బిట్‌కాయిన్ సహా ఇథేరియం వంటి ఇతర క్రిప్టోకరెన్సీలన్నీ ర్యాలీ అయ్యాయి. గత 24 గంటల్లో బిట్‌కాయిన్ 12.46 శాతం పెరిగి 34,344 డాలర్లకు చేరింది. మరోవైపు ఇథేరియం 9శాతం, ఎక్స్‌ఆర్‌పి 4శాతం, సోలానా 7శాతం పెరిగాయి. క్రిప్టోలో నేరుగా ట్రేడ్ చేయడానికి వెనుకాడేవారికి ఇటిఎఫ్ ఓ మంచి మార్గమని నిపుణులు సూచించారు.





పట్నం మాణిక్యంతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# సంగారెడ్డి నియోజకవర్గంపై గులాబీ జెండాను ఎగరేస్తాం

## ● వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హత్నూర, అక్టోబరు 24, ప్రభాతవార్త:** రాబోయే శాసన సభ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంపై గులాబీ జెండాను ఎగవురవేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం నివాసానికి వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలపిట్ట లాంటి వారని అన్నారు. రాదనుకున్న తెలంగాణను తెచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలోనే సుభిక్షంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులు ఒకవైపు, తెలంగాణ ద్రోహులు మరోవైపు జరుపుతున్న పోరాటంలో ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయడానికి ముందుకు రాకుండా పారిపోయిన రేవంత్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డిలకు తెలంగాణను పాలించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రశ్నలు అడిగినప్పుడు వారిని క్రూజర్ వాహనంలో కర్ణాటక తీసుకెళ్లి అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులను చూపించాలని సూచించారు. అక్కడ వ్యవసాయానికి మూడు గంటలే కరెంట్ సరఫరా అవుతుందని, త్రాగునీరు కూడా కరువైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు లేదు, కర్ఫ్యూ లేదని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అధిక పెట్టుబడులు వస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలిడేలు ఉండేవని గుర్తు చేశారు. డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యంకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని, ఆయన సేవలను ఉపయోగించుకుంటామని మంత్రి హరీష్‌రావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు అండగా ఉంటామని పట్నం మాణిక్యం భరోసా ఇచ్చారని మంత్రి హరీష్‌రావు వివరించారు. ఆయన వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు ఐసీ మోహన్, బీరయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



ప్రగతిభవన్‌లో జరిగిన దసరా వేడుకల్లో సీఎం కేసీఆర్ దంపతులు, మంత్రి కేటీఆర్ దంపతులు పాల్గొన్న దృశ్యం

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబరు 24, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 70కిపైగా స్థానాలు సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్, వేపలసింగారంలలో పార్టీలో పలువురు చేరికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన త్యాగాల పార్టీ కాం గ్రెస్ అన్నారు. రాష్ట్రంతోపాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ సీట్లతో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. కెటిఆర్ తదితరులు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం వారి స్థాయికి తగదన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే మానిఫెస్టోలో పేర్కొన్న 6 సంక్షేమ పథకాలను మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో నిర్ణయించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, కుటుంబ పాలనకు నిలయంగా మారిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే సైదిరెడ్డి అవినీతి సొమ్ముతో 300 ఎకరాలు సంపాదించారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, నిరుద్యోగులు కెసిఆర్, కెటిఆర్, సైదిరెడ్డి బైబై, కాంగ్రెస్‌కు జైజై ప్రచారాలతో పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు సాముల శివారెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, ఈడ్పుగంటి సుబ్బారావు, తన్నీరు మల్లికార్జున్, నిజాముద్దీన్, అరుణ్ కుమార్‌దేశ్‌ముఖ్, మంజునాయక్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

# ఎన్‌సిటిఇ దక్షిణప్రాంత కమిటీ సభ్యుడిగా ఒయు ప్రొఫెసర్ పారిపల్లి శంకర్

## ఉత్తర్వులిచ్చిన ఎన్‌సిటిఇ చైర్మన్

హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్తః నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) సౌథరన్ రీజినల్ కమిటీ సభ్యుడిగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ నియమితులయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పారిపల్లి శంకర్‌ను ఎన్‌సీటీఈ సౌథన్ రీజినల్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ ఎన్‌సీటీఈ చైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఆ పదవిలో రెండేళ్లపాటు లేదా కొత్తకమిటీ నియమితులయ్యే వరకు ఆయన పదవిలో కొనసాగుతారు. శంకర్ ఎడ్‌సెట్-2023 కో కన్వీనర్‌గా పనిచేశారు.

### పట్టుబడిన సొమ్మును తిరిగి పొందేందుకు

# జిల్లాల్లో గ్రీవెన్స్ సెల్

## హైదరాబాద్ కేంద్రంగా ఐటి నిఘా..

## 48 గంటల్లో నగదు వాపస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. సరైన పత్రాలు ఏని అక్రమ నగదు,బంగారాన్ని భారీగా సీజ్ చేస్తున్నారు. ఎవరి వద్దనైనా రూ.50వేలకు పైగా నగదు,10 గ్రాములకు పైగా బంగారం కనిపిస్తే స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే, ఈ తనిఖీలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నికల సంఘం,పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈసీ స్పందించింది. బాధితులు సదరు సొమ్మును తిరిగి పొందేందుకు ప్రతి జిల్లాలోనూ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసింది. పోలీసుల తనిఖీల్లో చిక్కిన నగదు,బంగారు ఆభరణాల యజమానులు ఈ సెల్ చైర్మన్‌ను సంప్రదించి సరైన ఆధారాలు సమర్పిస్తే 48 గంటల్లోనే నగుదు,బంగారాన్ని తిరిగి ఇచ్చేస్తారు. అయితే,వీటి విలువ రూ.10లక్షల్లోపు మాత్రమే ఉండాలి. అంతకు మించితే ఆదాయ పన్ను శాఖ అధికారులకు వివరాలు వెల్లడించాలి. వారు చట్టపరమైన అంశాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో రోజుకు ఇలా పదికి పైగా సమస్యలను అధికారులు పరిష్కరిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వేళ నగదు,మద్యం,మత్తు పదార్థాలు వెల్లువలా ప్రవహిస్తున్నాయి.

ఎన్నికల నగదు కొదవ లేదని ఆదాయ పన్ను శాఖ అంచనా వేస్తోంది. గడిచిన 2018 ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధికంగా రూ.103 కోట్ల నగదును సీజ్ చేయడమే ఎక్కువ అనుకున్నారు. కానీ, ఈ ఏడాది ఎన్నికల్లో షెడ్యూల్ మాత్రమే వెల్లడి కాగా, నోటిఫికేషన్‌కు ముందే రూ.300 కోట్లకు పైగా సీజ్ చేశారు. దేశంలోనే అత్యధిక ధన ప్రవాహం,నగదు పంపిణీ ఈ రాష్ట్రంలోనే ఎక్కువగా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో ఎన్నికలు ఖరీదైన వ్యవహారంగా మారాయని, ఎన్నికల నాటికి సీజ్ చేసిన నగదు ఎంత మొత్తానికి చేరుతాయోననే అనుమానాలు ఐటీ శాఖ వ్యక్తం చేస్తోంది. ఎన్నికల వ్యయం,నగదు వ్యవహారాలు,నగదు ఉపసంహారణ వంటి అంశాలు పరిశీలనకు కేంద్ర ఐటీ శాఖ హైదరాబాద్‌లోని అదనపు డైరెక్టర్ నేతృత్వంలో నిఘాను తీవ్రం చేసింది. బ్యాంకుల నుంచి అధిక మొత్తాల్లో నగదు ఉపసంహారణ,నగదు ఎక్కువగా తరులుతున్న ప్రాంతాలపై ఆరా తీస్తున్నారు. అదే విధంగా స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు,బంగారం,వెండి క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలిస్తూ నిఘా తీవ్రతరం చేశారు. కట్టడిలో భాగంగా కంట్రోల్ రూం ఏర్పాటు,సరిహద్దులో నిఘా,ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలను విస్తృతం చేశారు.

తనిఖీల్లో బంగారం,నగదును పోలీసులు పట్టుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచి కేసు నమోదు చేస్తారు. ఆ సమాచారాన్ని సంబంధిత యజమానులకు తెలియజేస్తారు. ఈ వివరాలను సంబంధిత నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆదాయపు పన్ను అధికారులకు పంపిస్తారు. వీటిని తిరిగి పొందాలనుకునేవారు పోలీస్ కేసు వివరాల పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చూపించాలి. అక్కడి అధికారులు గ్రీవెన్స్ సెల్‌కు బదిలీ చేస్తారు. అనంతరం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ చైర్మన్‌ను కలిస్తే కేసు వివరాలు,ఆధారాలు స్వీకరిస్తారు.దీనికి సంబంధించిన ఓ రశీదు ఇస్తారు. అనంతరం తమ సెల్ అధికారులు ఫోన్ చేసినప్పుడు రావాలని సూచిస్తారు.

48 గంటల్లోపు సదరు బాధితులను పిలిచి వారు సమర్పించిన ఆధారాలను పూర్తిగా పరిశీలిస్తారు. అన్నీ సరిగ్గా ఉంటే రిటర్నింగ్ అధికారికి వివరాలు తెలియజేస్తారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి సీజ్ చేసిన సొమ్మును తిరిగిచ్చేయాలని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఆదేశాలిస్తారు. బాధితులు అక్కడికి వెళ్లి వారికి సంబంధించిన నగదు తీసుకోవాల్సి ఉంటుంది.

# 'కోడ్' ఉన్నప్పటికీ.. రెవెన్యూ కలాపాలు యధాతథం

### అమలులో ఉన్న పథకాలు కొనసాగింపు
### స్పష్టం చేస్తున్న ఉన్నతాధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ కార్యాకలాపాలు యధాతథంగా జరుగుతున్నాయి. కోడ్ అమలులోకి రావడంతో ఈ శాఖతో సంబంధం ఉన్న రోజువారీ కార్యకలాపాలు కొనసాగుతాయా? లేదా? అనే అనుమానం సాధారణ ప్రజలలో నెలకొంది. ఏయే పథకాలకు కోడ్ వర్తిస్తుంది? వేటికి వర్తించదు? అనే అంశంపై లబ్ధిదారులతో పాటు ఆ పథకాలను అమలు చేసే అధికారుల్లోనూ గందరగోళం నెలకొంది. గతంలో ఉన్న పథకాలే అయినప్పటికీ ఆ పథకం కింద కొత్తగా లబ్దిదారులను ఎంపిక చేసే వెసులుబాటు ఉండదు. కానీ, ఈ కోడ్ సాకుగా చూపి పాత పథకాలుతో పాటు ఇప్పటికే లబ్దిదారులకు సంబంధిత మొత్తాన్ని మంజూరు చేసే విషయంలో ఆయా శాఖల అధికారులు అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే, రెవెన్యూ సిబ్బంది ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు తప్ప మిగతా రోజు వారీ కార్యకలాపాలలో ఎలాంటి మార్పు ఉండదని ఆ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా కుల, ఆదాయ, నేటివిటీ వంటి ధ్రువీకరణ పత్రాల మంజూరు, ధరణి దరఖాస్తుల పరిష్కారం వంటివి కోడ్ కారణంగా ఆగిపోవని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న జీవో 58, 59ల ద్వారా భూముల క్రమబద్ధీకరణ కూడా ఆగదని పేర్కొంటున్నారు. అలాగే, గృహ నిర్మాణానికి సంబంధించి కూడా ఒక విడత నిధులు మంజూరైన లబ్దిదారునికి రెండో విడత నిధుల మంజూరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కూడా అధికారులు చెబుతున్నారు. మరోవైపు, ప్రస్తుతం సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉంది. ఈ విషయంలో కూడా ఆ శాఖ అధికా రులలో కొంత సందిగ్ధత నెలకొంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందే తడవుగా పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ పథకం అమలు విషయంపై నిర్ణయాధికారాన్ని పూర్తిగా ఆయా జిల్లాల కలెక్టర్లకు వదిలేశారు. దీంతో కొన్ని జిల్లాల కలెక్టర్లు గొర్రెలను పంపిణీ చేయవద్దని ఆదేశాలు జారీ చేస్తుండటంతో ఆయా జిల్లాల్లో గొర్రెల కొనుగోళ్ల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పశు సంవర్ధక శాఖ అధికారులు వెనక్కు వచ్చేస్తున్నారు. మరికొన్ని జిల్లాలలో మాత్రం కోడ్ అమలులోకి వచ్చిన తరువాత కూడా యధావిధిగా కొనుగోళ్లు జరుపుతుండటం గమనార్హం. కాగా, 2018 ఎన్నికల సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత కూడా ఈ పథకం యధావిధిగా అమలు కావడం గమనార్హం.

# పెండింగ్ 10 స్థానాలకు 2 రోజుల్లో బి-ఫారాలు

### అలంపూర్‌లో అబ్రహాంకు, నర్సాపూర్‌లో మదన్‌రెడ్డికి టిక్కెట్లు లేనట్లే?
### రోజు బిఆర్ఎస్‌లోకి చేరికలు ఉండాలని నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** అభ్యర్థులను మారుస్తారన్న గందరగోళం ఉండకూడదన్న ఉద్దేశంతో... నోటిఫికేషన్‌కు చాలా రోజుల ముందే బీ ఫారాలు ఇచ్చిన బిఆర్ఎస్... పది స్థానాలను మాత్రం పెండింగ్‌లో ఉంచింది. గతంలో ప్రకటించని మల్కాజిగిరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి,జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడికి బిఫారాలు ఇచ్చిన గులాబీ పార్టీ... నర్సా పూర్,గోషామహల్,నాంపల్లిలో మాగ్రం సస్పెన్స్ కొనసాగిస్తోంది. నర్సా పూర్‌లో మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి మధ్య సయోధ్య కుదరడం లేదు. గోషామహల్ బిజెపి అభ్యర్థి ఖరారు కావడంతో... ఒకటి,రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నాంపల్లిలో ఎంఐఎం.కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ ఉండనుండటంతో... కాంగ్రెస్‌ను దిద్దుతీసేలా అభ్యర్థిని ఖరారు చేసే వ్యూహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఎంఐఎం సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న చార్మినార్,యాఖత్‌పురా, చంద్రాయణగుట్ట, కార్వాన్, మలక్‌పేట, బహదూర్‌పురాకు అభ్యర్థులు ప్రకటించినప్పటికీ... ఇంకా బీఫారాలు ఇవ్వలేదు. అలంపూర్‌పై బిఆర్ఎస్‌లో ఉత్కంఠ నెలకొంది. హైదరాద్‌లో మినహా రాష్ట్రమంతటా ప్రకటించిన అభ్యర్థులకే బీఫారాలు ఇచ్చిన కెసిఆర్... అలంపూర్ ఒక్కటి మాత్రం పెండింగ్‌లో పెట్టారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకే టికెట్ ఖరారు చేసినప్పటికీ... బీఫారం ఇవ్వకపోవడంతో.. అభ్యర్థిని మార్చవచ్చునన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తనకే బీఫారం ఇవ్వాలని అబ్రహం కోరుతుండగా... తన అనుచరుడు విజయుడు లేదా మరొకరికి ఇవ్వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పట్టుబట్టుగుతున్నారు. తనకు లేదా తన కుమారుడికి అవకాశం ఇవ్వాలని మంద జగన్నాథం అడుగుతున్నారు. ఒక దశలో అబ్రహం,మంద జగన్నాథం ఒక్కటై తమరిలో ఎవరికి టికెట్ ఇచ్చినా ఫరవాలేదని, చల్లా వెంకట్రామిరెడ్డి అనుచరుడు విజయుడుకు మాత్రం ఎట్టిపరిస్థితిలో టిక్కెట్ ఇవ్వొద్దని లేదంటే తాము సహకరించలేమని అధిష్ఠానం ముందు వాదనలు వినిపించారు. ఇదిలా ఉండగా, గెలుపు లక్ష్యంగా సమీకరణలను పరిశీలిస్తున్న ఒకటి,రెండు రోజుల్లో బీఫారాల పంపిణీని పూర్తచేసే అవకాశం ఉంది.

ఇతర పార్టీల నుంచి నేతల చేరికలను మరింత ప్రోత్సహించేందుకు బిఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రోజూ చేరికలు ఉండేలా చూడాలని శ్రేణులకు పార్టీ అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. బిఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నందున... కౌంటర్‌గా ఇతర పార్టీల నుంచి చేర్చుకునేలా జాగ్రత్త పడుతోంది. ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేయడంతో పాటు... ఉద్యమం సమయంలో చురుగ్గా ఉండి తర్వాత వెళ్లిన వారిని తిరిగి సొంతగూటికి ఆహ్వానిస్తున్నారు.

# మేడిగడ్డ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

### బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి
### సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మేడిగడ్డ పిల్లర్ కుంగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. డ్యాం సేఫ్టీ అధికారుల నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. కేసీఆర్ మానసపుత్రికైన కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ 20వ పిల్లర్ కుంగుబాటుపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. నాణ్యతా లోపాల వల్ల నష్టం, తదితర వాస్తవాలను ప్రజలకు బహిర్గతం చేయాలని తమ్మినేని డిమాండ్ చేశారు. అధికారుల నివేదిక ఆధారంగా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 48 పిల్లర్లతో నిర్మాణం చేశారని తమ్మినేని గుర్తు చేశారు. ప్రారంభించిన మూడు సంవత్సరాలలోనే రికార్డు స్థాయిలో నిర్మాణం పూర్తిచేసి దేశంలోనే ప్రతిష్టను స్వతంతం చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వడమే కాకుండా మరో 17 లక్షల పాత ఆయకట్టును స్థిరికరించడానికి ప్రణాళికను రూపొందించారని గుర్తుచేసిన తమ్మినేని.. ప్రాజెక్టు నిర్మాణం జరిగిన సంతోషం ముణ్నాళ్ల ముచ్చటగానే మారిందని విమర్శించారు. ప్రాజెక్టు పూర్తయిన రెండు సంవత్సరాలకు గోదావరి వరదలు రావడంతో ఇదే బ్యారేజీలోని 7 పంపులు నీటి మునిగాయని గుర్తు చేశారు. వారి రిపేర్లు, నష్టం ఎవరు భరించాలని మీమాంస ముందుకొచ్చిందని.. ఆ సంఘటన మరవకముందే మూడో సంవత్సరంలో వరదలు తగ్గిన తరువాత 18 నుంచి 21 వరకు గల బ్యారేజీ పిల్లర్లు అడుగున్నర లోతు కుంగిపోయాయని అన్నారు. వీటితోపాటు వివిధ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నా యన్నారు. పగుళ్లు, లీకేజీలు, పెచ్చులూడటం వంటివి కన్పిస్తు న్నాయని.. నాలుగేళ్ల నుంచి 8 ఏళ్లలోపు నిర్మాణం చేసిన ప్రాజెక్టులకు నాణ్యతా లోపాలు వెలుగుచూస్తుండటం ఆందోళనకరమని తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మొత్తం ప్రాజెక్టు పూర్తికాకముందే జరిగిన భారీ నష్టంపై సమగ్రమైన విచారణ జరిపించి.. వాస్తవాలను ప్రజలకు తెలియ జేయడంతో పాటు నష్టానికి బాధ్యులు ఎవరో ప్రకటించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యుత్ సంస్థలో పోస్టుల భర్తీకి గడువు పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో లో ఉద్యోగాల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. జెన్‌కో లో 339 అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), 60 కెమిస్ట్ పోస్టుల నియామకాల భర్తీ చేసేందుకు ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

తొలుత ఇచ్చిన ప్రకటన ప్రకారం ఈ నెల 29వ తేదీ తుది గడువు ముగుస్తోంది. అయితే తాజాగా జెన్‌కలో ఏఈ, కెమిస్ట్ పోస్టుల భర్తీ గడువును సంస్థ అధికారులు పొడిగించారు. అర్హులైన అభ్యర్థులు నవంబరు నెల 10వ తదీ లోపుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించారు. ఇక దరఖాస్తులో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే వీటిని సరిదిద్దుకునేందుకు నవంబరు 14, 15 తేదీల్లో సవరించుకోవచ్చని తెలిపింది. డిసెంబరు 17వ తేదీన రాత పరీక్ష నిర్వహించనుంది.

# 'కోడ్' పేరుతో సామాన్యులను ఇబ్బంది పెట్టొద్దు

### సిఇసి రాజీవ్‌కుమార్‌కు రాష్ట్ర కాంగ్రెస్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** తెలంగాణలో ఎన్నికల నియామవళి అమల్లోకి వచ్చిన తర్వాత... తనిఖీల పేరుతో ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తోన్న తీరు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తెచ్చి పెడుతోందని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ అన్నారు. ఈ మేరకు ఆయన కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తెలంగాణలో ఎన్నికలకు సంబంధంలేని డబ్బు,బంగారాన్ని ప్రభుత్వ యంత్రాంగం ఏవిధంగా స్వాధీనం చేసుకుంటుందో వివరాలతో కూడిన లేఖను సీఈసీ రాజీవ్‌కుమార్‌కు రాశారు. ప్రభుత్వ యంత్రాంగం వైఖరితో సామాన్య ప్రజలు ఇబ్బందులు,మానసిక వేదనకు గురువుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. షెడ్యూల్ ప్రకటన,పోలింగ్ తేదీ మధ్య 51 రోజుల గడువు ఉండగా... వాహనాల తనిఖీల్లో ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేని నగదు,బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారని పేర్కొన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు ప్రవాహాన్ని అరికట్టడమే ఈసీ ఉద్దేశమని తాము భావిస్తున్నట్లు తెలిపారు. నగతు సీజ్ చేసే ముందు ఎన్నికల కోసం ఉద్దేశించిందా? కాదా? అని నిర్ధారించుకోవాలని సూచించారు. 2018 ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకున్న సొమ్ములో 90శాఇతం తిరిగి ఇచ్చినట్లు మీడియాలో చూశామని, అంటే వ్యక్తి తన డబ్బును తిరిగి పొందడానికి 50 రోజులకు పైగా వేచి చూడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వ్యాపార ప్రాంతాలు,వైన్‌షాపులు,బ్యాంకులు,రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద తనిఖీలు నిర్వహించి డబ్బులు సీజ్ చేస్తున్నారని, ఆ తర్వాత ఎక్కడో తనిఖీ చేస్తుండగా దొరికినట్లు తెలియజేసే రశీదులు ఇస్తున్నారని ఆరోపించారు.

# టిఎస్ ఆర్టీసికి కాసుల వర్షం

## దసరా పండుగకు
## దాదాపు రూ.25 కోట్ల అదనపు ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** తెలంగాణలో దసరా పండుగ టీఎస్‌ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. దసరా సందర్భంగా సంస్థకు సుమారు రూ.25 కోట్ల భారీ అదనపు ఆదాయం సమకూరినట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ తెలంగాణతో పాటు ఏపీ, కర్నాటక రాష్ట్రాలకు ఈ ఏడాది 5500 బస్సులను నడిపింది. పక్కా ప్రణాళికతో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సర్వీసులు నడిపించడంతో ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రాజధాని హైదరాబాద్‌లో స్థిరపడ్డ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసేందుకు ఆర్టీసీ ప్రధాన బస్టేషన్లు అయిన ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు సీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, లింగంపల్లి, చందానగర్, కేపీహెచ్‌బి, ఎస్సార్‌నగర్, అమీర్‌పేట, టెలిఫోన్ భవన్, ఈసీఐఎల్, ఉప్పల్ క్రాస్‌రోడ్, ఎల్బీనగర్ నుంచి ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. ఈ ప్రత్యేక బస్సులలో సైతం సాధారణ చార్జీలను వసూలు చేసింది. ఈ ఏడాది ఆర్టీసీ డైనమిక్ చార్జీల పద్ధతిని కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పద్ధతిని గతంలోనే అమలు చేసినప్పటికీ దసరా పండుగ సందర్భంగా అవి ఆర్టీసీకి కలిసొచ్చాయి. బెంగళూరు, విశాఖపట్టణం, విజయవాడ, చెన్నయ్ వంటి ప్రాంతాలకు వెళ్లే వారు డైనమిక్ చార్జీలను ఎక్కువగా వినియోగించుకున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్‌తో పోలిస్తే టీఎస్ ఆర్టీసీలో డైనమిక్ చార్జీలు సైతం తక్కువగా ఉండటంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడానికి మొగ్గు చూపినట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. కాగా, దసరా పండుగ సందర్భంగా టీఎస్ ఆర్టీసీ అక్టోబర్ 13 నుంచి 24 వరకు ప్రత్యేక బస్సులను నడిపింది. సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికులు తిరిగి వచ్చేందుకు కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. రోజూ ఆర్టీసీకి రూ.12 నుంచి రూ. 13 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుండగా, దసరా పండుగ సందర్భంగా అత్యధికంగా రూ.19 కోట్ల వరకు ఆదాయం సమకూరినట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 10 రీజియన్లు ఉండగా, ఒక్కో రీజియన్‌కు సరాసరిగా రూ.2 కోట్ల నుంచి రూ.2.50 కోట్ల వరకు అదనపు ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఇంట్లో పనిమనిషిపై యజమాని అత్యాచారం

### నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు
### అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఓ విద్యాసంస్థకు అధిపతిగా ఉన్న వ్యక్తి తన ఇంట్లో పనిమనిషిపై అఘాయిత్యం చేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దళిత యువతి అయిన పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ అకాడమిక్ మాజీ చైర్మన్ మురళీముకుంద్‌ను పోలీసుల అరెస్టుచేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించడంతో చెంచల్ గూడ జైల్‌కు తరలించారు. అలాగే సెల్‌ఫోన్, పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిందితుడు మురళీ ముకుంద్‌ను విచారించిన పోలీసులు.. మంగళవారం ఉదయం మళ్లీ విచారించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తరువాత నిందితుడిని నాం పల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12 మితలి కాలనీలో నివాసముంటున్న మురళీ ముకుంద్ అకడమిక్ చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. తన నివాసంలో పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడడమేకాకు ఎవరికైనా చెబితే యువతితో పాటు ఆమె తల్లిని కూడా చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలు ధైర్యం చేసి నిందితుడి కుమారుడికి చెబితే అతడు కూడా తండ్రికే వత్తాసు పలికాడు. పైగా బాధితురాలినే తీవ్రంగా కొట్టాడు. నిందిడుడి కుటుంబమంతా బాధితురాలిపైనే బంజారాహిల్స్ పిఎస్‌లో తప్పుడు ఫిర్యాదు చేశారు. తనకు జరిగిన అన్యాయంపై ఎవరికీ చెప్పుకోలేక బాధితురాలు ఇంటికే పరిమితమంగా ఆమె తల్లి ఆరా తీసింది. బంజారాహిల్స్ పోలీసులకు నిందితుడు మురళీముకుంద్‌పై ఫిర్యాదు చేశారు. మురళీ ముకుంద్‌పై అత్యాచారంతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయి. ఆయనతో పాటు కొడుకు ఆకర్ష్‌పైనా కేసు నమోదు అయ్యింది.

# యువకుడిని బండరాళ్లతో కొట్టిచంపిన రౌడీషీటర్

## దాసారంబస్తీలో దారుణం..
## పోలీసుల అదుపులో నిందితుడు



తరుణ్‌నాయక్ (ఫైల్)

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), అక్టోబరు 24, ప్రభాతవార్త:** దాసారం బస్తీలో తెల్లవారుజామున మద్యం మత్తులో ఉన్న షరీఫ్ అనే రౌడీషీటర్.. తరుణ్ నాయక్‌పై బండరాళ్లతో కొట్టడంతో ఇరుగుపొరుగువారు అరవడంతో నింది తుడు పారిపోయిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దాసారం బస్తీలో దారుణ దాడి జరిగిందని స్థానికులిచ్చిన సమాచారం మేరకు వెస్ట్‌జోన్ డిసిపితోపాటు ఎస్సార్‌నగర్ ఎసిపి ఘటనాస్థలానికి చేరుకుని బాధితుడిని అమీర్‌పేట ప్రైమ్ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టు నిమిత్తం గాంధీకి తరలించినట్లు పోలీసుల తెలిపారు. షేక్ షరీఫ్‌ను పోలుసులు అదుపులోకి తీసు కుని, ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు.

**మంత్రి తలసాని పరామర్శ**

సోమవారం రాత్రి తరుణ్ హత్యకు గురైన విషయం తెలుసుకున్న మంత్రి మంగళవారం గాంధీ హాస్పిటల్‌కి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నిందితులు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తరుణ్ తల్లదండ్రులు దీనికి కారణమైన రౌడీషీటర్‌ని ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ వెంకట రాంప్రసాద్‌రావు తెలిపారు.



## క్రికెట్ దిగ్గజం బిషన్‌సింగ్ బేడీ కన్నుమూత

**డిల్లీ, అక్టోబరు 24 :** భారత క్రికెట్ దిగ్గజం, టీంఇండియా మాజీ కెప్టెన్ బిషన్‌సింగ్ బేడీ (77) ఇక లేరు. దీర్ఘకాలిక అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడించారు. తన ఎడమచేతి వాటం స్పిన్ బౌలింగ్‌తో ఆయన క్రీడాభిమానులను ఎన్నో చిరస్మరణీయం క్షణాలను అందించారు. భారత్ తరపున 1996నుంచి 1979వరకు ఆడారు. 67 టెస్టుల్లో 266వికెట్లు తీశారు. బిషన్‌సింగ్ బేడీ 22మ్యాచ్‌లకు కెప్టెన్‌గానూ వ్యవహరించారు. 10వన్డేలు ఆడి 7వికెట్లు తీశారు. అప్పట్లో భారత్ నుంచి అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరిగా ప్రతిసిద్ధిగాంచారు. స్పిన్‌బౌలింగ్ రివల్యూషన్ రూపశిల్పులలో ఒకరిగా క్రికెట్‌లో తనదైన ముద్ర వేశారు. బిషనన్‌సింగ్ బేడీ 1976లో పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జన్మించారు. ఆయనకు భార్య అంజు, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## పాక్ సెమీస్ ఆశలు సంక్లిష్టం ..

### అఫ్ఘానిస్థాన్ చేతిలో ఘోర పరాజయం

### మిగతా నాలుగు మ్యాచ్‌లు నెగ్గితేనే అవకాశం

**చెన్నై, అక్టోబరు 24 :** ప్రపంచకప్‌లో ఆఫ్ఘాన్ మరోసంచలనం విజయం సాధించింది. ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాక్‌కు షాకిచ్చిన ఆజట్టు ..ఇప్పుడు పాక్‌పై పంజా విసిరింది. పాకిస్థాన్‌పై 8వికెట్ల తేడాతో విజయం సాధించింది. సోమవారం చెన్నైలో జరిగిన మ్యూచ్‌లో టాస్‌గెలిచిన బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ నిర్ణీత 50ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 282 పరుగులు చేయగా ..ఈభారీ లక్ష్యాన్ని ఆఫ్గానిస్తాన్ రెండు వికెట్లు కోల్పోయి ఒక ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించింది. ఇది పాకిస్థాన్‌కు హాట్రిక్ ఓటమి. ఆడిన ఐదుమ్యాచ్‌లలో మూడు ఓటములతో ఉన్న పాక్ సెమీస్ ఆశల్ని సంక్లిష్టం చేసుకుంది. ఇకపై ఆజట్టు మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో అన్ని నెగ్గితేనే టాప్4లోకి వచ్చే అవకాశం ఉంది.



సోమవారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన దసరా పర్వదిన వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తదితరులు

## హైదరాబాద్ వేదికగా
## మరోసారి ఫార్ములా ఇ-రేసింగ్ పోటీలు

### వచ్చే యేడాది ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** ఫార్ములా ఈ-రేసింగ్ పోటీలకు హైదరాబాద్ మరోమారు వేదిక కానుంది. గత సంవత్సరం ఫిబ్రవరి 11 న హుస్సేన్ సాగర తీరాన రయ్ రయ్‌మంటూ ఈ రేసింగ్ పోటీలు జరిగిన విషయం తెలిసిందే. మరోసారి ఈ రేసింగ్ పోటీలు చూసే అవకాశం భాగ్యనగర వాసులకు దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 16 రౌండ్లలో ఈ రేసింగ్ పోటీలు జరుగనున్నాయి. వచ్చే ఏడాది జనవరి 13న మెక్సికోలో మొదటి రేసింగ్ ప్రారంభం కానుంది. నాలుగో రేసుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 10న హుస్సేన్ సాగర్ తీరాన మళ్లీ వరల్డ్ ఛాంపియన్ షిప్ పోటీ నిర్వహిస్తారు. ఫార్ములా ఈ రేసింగ్ కంటే ముందు ఇండియన్ రేసింగ్ లీగ్, ఎఫ్4 ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తారు. నవంబర్ 4, 5 తేదీల్లో లీగ్ రేసింగ్ పోటీలు ఉంటాయి. గత ఏడాది ఏర్పాటు చేసిన 2.3 కి.మీ.ల స్ట్రీట్ సర్క్యూట్‌లోనే రేసింగ్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ రేసింగ్ పోటీలకు సంబంధించి ఇప్పటికే 31 వేల టిక్కెట్లు అమ్ముడు పోయాయని నిర్వాహకులు ప్రకటించారు.

### యువతకు ఇష్టమైన
## రవాణా మార్గంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్

### ద.మ.రైల్వే పరిధిలో
### 56 శాతం మంది ప్రయాణికులు వారే

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వందే భారత్ ఎక్స్‌ప్రెస్ యువతకు ఇష్టమైన రవాణా మార్గంగా మారింది. ద.మ.రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లలో 56 శాతం మంది ప్రయాణికులు యువకులు, శ్రామిక వర్గాలకు చెందిన వారే ఉండటం విశేషం. ప్రస్తుతం ద.మ.రైల్వే పరిధిలో ఐదు వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ విశాఖపట్నం, సికింద్రాబాద్ తిరుపతి, కాచిగూడ యశ్వంతాపూర్, విజయవాడ చెన్నై సెంట్రల్ మార్గాలలో విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల ఇటీవలి డాటా ప్రకారం...సగటున 29.08 మంది ప్రయాణికులు 25 నుంచి 34 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారే.

అదే విధంగా 35 నుంచి 49 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు సగటున 26.85 శాతం ఉన్నారు. దీని ప్రకారం ద.మ.రైల్వే పరిధిలో వందేభారత్ రైళ్లలో మొత్తం 56 శాతం మంది ప్రయాణికులు యువకులు, శ్రామికవర్గాలకు చెందిన వారే ఉన్నారు. ఈ ప్రయాణికులు ఇతర రవాణా మార్గాల కంటే వందేభారత్ రైళ్లలో ప్రయాణించడానికే ఎక్కువ మక్కువ చూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ సిటిజన్లు కూడా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పట్ల తమ ఇష్టాన్ని ప్రకటించారు. ఈ రైలులో ప్రయాణిస్తున్న అన్ని వర్గాలకు చెందిన ప్రయాణికులలో సటగున 11.81 శాతం ప్రయాణికలు 60 ఏళ్లకు పై బడిన వారే ఉండటం గమనార్హం. వీరందరికీ వందే భారత్ రైళ్లు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాన్ని అందించడంతో పాటు వివిధ విభాగాల మధ్య ప్రయాణ సమయాన్ని బాగా తగ్గిస్తున్నాయి. ప్రవేశపెట్టినప్పటి నుంచి మొత్తం ఇప్పటి వరకు దాదాపు 7.16 లక్షల మంది ప్రయాణికులు ద.మ. రైల్వే పరిధిలో ఐదు వందే భారత్ రైళ్లను ఆదరిస్తున్నారు. ఈ సందర్భంగా ద.మ.రైల్వే మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ సౌకర్యవంతమైన, వేగం, తగ్గిన ప్రయాణ సమయం కారణంగా వందేభారత్ రైళ్లు యువకులు, శ్రామిక వర్గాలకు ఇష్టమైన రవాణా మార్గంగా మారాయని చెప్పారు. ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి, మరింత సౌకర్యవంతంగా మార్చడానికి, భారతీయ రైల్వేల నిబద్ధతకు వందే భారత్ రైళ్లు నిదర్శనమని పేర్కొన్నారు. వందేభారత్ రైళ్ల సేవలను మరింత మంది వినియోగదారులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా జైన్ పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌పై సౌతాఫ్రికా గెలుపు

### 149 పరుగుల తేడాతో ఘన విజయం

### మహ్మాదుల్లా ఒంటరి పోరాటం వృథా

**ముంబై, అక్టోబరు 24 :** వన్డేవరల్డ్‌కప్‌లో భారీ విజయాలతో జోరుమీదున్న దక్షిణాఫ్రికా మరోసారి అదే మ్యాజిక్‌ను రిపీట్ చేసింది. ముంబైలోవాంఖేడ్ స్టేడియంలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో సఫారీలు ..బంగ్లాపులలపై సవారీ చేశారు. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50ఓవర్లలో ఐదువవికెట్ల నష్టానికి 382 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్య చేధనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 46.4ఓవర్లలో 233 పరుగులకు ఆలౌటైంది. ఫలితంగా సౌతాఫ్రికా 149 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. బంగ్లాతరపున ఆజట్టు వెటరన్ ఆటగాడు మహ్మాదుల్లా (111 బంతుల్లో 111 ,11ఫోర్లు, 4సిక్సర్లు )సెంచరీతో ఒంటిపోరాటం చేశాడు. తన సహచర బ్యాటర్లు తలవంచినచోటే స్ఫూర్తిదాయక ఇన్నింగ్ ఆడాడు. ఈవిజయంతో దక్షిణాఫ్రికా పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను అధిగమించి రెండో స్థానానికి ఎగబాకింది. కివీస్‌తపాటు సఫారీ జట్టుకూ 8పాయింట్లే ఉన్నా సౌతాఫ్రికాకు మెరుగైన రన్‌రేట్ కారణంగా రెండోస్థానానికి చేసింది. కాగా బంగ్లాదేశ్ ఆడిన ఐదుమ్యాచ్‌లలో ఇది నాల్గొవ పరాజయం.

తొలుత టాస్ గెలిచిన దక్షిణాఫ్రికాను ఆరంభంలో బంగ్లాదేశ్ బౌలర్లు సమర్థంగా అడ్డుకున్నారు. ఆరుఓవర్లలో 33పరుగులు చేసిన సమయంలో సఫారీకి తొలిదెబ్బ తగిలింది. 19బంతుల్లో 12పరుగులు చేసిన హెన్డ్రిక్స్‌ను షోరిపుల్ ఇస్లామ్ బౌల్డ్ చేశాడు. ఆతర్వాత వెంటనే ఒకపరుగు చేసిన వాన్‌డెర్‌డస్సెను హసన్ మిరాజ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో దక్షిణాఫ్రికా 8ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 36పరుగులు చేసింది. అయితే ఈఆనందం బంగ్లా బౌలర్లకు ఎంత సేపు నిలవలేదు. క్వాంటన్ డికాక్ ..ఐదర్ మార్క్రమ్ చెలరేగిపోయారు. మూడో వికెట్‌కు 131 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. చినుకుచినుకు గాలివానలా మారినట్లు మొదట ఓవర్‌కు ఆరు పరుగులు సాధిస్తూ ముందు సాగిన సఫారీ బ్యాటర్లు తర్వాత ఆకశమే హద్దుగా చెలరేగారు. ముఖ్యంగా క్వింటన్ డికాక్, హెన్రిచ్ క్లాసెన్..బంగ్లా బౌలర్లకు చుక్కలు చూపించారు. డికాక్ కేవలం 140 బంతుల్లో 14ఫోర్లు , 7 సిక్సర్లతో 174పరుగులు చేశాడు. హెన్రిచ్ క్లాసెన్ కేవలం 49 బంతులోన్ల 2ఫోర్లు ,8సిక్సులతో 90రుగులు చేశాడు. దీంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 50ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 382 పరుగులు చేసింది. ఈమ్యాచ్‌లో సఫారీజట్టు 19సిక్సర్లు బాదడం విశేషం.



# పక్కదారిన రూ.18 వేల కోట్ల కేంద్ర నిధులు?

**హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై కేంద్రం నజర్ పెట్టింది. నకిలీలు, అనర్హుల కారణంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 18 వేల కోట్ల రూపాయల మేర సంక్షేమ పథకాల సొమ్ము పక్కదారి పడుతున్నట్లు కేంద్రం అంచనా వేసింది. ఇటువంటి వారిని ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది. పలు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి లబ్దిదారుల వెరిఫికేషన్ నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఇందుకు రాష్ట్రాల సహకారానిన తీసుకుంటోంది. ఈ డ్రైవ్ సందర్భంగా నకిలీ లబ్దిదారుల పేర్లను బ్లాక్ చేయాలని నిర్ణయించింది. ఇందులో ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద లబ్దిపొందుతున్న వారిలో అనర్హుల ఏరివేత కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ఒక్కో రైతుకు ఏడాదికి మూడు విడతలుగా మొత్తం 6 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం చేస్తోంది. దేశ వ్యాప్తంగా 2021-22 సంవత్సరంలో 10.4 కోట్ల మంది రైతులు ఈ పథకంలో 67,031 కోట్ల రూపాయల మేర లబ్దిపొందారు. అప్పటి నుండి దాదాపు ఇదే విధంగా ఇప్పటి వరకూ నిధులు ఖర్చు చేస్తూ వస్తోంది. అయితే రెండేళ్లలో దాదాపు 2.40 కోట్ల మంది అనర్హులు తప్పుడు సమాచారం అందించి ఈ పథకం ప్రయోజనాన్ని పొందినట్లు గుర్తించింది. వీరందరినీ గుర్తించి పక్కన పెట్టే కార్యక్రమం ప్రస్తుతం జరుగుతున్నటున వ్యవసాయ శాఖ అధికారవర్గాల సమాచారం. అనర్హుల ఏరివేత కారణంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంలో దాదాపు 7 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదా అవుతుందని అంచనా. అదేవిధంగా ఖరీఫ్, రబీ పంటల నిమిత్తం రైతులకు సబ్సిడీపై ఎరువులను సరఫరా చేస్తోంది. కేంద్రం ప్రభుత్వం 45 కిలోల యూరియా బస్తాను 266 రూపాయలకు అందిస్తోంది. దీనిపై కేంద్రం ఒక్కో బస్తాకు 2,500 రూపాయలు చొప్పున సబ్సిడీ భారాన్ని భరిస్తోంది. అయితే ఈ సబ్సిడీ ఎరువుల విషయంలోనూ నకిలీలు, అనర్హుల కారణంగా కోట్లాది రూపాయలు మళ్లిపోతున్నాయని కనుగొంది. పంటల సాగుకు వినియోగించాల్సిన సబ్సిడీ ఎరువులను పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తున్నారు. అంతేకాకుండా కొందరు స్వార్థ పరులు సబ్సిడీ ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు అమ్మి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. వీటిని అరికట్టేందుకు కేంద్రం ప్రత్యేకించి ఫర్టిలైజర్ స్క్వాడ్‌ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఈ బృందం ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో 80 వేల వ్యవసాయ రసాయన బ్యాగ్‌లను స్వాధీనం చేసుకుంది. 30 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది. మరోపక్క ముమ్మరంగా డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ డ్రైవ్ ద్వారా మొత్తంగా సబ్సిడీ ఎరువుల్లో అనర్హులు, బ్లాక్ మార్కెటీర్లను నియంత్రించడం ద్వారా పక్కదారి పడుతున్న దాదాపు 6,800 కోట్ల రూపాయల వరకూ ఆదా చేయవచ్చని అంచనా. మరోపక్క మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 33 లక్షల నకిలీ జాబ్ కార్డ్‌లు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. దీని వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దుర్వినియోగం అవుతున్న సుమారు 4 వేల కోట్ల రూపాయల వరకూ అడ్డుకట్ట వేయవచ్చని అంచనా కేంద్రం వేస్తోంది.

> పిఎం కిసాన్‌లో 2.40 కోట్ల మంది అనర్హులు
>
> ఎరువుల సబ్సిడీలో రూ.6.800 కోట్లు స్వాహా
>
> వ్యవసాయ అక్రమాలపై స్పెషల్ డ్రైవ్
>
> రాష్ట్రాల్లో ప్రారంభమైన లబ్ధిదారుల వెరిఫికేషన్

# జగన్ సర్కార్‌ను సాగనంపుతాం

## ఉమ్మడి కార్యాచరణతో పోరాడుతాం

### ఎపికి పట్టిన తెగులు వదల్చడానికి టిడిపి-జనసేన వ్యాక్సిన్

### రెండు పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో పవన్, లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, ప్రజల భద్రతకోసం టిడిపి- జనసేన కలిశాయని, వైసిపి చెడుపోవాలంటే టిడిపి-జనసేన రావాల్సిందేనని జనసేనఅధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలో టిడిపి-జనసేన సమన్వ య కమిటీ భేటీ అనంతరం మీడియాతో మాట్లా డారు. వైసిపి పాలనలో అన్ని వర్గాలనూ బెది రిస్తున్నారని, అన్ని పార్టీల నేతలనూ ఇబ్బంది పెడుతున్నారని,ఈ అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిందేనన్నారు. వైసిపి వ్యతిరేక ఓటు చీల నివ్వబోనని గతంలోనే చెప్పానని, రాష్ట్ర అభి వృద్ధే తమకు ముఖ్యం అని స్పష్టం చేశారు. అనుభవమున్న నాయకుడు ఉండాలనే 2014లో టిడిపీకి మద్దతిచ్చామన్నారు. వైసిపికి తాము వ్యతిరేకంకాదని, వైసిపి అవలంభిస్తున్న అరా చక విధానాలకు మాత్రమే వ్యతిరేకమన్నారు. మద్య నిషేధం చేస్తామని చెప్పి విచ్చలవిడిగా ప్రమాదకర మద్యం అమ్ముతున్నారని మండిపడా రు.ఈ రాష్ట్రానికి తెగులులా పట్టి పీడిస్తున్న వైసిపి పోవాలంటే టిడిపి-జనసేన వ్యాక్సిన్ అవసరం అని చెప్పారు. చంద్రబాబును అక్రమం గా జైలులో పెట్టారని, సాంకేతిక అంశాల పేరుతో బెయిల్ రాకుండా చేస్తున్నారని ఆరోపిం చారు. చంద్రబాబుకు మద్దతు ఇచ్చేందుకే రాజ మహేంద్రవరంలో భేటీ అయ్యామని, రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మళ్లీ ఇక్కడే కలిశా మన్నారు. టిడిపి-జనసేన ఉమ్మడి మేనిఫెస్టో, కలిసి పనిచేయడం, వచ్చే ఎన్నికల్లో ఎలా ముం దుకెళ్లాలనే దానిపై లోతుగా చర్చించామన్నారు. త్వరలో కనీస ఉమ్మడి ప్రణాళిక ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు సుస్థిరమైన ప్రభుత్వం ఇవ్వాలనే అంశమే తమ ప్రధాన చర్చనీయాంశంగా సాగిందన్నారు. రాష్ట్రప్రజలకు భద్రత, సంక్షేమం,అభివృద్ధి కావాలన్నారు. రెండు పార్టీల మధ్యఉండే క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరిం చుకుంటామని, ఉమ్మడి కార్యాచరణపై మరో వారం, పది రోజుల్లో స్పష్టత ఇస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

**విజయం దశమి రోజున రాష్టానికి మేలు చేసే కలయిక ఇది: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్:** విజయ దశమి రోజున టిడిపి-జనసేన కలయిక రాష్ట్రానికి మేలు చేయనుందని, వచ్చేది టిడిపి- జనసేన ప్రభుత్వమేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. 2014లో రాజధాని కూడా లేని నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నడిపించేందుకు సమర్థుడైన నాయకుడు కావాలని పవన్ కళ్యాణ్ అని కండిషనల్‌గా టిడిపికి మద్దతు ఇవ్వగా ప్రభుత్వం ఏర్పడి, అనేక సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టిడిపి-జనసేన మరోసారి కలిసి సాగాలని నిర్ణయించుకున్నాయని ప్రకటిం చారు.

నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో సామాజిక అన్యాయం జరిగిందన్నారు. వైసిపి పాలకులు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీలకి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో బీసీ వర్గాలను వేధిసు_న్నారని, బీసీలకు రావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారన్నారు. దళిత డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకూ ఎందరో ఎస్సీలని వైకాపా సర్కారు వెంటాడి వేధించి చంపేసిందన్నారు. ఎస్సీలకు రావాల్సిన 26 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారని ఆరోపించారు. ఇస్లాంలో ఆత్మహత్య పాపం అని, వైసిపి నేతల వేధింపులు తాళ్లలేక ముస్లిం సోదరులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర కరువుతో 34 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినా రైతులన్ని ఆదుకునే చర్యలు సర్కారు తీసుకోలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రభుత్వం చేతకానితనం కనిపిస్తోందన్నారు. ప్రాజెక్టులు మూలన పడ్డా_యని, మిగులు జలాలు సముద్రంలో కలిశాయని, రైతు ఆత్మహత్యల్లో ఏపి 3వ స్థానలంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డీజీల్ పెట్రోల్ ధరలు, కరెంటు చార్జీలు, పన్నులు విపరీతంగా పెంచేసి ప్రజలపై మోయలేని భారం వేశారని లోకేష్ మండిపడ్డారు. అధికారంలోకి వస్తే 2.50 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన జగన్, సీఎం అయ్యాక ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, ఉద్యోగాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వేధిస్తున్నారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, అరాచక సర్కారుపై ప్రజల తరుపున పోరాడేందుకు టిడిపి-జనసేన కలిశాయని, నవంబరు 1న ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఓటరు జాబితాపై అక్రమాలపై క్షేత్రస్థాయిలో ఉమ్మడిగా పరిశీలన ఉంటుందన్నారు. నవంబర్ 1 నుంచి ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రకటించి, ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, అరాచక వైసిపి పాలన నుంచి ప్రజలను రక్షించాలని, రాష్ట్రాభివృద్ధి కోసమే కలిసి పోరాటం చేయాలని 3 తీర్మానాలు చేశామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల తర్వాత టిడిపి- జనసేన ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందన్నారు.



మంగళవారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న జనసేన అధ్యక్షుడు పవన్. చిత్రంలో లోకేష్ తదితరులు

## ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో

### కాంగ్రెస్‌పై మంత్రి కెటిఆర్ సెటైర్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 24:** కాంగ్రెస్ పాలిత కర్టాటకలో కరెంట్ కష్టాలు చూసి చూసి ప్రజలు విసుగెత్తిపోతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. వ్యవసాయానికి చాలీచాలని కరెంటు ఇవ్వడంతో అన్నదాతల్లో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలోనే కరెంట్ ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్న అధికారులపై ఆగ్రహంతో రైతన్నలు ఏకంగా సబ్‌స్టేషన్‌కు మొసలిని పట్టుకొచ్చారని తెలిపారు. మాకు కరెంట్ ఇస్తారా? మొసలిని సబ్‌స్టేషన్‌లో వదలాలా అంటూ నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రాష్ట్ర మంత్రి కెటిఆర్ కూడా ఈ వీడియోను రీట్వీట్ చేశారు. ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో అంటూ సెటైర్ వేశారు. కరెంటు కష్టాలపై మంత్రి కెటిఆర్ చేసిన రీట్వీట్‌పై నెటిజన్ల నుంచి భారీగా స్పందన వస్తోంది. కరెంట్ లేక జిరాక్స్ సెంటర్ దగ్గర రెండు గంటల కరెంట్ కోసం నిలబడిన రోజులు మళ్లీ వస్తాయోమో అని ఓ నెటిజన్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లే అని మరో నెటిజన్ కామెంట్లు పెట్టారు.

# నేటి నుంచి 'నిజం గెలవాలి'

### చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తిల్లో 3రోజులుపాటు పర్యటన

### చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ



**అమరావతి, అక్టోబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయఅధ్యక్షుడు, మాజీ సిఎం చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం నుంచి 'నిజం గెలవాలి' కార్యక్రమంలో పాల్గొ నన్నున్నారు. చంద్రబాబు అరెస్టుపై పోరాటంతో భాగంగా ఆమె ఈకార్యక్రమానికి శ్రీకారం చుడు తున్నారు. చంద్రబాబుపై రాజకీయ కక్షసాధింపు తోనే కేసుపెట్టారని, అసత్య ఆరోపణలతో జైల్లో పెట్టారని పేర్కొంటూ ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాని పోరాటం ఉధృతం చేస్తు న్నట్టు పార్టీశ్రేణులు పేర్కొన్నాయి. ఈసంద ర్భంగా చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీలు, నిర సనలు చేపడుతున్నవారికి భువనేశ్వరి ధన్యవా దాలు తెలపనున్నారు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మృతిచెందిన వారికుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు. తొలిరోజైన బుధవారం చంద్రగిరి నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొనున్నారు. చంద్రబాబు అరెస్టుతో ఆవేదన చెందిన పాకాల మండలం నేంద్రగుంట గ్రామానికి చెందిన కె. చిన్నబ్బ సెప్టెంబర్ 25న, చంద్రగిరికి చెందిన ఎ. ప్రవీణ్‌రెడ్డి ఈనెల 17న ప్రాణాలు కోల్పో యారు. వారి కుటుంబాలను భువనేశ్వరి బుధ వారం పరామర్శిస్తారు. పరామర్శ అనంతరం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ అగరాలలో చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొం టారు. ఈ కార్యక్రమంలో మహిళలు భాగస్వా ములు కానున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. గురువారం తిరుపతి, శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొంటారు. అదేవిధంగా శ్రీకాళ హస్తిలో పలు కుటుంబాలను ఆమె పరామర్శిం చనున్నారు.



న్యూమూవీ స్టిల్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'లో పవన్‌కళ్యాణ్

## మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట, యువి క్రియేషన్స్
# 'మెగా 156' గ్రాండ్‌గా ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మెగా 156 త్వరలో సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమైంది.. సక్సెస్ ఫుల్ ప్రొడక్షన్‌హౌస్ యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ మాగ్నమ్ ఓపస్ మొత్తం యూనిట్, కొంతమంది అతిథులు సమక్షంలో పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.. మెగాస్టార్ చిరంజీవి,



సురేఖ దంపతులు కలిసి ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించటానికి మేకర్స్ కు స్క్రిప్టును అందించారు. అల్లు అరవింద్ కెమెరా స్విచ్చా న్ చేశారు. కె.రాఘవేంద్రరావు క్లాప్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివి వినాయక్, మారుతి తదితరులు



పాల్గొనానరు. పాత సంప్రదాయాన్ని తిరిగి తీసుకువస్తూ, లాంచ్‌కు ముందుమేకర్స్ సినిమా మ్యూజిక్ రికార్డింగ్‌ను ప్రారంభించారు.. ఈసందర్భంగా సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి మాట్లాడారు.. మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు శుభవార్త ఇది అని అన్నారు. ఇది చిరం జీవి గారి156వ చిత్రమన్నారు.యూవీ క్రియేషన్స్ 14వ ప్రొడక్షన్ సినిమాలో 6పాటలుంటాయన్నారు.. సంగీత రికార్డింగ్‌తో పూజా కార్యక్రమాలను ప్రారంభించటం సంప్రదా యమని, ఆ సాంప్రదా యాన్ని తిరిగి తీసుకువస్తూ, మ్యూజిక్ రికార్డింగ్‌తో ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించాలను కుంటున్నామని తెలిపారు. సెలబ్రేషన్స్ సాంగ్ రికార్డింగ్‌తో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.. సినిమాను తన భుజస్కంధాలపై మోస్తున్న వశిష్టకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. గీత రచయిత చంద్రబోస్ మాట్లా డుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు చెప్పారు. ఇలాంటి అరుదైన, అసాధా రణమైన సినిమాలోభాగమైనందుకు సంతో షంగా ఉందన్నారు.. కీరవాణిగారికి, దర్శకుడు వశిష్టకు నిర్మాత లకు హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. అద్భుతమైన పాటలతో మీ ముందుకు వస్తామని అన్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈచిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించ నున్నారు..ఇది ఇప్పటి వరకు మెగాస్టార్ చిరంజీవికి హై బడ్జెట్ మూవీగా రూపొందిస్తున్నారు.

# నాని మూవీ 'సరిపోదా శనివారం' ప్రారంభం

నాచురల్‌స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ రెండోసారి కలిశారు. మొదటిసినిమా అంటే సుందరానికి హోల్సమ్ ఎంటర్‌టైనర్ అయితే,, రెండో సినిమా సరపోదా శనివారం యూనిక్ యాక్షనర్‌గా ఉండబోతోంది.. పూర్తి మాస్, యాక్షన్ అవతార్‌లోనానిని ప్రజెంట్ చేసిన అన్ చెయిన్డ్ వీడియోను మాస్‌ను ఉత్సాహపరించింది.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్‌తో భారీ కాన్వాయ్‌తో ఈప్రాజెక్టును నిర్మిస్తున్నారు. సరిపోదా శనివారం.. చిత్రం తాజాగా దసరా పండుగా రోజున పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది..



నిర్మాత డివివి దానయ్య దర్శకుడికి స్క్రిప్టునుఅందజేవారు.. తొలి సన్నివేశానికి దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. వివి వినాయక్ క్లాప్ ఇచ్చారు. తొలి షాట్‌కు ఎస్‌జె సూర్య గౌరవ దర్శకత్వం వహించారు.. నాని డిఫరెంట్ జోనర్స్‌ను ఎంచుకుంటున్నారు.. కథ, పాత్ర డిమాండన మేరకు మేకోవర్ అవుతున్నారు. సరిపోదా శనివారం లో రగ్గడ్ లుక్‌లో ఆయన కన్పించనున్నారు. ఈచిత్రం లో ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. తమిళస్టార్ నటుడు ఎస్‌జె సూర్య కీలకపాత్రలో కన్పించనున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీ సరిపోదా శనివారం తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ,హిందీ భాషల్లో విడుదల కానుంది.

# అంతటి తృప్తినిచ్చిన పాత్ర టైగర్ నాగేశ్వరరావు: సక్సెస్‌మీట్‌లో రవితేజ

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ కృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం టైగర్‌నాగేశ్వరరావు.. అక్టోబర్20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఘన విజయాన్నిఅందుకుంది.. అన్ని వర్గాల ప్రేక్షకులు, అభిమానులు, విమర్శకుల నుంచి అద్భుతమైన స్పందన అందుకుంది.. దసరా విన్నర్‌గా అలరి స్తోంది.. టైగర్ నాగేశ్వరరావు రికార్డు బ్రేకింగ్ కలెక్షన్స్‌తో వరల్డ్‌వైడ్‌గా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యలోతాజాగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సక్సెస్‌మీట్‌లోరవితేజ మాట్లాడారు.. టైగర్ నాగేశ్వరరావును అద్భుతంగా రిసీవ్ చేసుకుంటున్నారని, ప్రేక్షకులు, శ్రేయోభిలాషులు, నా తమ్ముళ్లయిన అభిమానులు అందరూ గొప్పగా ప్రశంసిస్తున్నారని అన్నారు. వాళ్లే మాసినిమాను బ్రహ్మాండంగా ప్రమోట్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మా నిర్మాత అభిషేక్ అగర్వాల్



ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీశారన్నారు. భవిష్యత్తులో కూడ ఇంకా భారీ సినిమాలు తీయాలని , సూపర్‌డూపర్ హిట్లు కొట్టాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇందులో నాతోపాటు నటించిన నటులంతా అద్భుతంగా మ పాత్రలను పోషించారన్నారు. వీరందరికీ మంచి మంచి అవకాశాలు వస్తాయని భావిస్తున్నానని చెప్పారు.. దర్శకుడు వంశీకొత్తవాళ్లతోకూడ అద్భుతంగా చేయించారన్నారు.. ఇందులో జీషు, అనుపమ్‌ఖేర్, హరీష్, రేణుదేశాయ్ గారు అద్భుతంగా చేశారన్నారు.. ఇందులో ఆర్టిస్టులు కన్పించరని, కేవలం పాత్రలుమాత్రమే కన్పిస్తాయన్నారు.. దర్శకుడు వంశీ మాట్లాడుతూ, ప్రేక్షకులు ఈచిత్రాన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారన్నారు.రవితేజగారి నటన, యాక్షన్ ప్రేక్షకులను అలరిస్తున్నా యన్నారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ,మాకు ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి ధన్యవాదాలు అనిచెప్పారు. రవితేజగారితో మరోసారి వర్క్‌చేయాలని కోరుకుంటున్నానని చెప్పారు..ఈ ప్రాజెక్టు మొదలుకా వటానికి కారణం వివేక్ గారుని, ఆయన్ని ఎపుడూ మర్చిపోనని అన్నారు. ఇపుడే సెలబ్రేషన్స్ మొదలయ్యాయని, మరిన్ని వేడుకలు ఉంటాయన్నారు. వివేక్ కూచిభొట్ల, మయాంక్ సింఘానియా తదితరులుమాట్లాడారు.

# 'అన్నిభాషల్లో చెప్పాల్సిన కథ ఇది'



వైనాట్ స్టూడియోస్, రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సగర్వంగా సమర్పిస్తున్న చిత్రం 'మార్టిన్ లూథర్ కింగ్'.. మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు.. ఈసినిమాలో సంపూర్ణేష్‌బాబు, వికె నరేష్, శరణ్య ప్రదీప్ వంటి ప్రతిభా వంతమైన నటీనటులు నటించారు. వెంకటేష్ మహా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే, డైలాగులు అందించటం తోపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. అంతేకాదు ఈసినిమాలో ఆయన ముఖ్యపాత్రలోనటించటం విశేషం.. వినోద భరిత ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం అక్టోబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోవిడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంపూర్ణేష్‌బాబు, వెంకటేష్‌మహా మీడియాతో మాట్లాడారు. వెంకటేష్ మహా మాట్లాడుతూ, వైనాట్ సంస్థ నుంచి మొదట ఫోన్ రాగానే అప్పటికే నా వద్ద ఒరిజినల్ కథలు చాలా ఉన్నాయి. ఈసినిమా విషయంలో మాత్రం మొదటి చేయలేనని చెప్పానానన్నరు. ఒకసారి సినిమా చూడమంటే చూశానని, చూశాక అర్థమైందన్నారు.. ఇది కచ్చితంగా చెప్పాల్సిన కథ అన్నారు.. ప్రజాస్వామ్యం ఎన్ని దేశాల్లో ఉంటే అన్నిదేశాల్లో చూపించాల్సిన సినిమా అన్నారు. అన్ని భాషల్లోనూ చెప్పాల్సిన కథ అన్నారు. ఆతర్వాత పూజాగారిని దర్శకురాలు అనున్నామని, సుధ కొంగర లాంటి వారితో సినిమాలు చేసి ఉన్నారు కాబట్టి పూజ ఎంపిక పట్ల వైనాట్ సంస్థవారుచాలా హ్యాపీ అయ్యారన్నారు.

## టాలీవుడ్ జాతీయ అవార్డుల విజేతల కోసం
# 'మైత్రీ' సెలబ్రేషన్స్

జాతీయ అవార్డుల్లో సత్తాచాటిన తెలుగు సినీ పరిశ్రమకు చెందిన నటీనటులను, సాంకేతిక నిపుణులను సన్మానించటానికి అగ్రనిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ సెలబ్రేషన్స్ నిర్వహించింది.. ఈవేడుకలో టాలీవుడ్‌కుచెందిన ప్రముఖ హీరోలు, దర్శకులు, నిర్మాతలు పలువురు నటీనటులు పాల్గొన్నారు. 'పుష్ప' చిత్రంతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన మన తెలుగు నటుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప చిత్రంలో తన అద్భుత నటనకు జాతీయ ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే.. ఇదే చిత్రానికిగానూ, రాకింగ్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ అవార్డు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.. ఈ సందర్భంగా అల్లు అర్జున్, దేవిశ్రీ ప్రసాద్‌లను మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్‌తోపాటు ఈ వేడుకకు విచ్చేసిన ప్రముఖ నటుడు ప్రకాష్‌రాజ్‌తోపాటు





దర్శక, నిర్మాతలు ఘనంగా సన్మానించారు.. ఈసందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడారు.. దేవిశ్రీ ప్రసాద్, తాను పుష్ప చిత్రానికి జాతీయ అవార్డులు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఏదైనా మనం మనసులో గట్టిగా అనుకుంటే జరుగుతుందనిఅంటుంటారని, అయితే మనం అనుకున్నా, కష్టడినా అది యాభైశాతం మాత్రమే జరుగుతుందన్నారు.. మిగతా యాభై శాతం చుట్టుపక్కల వాళ్లు కోరుకోవాలన్నారు.. అపుడే అది జరుగుతుందన్నారు.. నాకు జాతీయ అవార్డు రావాలని కోరిక ఉండేదని, అయితే నాకంటే నాకు అవార్డు రావాలని బలంగా కోరుకున్న వ్యక్తి దర్శకుడు సుకుమార్ అన్నారు. నేను అచీవ్‌మెంట్ అయితే సుకుమార్ అచీవర్ అన్నారు. సుకుమార్ ఎంతకష్టపడతారో నాకు తెలుసు అని, నా పెర్ఫామెన్స్ విషయంలోనేను రాజీపడినా తను ఎపుడూ రాజీపడేవాడు కారన్నారు. దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, అల్లు అర్జున్ గురించి ప్రకాష్‌రాజ్ చెప్పిన ప్రతిమాట ఎంతో వాస్తవం అన్నారు. సినిమా పట్ల తపన ఉన్న వ్యక్తి సుకుమార్ అన్నారు.. మా కాంబినేషన్‌లో పనిచేయటం ఎంతోఆనందంగా ఉంటుందన్నారు. ఇక రాబోతున్న పుష్ప2 కు సుకుమార్‌రాసిన విధానం, తీసిన విధానం ఒక లెవల్ అయితే అల్లు అర్జున్ చేసిన విధానం ఇంకో లెవల్ అన్నారు.





న్యూ ఫొటోషూట్ పాయల్ రాజ్‌పుత్

# సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పార్క్‌లైఫ్'





అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న స్పార్క్ లైఫ్ సినిమాతో విక్రాంత్ హీరోగా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమాతో హీరోగా మాత్రమే కాకుండా కథా రచన, స్క్రీన్‌ప్లేను కూడ అందిస్తున్నారు. ఈ మూవీలో మెహరీన్ ఫిర్జాదా, రుక్షర్ ధిల్లాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. డెఫ్‌ఫ్రాగ్ ప్రొడక్షన్స్ పై ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. హృదయం , ఖుషి చిత్రాలతో అందరినీ అలరించిన హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. మలయాళీ నటుడు గురు సోమసుందరం ఈమూవీలో విలన్‌గా నటిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ మూవీ చిత్రీకరణ పూర్తయిం ది. ప్రేక్షకులకు ఒకొత్త అనుభూతిని అందించేందుకు చిత్రం త్వరలోనే రాబోతోంది. మొత్తం అయిదు భాషల్లో సినిమా విడుదల కాబోతోంది.. నవంబర్ 17న ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీ థియేటర్లలోవస్తోంది.. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన రెండుపాటు, ఫస్ట్‌లుక్ పోస్టర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాలను పెంచాయి... తాజాగా థర్డ్ సింగిల్ 'జ్ఞాపకాలు' అనే పాటను రిలీజ్ చేశారు. హేషమ్ బాణీ, అనంత శ్రీరామ్ సాహిత్యం, హేషమ్ కృష్ణలాస్య ముత్యాల గాత్రం ఈ పాటను ఎంతో వినసొంపుగా మలిచాయి. హీరోహీరోయిన్ల మధ్య ప్రేమను చాటి చెప్పేలా ఈ పాట ఉంది... లీడ్ పెయిర్ కెమిస్ట్రీనే హైలెట్‌గా ఆ పాట సాగుతుంది. విజువల్స్ సరికొత్త అనుభూతిని ఇచ్చేలా ఉన్నాయి..

## భారతీయ చిత్ర పరిశ్రమలో శాశ్వతంగా నిలిచే చిత్రాల్లో చేర్చిన
# ప్రేక్షకులకు ధన్యవాదాలు: బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ భగవంత్‌కేసరి చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుని దసరా విన్నర్‌గా నిలిచింది.. అనిల్ రావిపూడి దర్శకత్వంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలక పాత్ర లో నటించారు. షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌లో దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తం గా విడుదలైన అన్నివర్గాల నరపేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను నిర్వహించింది. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, దర్శకురాలు నందినిరెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, శక్తికి నిర్వచనం స్త్రీ. అని అలాంటి స్త్రీ శక్తి ప్రతిరూపం దుర్గమ్మ అన్నారు. అమ్మవారిని 108 నామాలతో స్మరిస్తామని, నా 108వ చిత్రం భగవంత్ కేసరి ఈ నవరాత్రుల్లో విడుదల కావటం ఈ చిత్రానికి మూలం స్త్రీశక్తి



కావటం, అమ్మవారి వాహనం పులి కావటం, ఈచిత్రం కూడ బనావో బేటికో షేర్ అనే అంశంతో చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. ఇలాంటి గొప్ప సందేశాత్మక చిత్రంలో మేమంతా పాల్పంచుకోవటం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు.భారతీయ చలన చిత్ర పరిశ్రమలో శాశ్వతంగా నిలిచే చిత్రాల్లో మా చిత్రాన్నిచేర్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని తెలిపారు.. నాన్నగారి స్ఫూర్తితో ఏదైనా వైవిధ్యంగా చేయాలనే తపనతో చిత్ర పరిశ్రమలో నా ప్రస్థానం కొనసాగుతోందన్నారు. భైవరద్వీపం, ఆదిత్య 369, గౌతమీపుత్ర శాతకర్ణి వంటి వైవిధ్యమైన చిత్రలు చేసే అవకాశం రావటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి తన అభిమాని అని, ప్రతిసినిమాకు వైవిధ్యం చూపుతారని అన్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ఈచిత్రానినన తెలుగు రాష్ట్రాల్లోని ప్రతికుటుంబం థియేటర్‌కు వెళ్లిసినిమాచూస్తున్నారన్నారు.. ఇది బిగినింగ్ మాత్రమే అన్నారు. ఇలా లాంగ్ రన్ ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీలీల, అర్జున్‌రాంపాల్, సంగీత దర్శకుడు థమన్, నిర్మాత సాహు గారపాటి,నిర్మాత రీష్ పెద్ది, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, నందినిరెడ్డి, రామజోగయ్యశాస్త్రి తదితరులు మాట్లాడారు.

# అన్ని జనరేషన్స్‌ని అలరించే ఎంటర్‌టైనర్


నటకిరీటి రాజేంద్రప్రసాద్, గౌతమిప్రధాన పాత్రల్లో దర్శకుడు రాజ్ మదిరాజ్ రూపొందించిన చిత్రం 'కృష్ణారామా' , అనన్యశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, చరణ్ లక్కరాజు, రవివర్మ, జెమిని సురేష్ ,రచ్చరవి తదితరులు నటించారు. అద్వితీయ మూవీస్ బ్యానర్‌పై వెంకట కిరణ్, కుమార్ కళ్లకూరి, హేమమాధురి నిర్మించారు.. ఈసినిమా ఓటిటి ఈటివి విన్‌లో అక్టోబర్ 22న నుంచి స్ట్రీమింఫ్ అవుతున్న నేపథ్యంలో దర్శకుడు రాజ్ మదిరాజుమీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే...బొమ్మ మాట బంగారుబాట తర్వాత రాజేంద్రప్రసాద్, గౌతమి గారు మళ్లీ జోడీగా ఈ చిత్రంలో నటించారు.. నందినిరెడ్డి గారి దర్శకత్వంలో అన్ని మంచి శకునములే సినిమాలో రాజేంద్రప్రసాద్ గారికి బావమరిది పాత్రల్లో నటించా. ఆ సమయంలో



ప్రసాద్ గారికి కథ చెప్పటం జరిగింది. ఆయనకు నచ్చింది. గౌతమి గారికి కథ చెప్పమని ఆయన సూచించారు.. అయితే గౌతమి గారు బొమ్మలా కన్పించరు.. . గౌతమి గారికి కథ నచ్చింది .. వెంటనే ఓకే చెప్పా రు.. గౌతమి గారి స్టైయిలిస్టుతో కూడ అపుడేమాట్లాడారు.. ఇందులో ఆసక్తికరమైన పాత్ర అనన్య వర్మ.. ఆ పాత్రకి కూడ ఒక క్యూట్ అమ్మాయి కావాలని ఫేస్‌బుక్‌లో పెట్టాను.. అనన్యశర్మ మేనేజర్‌సంప్రదించారు.. ఈ కథ మొదలైంది మా అమ్మానాన్న దగ్గర. ఐదేళ్ల క్రితం మా అమ్మ ఫేస్‌బుక్‌లోకి వచ్చారు. దీనికి కారణం ఒంటరిగా ఫీలవ్వటం. ఆ ఒంటరితనాన్ని దూరం చేసుకోవటానికి ఫేస్‌బుక్‌లోకి వచ్చారు.. నాన్న ఆలోచనలను అమ్మ టైప్ చేసి పెడుతుంది.. ఒక విధంగా ఇది మా ఇంట్లో పుట్టిన కథే.. కృష్ణారామా అనుకునే వయసులో వాళ్ల నేపథ్యంలో జరిగే కథకు తగ్గట్టు తగిన టైటిల్‌గా కృష్ణారామా అని పెట్టాం.. టైటిల్ వచ్చిన తర్వాత కృష్ణవేణి, రామతీర్థ అనేపాత్రల పేర్లు కుదిరాయి. దర్శకత్వంలోఅన్నీ మన కంట్రోల్‌లో ఉంటాయి.. నేను రాసింది.. ఫీలైయింది.. నటులకి చెప్పి వాళ్ల నుంచి కావల్సింది రాబట్టుకోవటం, ..ఇవన్నీ దర్శతక్వంలోఉంటాయి... వాటిని ఇష్టపడతాను.. నటుడిగా నా పరిధులు నాకు తెలుసు.. ఆ పరిధిలోనే ఉంటాను.రెండు, మూడు కథలు ఉనానానయి.. ఒక లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్టు ఉంది.. త్వరలోనే వివరా లను చెబుతా..నటుడిగా గౌతమ్ తిన్ననూరి సినిమాలో ఓ మంచి పాత్రచేశాను.

# జనవరిలో 'హను-మాన్' మూవీ

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొలి పాన్‌ఇండియా చిత్రం హను-మాన్.. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రం సంక్రాంతి కి థియేటర్లలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. కొత్త అనుభూతిని పంచటానికి సిద్ధమైంది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. సినిమాలో కొంత హైఎండ్ విఎఫ్ఎక్స్ ఉం టుంది కాబట్టిటీం పోస్ట్‌ప్రొడక్షన్‌కు తగిన సమయాన్ని కేటాయిస్తోంది.. తాజాగా ఈచిత్రం అందరికీ దసరా శుభాకాంక్షలు చెబుతూ, సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. తన పరాక్రమాన్ని ప్రదర్శి స్తూ, హీరోల మీసాలు తిప్పుతూ కన్పించారు. అతని షేడ్స్ గ్లాస్‌లో వినయ్ రాయ్ పోషించిన విలన్ ఇమేజ్‌ను ప్రజెంట్ చేస్తోంది.. అతను రావణుడి దిష్టిబొమ్మ వెనుక నిలబడి కన్పించాడు. తొమ్మిది తలలుగా చూపబడిన డ్రోన్లతోఆ పాత్ర రావణాసురుడిని ప్రతిభింబిస్తోంది. చెడుపై మంచి సాదించిన విజయా నికి గుర్తుగా దసరా నాడు రావణ దహనం చేసే సంప్రదాయం ఉంది. మేకర్స్ త్వరలో కొన్ని ఎక్సయిటింగ్ అప్‌డేట్‌తో రానుంది.ఈ చిత్రం తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్,జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్ రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకటేష్‌కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.



# జ్వరాల సమయం జాగ్రత్త!



**ఎక్కడ చూసినా వైరల్ జ్వరాలు, ఫ్లూ లక్షణాలే! ఇంట్లో వాళ్లని వీటి బారినుంచి రక్షించాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.**

❖ వీటి బారిన పడేది ఎక్కువగా పిల్లలే! స్కూల్లో ఇతర పిల్లలకు దూరంగా ఉంచడం కష్టం. కాబట్టి, చేతులను కళ్లు, నోరు, ముక్కుకు దూరంగా ఉంచమని చెప్పండి. స్కూలు బ్యాగులో శానిటైజర్ ఉంచి . దాంతో తరచూ చేతులను శుభ్రం చేసుకోమనండి. చాలావరకూ ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉంచొచ్చు. స్కూలు నుంచి వచ్చాక అలసిపోయి సేద తీరాలనుకుంటారు. కానీ వేడినీళ్లతో తప్పక స్నానం చేయమనండి. అదయ్యాకే స్నాక్స్ వగేరా! తినేముందు, ఏదయిన పనిచేసినా చేతులు తప్పక శుభ్రం చేసుకునేలా చూడాలి.

❖ తాజా ఆహారం, వేడిగా అందివ్వండి. కూరగాయలు, ఆకుకూరలతో చేసిన సూపులు ఎక్కువగా ఇవ్వండి. గోరువెచ్చని మంచినీళ్లు, ఎక్కువ మొత్తంలో పండ్లు వంటివి చేరిస్తే ఇంటిల్లిపాదినీ అనారోగ్యాలకు దూరంగా ఉంచినవారవుతారు. రోజూ ఉదయాన్నే కాస్త ఎండలో ఉండేలా చూడటం, కొద్దిపాటి వ్యాయామాలు ఆరోగ్యాన్నిచ్చేవే.

❖ పేరుకే వర్షాకాలం కానీ.. ఎండలు తెగ విసిగిస్తున్నాయ కదూ! చెమటల నుంచి తప్పించుకోవడానికి ఎసి వేసుకుంటున్నారు కాబోలు. వీలుంటే వాడకపోవడమే మేలు. ముఖ్యంగా ఇంట్లోవాళ్లకి స్వస సంబంధితసమస్యలున్నా, జలుబు, జ్వర లక్షణాలు కనిపించినా అస్సలు వాడొద్దు. పిల్లలకు వైద్యుల సలహాతో వ్యాక్సిన్ వేయిస్తే మంచిది.

❖ ఉద్యోగినా? బస్సుల్లో ప్రయాణాలు తప్పనిసరా? అయితే మాస్క్ తప్పక ధరించండి. ఆఫీసుల్లో సెంట్రల్ ఎసిల్లోనూ వైరస్‌లు విస్తరించే అవకాశాలెక్కు.వ శానిటైజర్ అలవాటు చేసుకోండి. ఎవరైనా అనారోగ్యంగా కనిపిస్తే దూరంగా ఉండటం మేలు. మీకు అనారోగ్య లక్షణాలు కనిపించినా సెలవు పెట్టడం, మాస్క్ వాడటం మంచిది.

❖ నీటిలో అయోడిన్ ఆధారిత క్లీనింగ్ సొల్యూషన్ వేసి, ఆ మిశ్రమంతో ఇంటిని తుడవండి సూక్ష్మక్రిములు చనిపోతాయి. దోమల సమస్య ఉంటే వాటికీ చెక్ పెట్టండి. ఇవీ మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలకు కారణాలే. వాటి బారిన పడొద్దంటే దోమతెరలు, రెపల్లెంట్‌లు వంటివి ఉపయోగించాలి. ❑

# సహజ ఎరువుతో లక్షల సంపాదన



**పెళ్లైన మూడేళ్లకే భర్తను కోల్పోయిందామె. ఉపాధి లేక. చేతిలో చంటిబిడ్డతో రోడ్డు పడింది. పెద్దగా చవువుకోకపోవడంతో ఏం చేసి బిడ్డను పోషించాలో ఆమెకు పాలుపోలేదు. ఇక తప్పని పరిస్థితుల్లో నేత పనిలో చేరిందామె.**

**అరకొర ఖర్చులు మినహా..** ఈ సంపాదన ఎటూ సరిపోయేది కాదు. ఆ సమయంలోనే స్థానికంగా జరిగిన ఓ వర్క్‌షాప్‌కి హాజరైన ఆమె. తన జీవితాన్ని తానే మలుపుతిప్పుకుంది. సొంతంగా వ్యాపారం ప్రారంభించి నలుగురికీ ఉపాధి కల్పించే స్థాయికి చేరింది. ప్రస్తుతం అసోం వ్యవసాయ శాఖకు తన ఉత్పత్తుల్ని విక్రయించే స్థాయికి ఎదిగిన కనికా తలుక్దార్ జీవితం ఎంతో మంది మహిళలకు ఔత్సాహిక వ్యాపరావేత్తలకు స్ఫూర్తినిస్తుంది.

అసోంలోని నల్బరీ ప్రాంతానికి చెందిన కనికి తలుకార్దర్‌కు 24వ ఏట పెళ్లైంది. వివాహమైన మూడేళ్లకు బిడ్డ పుట్టడంతో ఆజంట ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అయితే ఈ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదామెరు. పాప పుట్టిన కొన్ని నెలలకే ఆమె భర్త మలేరియాతో కన్నుమూశాడు. దీంతో పాప బాధ్యాత కుటుంబ పోషణ.. రెండు కనిక భూజాలపై పడ్డాయి.

**దారి చూపిన వర్క్‌షాప్....**

అయితే చంటి బిడ్డనుపట్టుకొని కనిక పడుతోన్న ఇబ్బందుల్ని గమనించిన ఆమె తండ్రి. ఇద్దరినీ వాళ్లింటికి తీసుకెల్లాడు. అయినా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు తాను సేవలు చేయాల్సింది పోయి.. వాళ్ల పైనే ఆధారపడడంకనికకు నచ్చలేదు. ఈ క్రమంలోను కుటుంబం పోషణ కోసం నేత పనిలో చేరిందామె. ఎంత కష్టపడినా నెలకు ఐదు వేలకు మించి సంపాదించలేకపోయేదాన్ని. అరకొర ఖర్చులు మినహా ఈ డబ్బు ఏటూ సరిపోకపోయేది. ఈ సమస్యల మధ్యే నెలలు గడిచిపోయాయి. అయితే అప్పటికే అక్కడి స్వయం సహాయక బృందంలో చేరిన నేను. ఓసారి స్థానికంగా నిర్వహించిన ఓ వర్క్‌షాప్‌కి హాజరయ్యా.ఇందులో భాగంగా.. చేపల పెంపరం. కోడ్ల పెంపకం తదితర పలు వ్యాపార అవకాశాలు, వాటిలోని మెలకువలు బోధించారు. వీటిలో వర్మీ కంపోస్ట్ తదితర పలు వ్యాపార అవకాశాలు, వాటిలోని మెలకువలు బోధించారు. వీటిలో వర్మీ కంపోస్ట్ కాన్సెప్ట్ నాకు బాగా నచ్చింది. పైగా ఇందుకోసం ఉపయోగించే ఆవు పేడ, ఇతర వ్యర్థాలన్నీ ఇంట్లోనే సులభంగా లభించడంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చనిపించింది. అందుకే దీన్నే వ్యాపార సూత్రంగా మలచుకున్నా. అంటోన్న కనిక.. తాను దాచుకున్న రూ.500 పెట్టుబడితో, వర్క్‌షాప్ నిర్వాహకులు అందించిన కిలో వానపాముల్ని ఉపయోగించి.. ఇంట్లోనే వర్మీ కంపోస్ట్ యూనిట్‌ని ఏర్పాటు చేసింది.

**నాణ్యతే.. నా ట్రేడ్‌మార్క్!** ...........సాధారణంగా పంటలకు రసాయనపూరిత మందులు చల్లడం/పిచికారీ చేయడం మనకు తెలిసిందే! అయితే వీటికి బదులు పూర్తి సహజసిద్ధమైన ఎరువుల్ని తయారుచేసి స్థానిక రైతులకు అందించాలనుకుంది కనిక. ఈ ఆలోచనతోనే వరి గడ్డి, గుర్రపుడెక్క.. ఆవుపేడవానపాములు! కాయగూరల వ్యర్థాలు. వంటివన్నీ కలిపి సహజసిద్ధమైన ఎరువును తయారుచేసిందామె. ఇలా ఏడాది తిరిగేసరికి సుమారు 800 కిలోల వర్మీ కంపోస్ట్‌ను సిద్ధం చేసింది కనిక. సహజ ఎరువులు లభించక చాలామంది రైతులు రసాయనాలతో కూడిన ఎరువుల్ని వాడుతున్నారు దానివల్ల భూసారం దెబ్బతింటుంది. పంట నష్టం జరుగుతుంది. అదే సహజంగా తయారుచేసిన వర్మీ కంపోస్ట్‌ని, ఉపయోగిస్తే.. అందులో ఎక్కువ మొత్తంలో ఉండే నైట్రోజెన్ పాస్పరస్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం.. వంటి పోషకాలు మొక్కలకు అందుతాయి.

తద్వారా పంట ఉత్పత్తిని మరింతగా పెంచ్చు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే 40-50 శాతం తేమతో కూడిన నాణ్యమైన ఎరువుల్ని తయారుచేస్తోన్నా. అంటోన్న కనిక ఏటికేడు వర్మీ కంపోస్ట్ తయారుచేసే బెడ్స్‌ని, ఎరువులు ఉత్పత్తిని పెంచుతూ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో మరికొంతమంది స్థానిక మహిళల్నీ పనిలో చేర్చుకొని.. వారికి ఉపాధిరని చూపుతోంది.



**ఆదాయం లక్షల్లో ....** అయితే ఇలా తన వ్యాపారంలో బిజీగా ఉన్న సమయంలోనే.. 2019లో అసోం వ్యవసాయ విశ్వవిద్యాలయం' అధ్వర్యంలో నార్త్ ఈస్ట్ అగ్రికల్చర్ టెక్నాలజీ ఆంత్రప్రెన్యూర్స్ హ ఏర్పాటు చేసిన రెండు నెలల శిక్షణ కార్యక్రమాలనికి హాజరైంది కనిక. ఈ క్రమంలోనే పర్మివాష్ తయారీని నేర్చుకుంది. వర్మీ కంపోస్ట్ కంటే ఎక్కువ పోషకాలతో ద్రవరూపంలో ఉండే సహజ ఎరువు ఇది. ఇక అప్పట్నుంచి వర్మీ కంపోస్ట్‌తో పాటు వర్మీవాష్‌ను కూడా ఉత్పత్తి చేస్తోందామె. ప్రస్తుతం జై వర్మీ కంపోస్ట్ అనే బ్రాండ్ పేరుతో తన ఉత్పత్తుల్ని విక్రయిస్తోంది కనిక. అసోం వ్యవసాయ శాఖతో పాటు అసోం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్.. తదితర రాష్ట్రాల్లోని నర్సరీలకు కనిక వర్మీ కంపోస్ట్ ఉత్పత్తులు అందుతున్నాయి. మరోవైపు ఫేస్‌బుక్, ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్లలోనూ తన వర్మీ కంపోస్ట్ ఉత్పత్తుల్ని అందుబాటులో ఉంచిందామె. వ్యాపారం ప్రారంభించక ముందు నా ఆర్థిక పరిస్థితి ఎలా ఉండేదంటే. వర్క్‌షాప్కి హాజరయ్యేందుకు కూడా ప్రయాణ ఖర్చులు భరించలేక నడుచుకుంటూ వెళ్లేదాన్ని. దాహం వేసినా కనీసం వాటర్ బాటిల్ కూడా కొనుక్కోలేకపోయేదాన్ని. కానీ ఇప్పుడు లక్షలు సంపాదిస్తున్నా. నా కూతురిని మంచి స్కూల్లో చదివిస్తున్నా. భవిష్యత్తులో తనకు నచ్చిన రంగంలో ప్రోత్సమిస్తా. మరోవైపు ఇక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ విద్యార్థులకు నెలనెలా వ్యాపార పాఠాలూ చెబుతున్నా. అంటోన్న కనికను. 2021లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్)' జాతీయ స్థాయి పద్మ పురస్కారంతో సత్కరించింది. ❑

# ఈ నియమాలు పాటిస్తున్నారా !

**ఇంటిల్లపాది సంరక్షణలో పడి మన గురించి మనం పట్టించుకోవడమే మానేస్తాం. ఉద్యోగి నులైత ఈ పరిస్థితి మరీ దారుణం. గృహిణు తైనా, ఉద్యోగినులైనా.,. బాధ్యతలను తీసు కోవడంతోపాటు కొన్ని నియమాలను పెట్టు కొని తప్పక పాటించాలంటున్నారు నిపుణులు.**

**శరీరంపై దృష్టి..** ఇంట్లోవాళ్లకు వేళకు అన్ని సమకూర్చి పెడుతుంటాం. అలాంటి మనమే తరచూ జబ్బుపడితే ఎలా? శరీరంపై శ్రద్ధ పెట్టండి. చాలాసార్లు పిల్లలు మిగిల్చారనో, పాడవుతాయనో తినేస్తుంటాం. అదీ మంచిదికాదు. ఆరోగ్యకరమైన ఆహారాన్నే తీసుకోండి. వేళల్ని తప్పక పాటించండి. నీటిని తాగడమూ నియమంలా పెట్టుకోండి.

**నిద్ర సంగతేంటి? ...** అందరికంటే ఆలస్యంగా పడుకోవడం ముందు మేల్కోవడం చాలా ఇళ్లలో కనిపించేదే? వీలైనంత త్వరగా ముఖ్యంగా ఒకే సమయానికి పడుకోవడం అలవాటు చేసుకోండి. కనీసం 7 గంటల నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోండి. వాటిని పక్కాగా పాటించండి. ఈ చిన్న పనే.. ఇదొక్కటీ సర్దేస్తే.. అంటూ వేళలు దాటన్వింకండి.



**పరిధులుండాలి..** వేళ కాని వేళలు, సెలవుల్లోనూ ఉద్యోగులు పనిచేస్తుంటారు. తప్పనిసరి పరిస్థితులైతే సరే ! కానీ దాన్ని కొనసాగనివ్వకండి. ఆఫీసు వేళల తర్వాత చేయడం కుదరదన్న విషయాన్ని స్పష్టంగా చెప్పేయండి. గృహిణులు కూడా సాయమడగగానే కుదరదంటే ఏమనుకుంటారోనని ఇబ్బందైనా చేస్తుంటారు. ఇబ్బందిగా ఉన్నప్పుడు విషయాన్ని చెప్పేసేయండి. పిల్లల ప్రాజెక్టుల విషయం లోనూ సాయం చేయండి.ఫర్లేదు. పూర్తి చేస్తే వాళ్లెలా నేర్చుకుంటారు?

**నిరామాలు..** ఇంట్లోనే ఉండేది? ఎంత లేల్లిగామాట అనేస్తారు. కానీ ఎంత పని మనకోసం ఎదురు చూస్తుంటుంది. పని ముగిసేసరికి నీరసం ముంచుకొచ్చేస్తుంది. చిన్నచిన్న విరామాలు తీసుకోండి. ❑

# బ్రెడ్‌తో పాదాల పగుళ్లు మాయం ..

కోమలంగా ఉండాల్సిన పాదాలు కాస్త చూసేందుకు అస్యహాంగా ఉన్నాయా! కనీసం బయటకు వెళ్లలేని స్థితిలో ఉన్నారా, మరోవైపు ఆ పగుళ్ల వల్ల వచ్చే బాధ కారణంగా చన్నీటిలో పాదాలు పెట్టాలన్న భయం వేస్తుంది. ఎన్నో క్రీంలు వాడినా పాదాల పగుళ్ల సమస్య నుంచి బయట పడలేక పోతుంటే ఈ చక్కటి చిట్కాను ఫాలోకండి. మంచి ఫలితం ఉంటుంది. ఏంటీ దీంతోనా! అని షాక్ అవ్వద్దు !

వర్షాకాలం లేదా శీతాకాలం వస్తే అందర్నీ వేధించే సమస్యే కాలు పగుళ్లు ఓ పట్టాన నయం కావు. పైగా మరింత పెద్దవై రక్తం కారి నొప్పి కూడా వస్తుంటుంది. చెప్పులు వేసుకుని నడవాలన్న చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఓ పక్క ఎవ్వరైన ఈ పగుళ్ల చూసి అసహ్యించుకుంటారే మోనని భయపడతాం. అందుకని అవి కనిపించకుండా ఉండేలా సాక్స్ వంటి ఉపయోగించి మరీ దాచే ప్రయత్నం చేస్తాం. పోనీ మార్కెట్లో పగుళ్ల తగ్గే క్రీం ట్రై చేసినా పెద్దగా ఫలితం ఉండదు. కొబ్బరినూనె, పసుపు వంటి ఎన్నో చిట్కాలు వాడి విసిగి వేసారిపోయి ఉంటే ఇలా ట్రైచేసి చూడండి. బ్రెడ్‌తో కాళ్ల పగుళ్ల సమస్యకు చెక్ పెట్టొచ్చు. ఏంటీ బ్రెడ్! అని ఆశ్చర్యపోవద్దు. ఔను నిజంగానే దాంతో ఈజీగా పగుళ్ల తగ్గిపోతాయట. ముందుగా ఓ బ్రెడ్ స్లైడ్ తీసుకుని దాన్ని యాపిల్ వెనిగర్‌లో ముంచి మీ మడమను కవర్ చేసేలా ప్లాస్టిక్ కవర్‌తో గట్టిగా చుట్టేయాలి. ఇలా పగుళ్ల ఉన్న చోటల్లా ఇలా యాపిల్ వెనిగర్‌లో ముంచిన బ్రెడ్ పెట్టి, ప్లాస్టిక్ కవర్‌తో గట్టిగా కట్టేయాలి. ఆ తర్వాత ఫలితం చూసి కచ్చితంగా ఆశ్చర్యపోతారు. ఆ ప్రదేశం అంతా గట్టిగా అయ్యి నెమ్మదిగా అక్కడ చర్మం పొలుసులుగా వ్చేసి క్లీన్ అయిపోతుంది. ఎలా అంటగే పార్లర్‌కి వెళ్లి పెడిక్యూర్ చేయించుకున్న మాదిరి ఉంటాయి పాదాలు. తప్పక ట్రై చేయ్యండి. ❑



# నెలసరి బాధకు జామ

**అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో..**

**మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !**

- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపిన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్నీ సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్నీ తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీ షియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడుతుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పొటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలు చేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑

# టమాటా కీమా బాల్స్..



**కావలసినవి :** కీమా-పావు కిలో (మెత్తగా ఉడికించుకోవాలి) టొమాటో -3 (మిక్సీ పట్టుకోవాలి జ్యూస్‌లా ) నిమ్మరసం-1 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి ముక్కలు- 1 టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, క్యారెట్, బీట్‌రూట్ తురుము-2 టేబుల్ స్పూన్ చొప్పున, మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం-1 టీస్పూన్ చొప్పున. బ్రెడ్ స్లైసెస్-సుమారుగా 10 (నాలుగు వైఉలా ంచుల కట్‌చేసి పెట్టుకోవాలి) పాలు-కొద్దిగా, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**
- ముందుగా టేబుల్ స్పూన్ నూనెలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారట్ తురుము, బీట్‌రూట్ తురుము ఒకదాని తర్వాత ఒకటి వేసుకోవాలి.
- వీటిని దోరగా వేయించుకుని.. మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్ కారం కూడా వేసి.. కలపాలి.
- కాసేపు మూతపెట్టి చిన్న మంట మీద ఉడికించుకోవాలి.
- ఇందులో కీమా వేసుకుని,
- నిమిషాల పాటు గరిటెతో బాగా కలిపి టమాటో జ్యూస్, నిమ్మరసం వేసుకుని దగ్గరపడేవరకూ చిన్న మంట వీదుంచాలి.
- దగ్గరపడిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.
- తర్వాత ప్రతిబ్రెడ్ స్లైడ్‌ని పాలలో ముంచి రెండు చేతుల మధ్య పెట్టి, పాలు లేకుండా గట్టిగా ఒత్తుకోవాలి.
- అందులో కొద్దికొద్దిగా కీమా మిశ్రమం పెట్టుకుని ఉండల్లా చేసుకోవాలి.
- అనంతరం నువ్వుల్లో ఆ బాల్స్‌ని దొర్లించి.. వాటిని నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే

**సరిపోతుంది.** ❑

# సౌందర్య పోషణకు పసుపు నూనె

సౌందర్య పరిరక్షణలో పసుపు పాత్ర కీలకం. అలాగే అందానికి వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్‌ను వాడడం కూడా పరిపాటే! ఈ క్రమంలో పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన అత్యవసర నూనె వల్ల సైతం సౌందర్య పరంగా ఎన్నో ప్రయోజనాలున్నా యంటున్నారు నిపుణులు.

**మొటిమలకు విరుగుడు ....**

❖. సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తై జిడ్డుగా మారుతుంది. తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయి. సీబమ్ ఉత్పత్తిని క్రమ బద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలకపాత్ర పోషిస్తుంది. తద్వారామొటిమల బెడద తగ్గుతుంది.

❖. ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. చర్మానికి తేమనందించి పొడి చర్మ



సమస్యను దూరం చేస్తాయి.

❖. ముఖంపై ముడతలు గీతలు రాకుండా చేసి.. నవ యవ్వనంగా ఉంచేలా ఈ నూనె తోడ్పడుతుంది.

**కురులకు...** ఈ ఎసెన్షియల్ ఆయిల్ వల్ల చర్మానికే కాదు.. కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయి. చుండ్రుని నివారించడంతోపాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది ఉపకరిస్తుంది. అలాగే దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల కుదుళ్లల్లో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయి. దీనికోసం ఈ నూనెను నేరుగా కాకుండా మనం ఉపయోగించే సాధారణ నూనె (కొబ్బరినూనె, బాదంనూనె)లో కొన్ని చుక్కలు కలపుకొని ఉపయోగించాలి.

**ఇతర ప్రయోజనాలు...** ఈ నూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. కాబట్టి వాపు నుంచి ఉపశమనం పొందడానికి కూడా ఈ ఆయిల్‌ను ఉపయోగించవచ్చు.

❖. పాదాల్లో పగుళ్లను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపకరిస్తుంది. దీనికోసం కొబ్బరినూనె లేదా ఆముదంలో రెండు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి ఆ మిశ్రమంతో రోజూ పాదాలకు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల తక్కువ సమయంలోనే పగుళ్ల తగ్గడంతో పాటు పాదాలు మృదువుగా మారడం మనం గమనించవచ్చు.

❖. ఇందులో ఉండే యాంటీ మైక్రోబియల్ గుణాలు చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడతాయి.

❖ కొన్ని రకాల మచ్చలను నివారించే సౌందర్య ఉత్పత్తుల్లో కూడా దీనిని వినియోగిస్తారు.

.. పసుపు నూనె అత్యవసర నూనె. కాబట్టి దీన్ని నేరుగా చర్మానికి, కుదుళ్లకు అప్లై చేయకూడదు. కొబ్బరి, జొజోబా, ఆలివ్, రోజ్‌హిప్.. వంటి క్యారియర్ ఆయిల్స్‌లో ఈ నూనెను ఐదారు చుక్కలు కలుపుకొని ఉపయోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురుకాకుండా జాగ్రత్తపడచ్చు. ❑

## చెలి చిట్కా

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

# పార్వతీదేవి ముద్దుల తనయుడు

గణనాథుడు విశ్వ శాంతి స్వరూపుడు కనుక మనం వినాయక చవితి సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజించాలి పరమ నిష్టతో ఆరాధించాలి. చదువుకున్న వారు గణపతినే పూజిస్తే మంచి ఫలితం కలుగుతుంది. 'ఓమ్ గం గణపతి' అన్న నామస్మరణతో గణపతిని ప్రసన్నం చేసుకోవాలి. శుభకార్యాలు జరిగే ముందు వినాయకుడినే ప్రార్థిస్తారు చిత్తూరు జిల్లా కాణిపాకంలో వెలసిన నిజరూప గణపతి దర్శనం అపురూపం. ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధి వహించినది. ఈ దైవం ముందు అనేకమంది ప్రమాణాలు చేసి మంచికి స్వాగతం పలుకుతారు మన దేశంలో గణపతి ఆలయాలు అనేకం వున్నాయి. తమిళనాడులో వీధి వీధికో గణపతి విగ్రహాలు మనకు కనిపిస్తాయి. అక్కడివారు ఉదయం లేవగానే గణపతిని ఆరాధిస్తారు. వినాయక చవితి పర్వదినం రోజు భక్తి శ్రద్ధలతో గణపతి పూజిస్తే సకల సౌభాగ్యములు సంప్రాప్తించగలవు. హేరంషభ గణపతి, విశ్వ గణపతి, దశభుజగణపతి, విద్యా గణపతి, మూషిక వాహనుడు, ఏక దంతాయ, ఇలా ఎన్నో నామదేయాలు గణపతి కి అనేకం వున్నాయి. వాడవాడలా వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసి రంగ రంగ వైభవంగా ఈ వేడుకలు జరుపుకోవడం మన తెలుగు వారి అనవాయితీ తెలుగువారి తొలి పండుగ ఈ వినాయక చవితి శ్రావణమాసంలో వచ్చే శుభ మంగళ కరమైన పండుగ ఈ వినాయక చవితి ఈ పండుగ చేసుకునే వారికి సకల శుభములు కలుగు తాయి. ఈ పండుగనాడు 'వినాయక వ్రతకల్పం' అనే పుస్తకం ప్రతీ ఒక్కరూ చదవాలి తెలుగింటి శుభకార్యాలలో ముందుగా పసుపుతో గణపతి ముద్ద చేసి పూజిస్తారు. దేవతల గణనాథుడు వినాయకుడు ఎక్కడైనా సరే శుభ కార్యములు జరిపితే ముందుగా వినాయకుడిని ప్రార్థించాలి. పూజించాలి. మన ప్రాచీన సంస్కృతికి నిదర్శనం గణేష్ ఉత్సవాలు ప్రతీ ఏటా వైభవంగా జరిగే ఖైరతాబాద్ వినాయక చవితి వేడుకలు తెలంగాణా సంస్కృతికి మణిదీపం. ❑

ఆధ్యాత్మికం


MARUTI SUZUKI ARENA
SWIFT
LIMITLESS THRILL
STUNNING LOOKS
SWIFT
BELIMITLESS
స్మార్ట్‌ప్లే స్టూడియో
క్రూయిజ్ కంట్రోల్
ఆటో గేర్ షిఫ్ట్
BENEFITS UP TO
₹54 000*
ALSO AVAILABLE VIA SUBSCRIPTION. SCAN TO KNOW MORE.
www.marutisuzuki.com/subscribe
SWIFT
E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.
AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 040-67263425. (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.
*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Cumulative Sales. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Maruti Suzuki Subscribe is available in Hyderabad only. Above offer is valid till 31st October 2023.